www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
రంగారెడ్డి
VELTHURU TELUGU DAILY
# వెలుతురు
తెలుగు దినపత్రిక
శుక్రవారం 23 మే 2025
సంపుటి :06 సంచిక : 352 , పేజీలు : 12 వెల:రూ.5/-

## కొండగట్టుకు పోటెత్తిన భక్తులు

**జగిత్యాల,మే22( వెలుతురు):**



హనుమాన్ జయంతి సందర్భంగా ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొండగట్టు కు భక్తులు భారీగా తరలివచ్చారు. అంజన్నను దర్శించుకునేందుకు వర్షంలోనూ కాలినడకన చేరుకున్నారు. ఆంజనేయస్వామి మాలధారులు దీక్షా విరమణ చేపట్టారు. స్వామి వారిని దర్శించుకునేందుకు క్యూలైన్లలో భక్తులు బారులు తీరారు. తెల్లవారుజామున కొండగట్టులో ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, ఎస్పీ అశోక్‌కుమార్ పరిశీలించారు. క్షేత్రస్థాయిలో తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. క్యూలైన్లను కలెక్టర్ పరిశీలించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకున్నారు.



https://epaper.velthuru.com
హైదరాబాద్ వెలుతురు

# మద్యం వొద్దు, డ్రగ్స్ వొద్దు, ఆరోగ్యం ముద్దు








**మునుగోడు వెలుతురు మే 22:**
గురువారం రోజున నల్లగొండ జిల్లా మునుగోడు మండల కేంద్రంలో వారసంత సందర్భంగా మాదకద్రవ్యాల వినియోగమునకు వ్యతిరేకముగా మత్తు బారినబడి జీవితాలు నాశనం చేసుకుంటున్న యువతకు సందేశాలతో కనువిప్పు కలిగిస్తూ మత్తు రహిత సమాజ స్థాపన కోసం తనవంతు కృషి చేస్తున్న సూర్యాపేట జిల్లా మద్దిరాల మండలం గోరంట్ల ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న రాచకొండ ప్రభాకర్ జాతరలు ఉత్సవాలు వారాంత సంతలలో రద్దీగా ఉన్న ప్రాంతాలలో మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా ప్రచార నిర్వహిస్తూ ప్రజలలో అవగాహన కల్పిస్తున్నారు. మద్యపానం ధూమపానం ఆరోగ్యానికి హానికరం డ్రగ్స్ వద్దు ప్రాణమే ముద్దు సేవ్ లైఫ్ అంటూ కరపత్రాలు పంచుతూ చేతులో మైక్ పట్టుకుని ఫ్లెక్సీతో విచిత్ర వేషధారణతో ప్రచారం నిర్వహిస్తున్నారు

# గ్రూప్-2 అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన

- **షెడ్యూల్ విడుదల చేసిన తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్**

**హైదరాబాద్,మే22( వెలుతురు):**
గ్రూప్-2 అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలనకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ షెడ్యూల్‌ను ఖరారు చేసింది. ఈ నెల 29 నుంచి జూన్ 10 వరకు ధ్రువపత్రాలను పరిశీలించనున్నట్లు వెల్లడించింది. షెడ్యూల్ ప్రకారం ఉదయం 10.30గంటల నుంచి మధ్యాహ్నం 1.30గంటల వరకు; అలాగే.. మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 5.30గంటల వరకు నాంపల్లిలోని పబ్లిక్ గార్డెన్స్‌లో సురవరం ప్రతాప్ రెడ్డి తెలుగు యూనివర్సిటీ లో సర్టిఫికెట్ల వెరిఫికేషన్ చేపట్టనున్నట్లు పేర్కొంది. ఎంపికైన అభ్యర్థుల హాల్‌టికెట్ నంబర్లతో పాటు వెరిఫికేషన్ కొరకు ఏయే సర్టిఫికెట్లు తీసుకొని వెళ్లాలో ప్రత్యేక జాబితాను విడుదల చేసింది. ధ్రువపత్రాల పరిశీలనకు ఎంపికైన అభ్యర్థుల జాబితాను వెబ్‌సైట్‌లో ఒదుబాటులో ఉంచినట్లు టీజీపీఎస్సీ తెలిపింది. ధ్రువపత్రాల పరిశీలనకు హాజరయ్యే అభ్యర్థులు ఒరిజినల్ ధ్రువీకరణ పత్రాలతో పాటు ఒక సెట్ స్వయంగా సంతకం చేసిన ఫొటో కాపీలు తీసుకురావాలని సూచించింది. హాజరు కాలేని అభ్యర్థులు, వెబ్ ఆప్షన్స్ సరిగా నమోదు చేయని వారిని అనర్హులుగా ప్రకటించి.. ఖాళీలు మిగిలిన సందర్భంలో అవసరమైతే అదనంగా ఇతర అభ్యర్థులను ధ్రువపత్రాల పరిశీలనకు పిలుస్తామని టీజీపీఎస్సీ పేర్కొంది.

# రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ గ్రామ పంచాయతీలో సర్పంచ్ లకు పెండింగ్ బిల్లులు విడుదల అనేది ఒక బూటకం

*తెలంగాణ సర్పంచ్ల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు సుర్వి యాదయ్య గౌడ్*



**హైదరాబాద్ వెలుతురు మే 22:**
గురువారం రోజున హైదరాబాద్ తెలంగాణ సచివాలయంలో పంచాయతీ రాజ్ ప్రిన్సిపల్ సెక్రెటరీ లోకేష్ కుమార్ గారిని కలిసి వినతిపత్రం అందజేయడం సర్పంచ్ లకు పెండింగ్ బిల్లులు మంజూరు అంటు ప్రభుత్వం చేసిన ప్రకటనలు అవాస్తవం. తెలంగాణ సర్పంచ్ల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు సుర్వి యాదయ్య గౌడ్ తక్షణమే గ్రామాలలో అభివృద్ధి పనులు చేసిన సర్పంచ్ల పెండింగ్ బిల్లులు చెల్లించాలి అని అనేకమంది సర్పంచులు ఆత్మహత్యలు చేసుకొని మరణిస్తుంటే సర్పంచులు ఆందోళన కార్యక్రమాలు చేస్తుంటే నిన్న ప్రభుత్వం 153 కోట్లు నిధులు విడుదల చేశామని చెప్పడం దాంట్లో సర్పంచ్ల పెండింగ్ బిల్లులు ఇచ్చామనే దాంట్లో సర్పంచులకు ఎలాంటి ప్రయోజనం లేదు ఎస్ డి ఎఫ్ నిధులు కాంట్రాక్ట్ వారూ చేసిన బిల్లులే, సర్పంచులు పనులు చేసిన బిల్లులు కావు అన్నారు 1.గ్రామ పంచాయతీ లలో ఎంబీ రికార్డు లు AE DE ల తో చెక్ మేజర్ అయిన SFC నిధులు విడుదల చెయ్యాలి . 2..గ్రామ పంచాయతీ ల లో పాలకవర్గం తీర్మాణం చేసి పూర్తి చేసిన పనుల బిల్లులు మంజూరు చెయ్యాలి . 3.MNREGS పెండింగ్ బిల్లులు పూర్తిగా మంజూరు చెయ్యాలి 4 . గ్రామ పంచాయతీలలో సర్పంచ్లకు రావలసిన పెండింగ్ బిల్లులు పూర్తిగా చెల్లించి సర్పంచ్లను ఆదుకోవాలి సర్పంచుల పట్ల ప్రభుత్వము భావం కక్ష సాధింపు చర్యలు తగదు రాష్ట్రవ్యాప్తంగా సర్పంచులకు రావలసిన బకాయి నిధుల వివరాలు ప్రభుత్వ వద్ద ఉన్నవి తగునిధులు పూర్తిస్థాయిలో మంజూరు చేసి సర్పంచులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరినారు. కార్యక్రమంలో సర్పంచ్ల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంపాక నాగయ్య , ఉపాధ్యక్షుడు కేశబోయిన మల్లయ్య, కోశాధికారి పూడూరి నవీన్ గౌడ్ జేఏసీ నాయకులు బస్వపురం ఆంజయ్య గౌడ్

# హనుమాన్ ఆలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్

**హుస్నాబాద్ వెలుతురు మే 22:**
హనుమాన్ జయంతి సందర్భంగా హుస్నాబాద్ లోని హనుమాన్ ఆలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ హనుమాన్ జయంతి సందర్భంగా స్వామి వారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని కోరుకుంటున్న. లోకకళ్యాణం కొరకు హనుమంతుడి అనుగ్రహం ఎప్పటికీ ఉంటుంది తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలకు ఎలాంటి ఆటంకం లేకుండా ఆశీర్వచనం ఇవ్వాలని ఆ భవంతుడిని ప్రార్థిస్తున్నా రాష్ట్రమంతా మంచి వర్షాలతో పాడి పంటలతో సుఖ సంతోషాలతో ఉండాలని ప్రార్థిస్తున్నా







# చెంచు గిరిజన రైతులు ఆహార పంటలు సాగు చేయాలి

- **మండల వ్యవసాయ అధికారి మహేష్ రెడ్డి**



**వెలుతురు న్యూస్, అమ్రాబాద్:**
అమ్రాబాద్ మండల కేంద్రంలో గల రైతు వేదిక యందు జంగం రెడ్డిపల్లి, బి కే ఉప్పునుంతల, మాధవానిపల్లి, వెంకటేశ్వర్ల బావి, వంకేశ్వరం గ్రామాలలోని ఆదివాసి చెంచు గిరిజన రైతులకు కోనేరు సంస్థ ఆధ్వర్యంలో ఆహార ధాన్యాల పంటలు, సాగు విధానం, వాటి యాజమాన్య పద్ధతుల ఎరువుల వాడకం అధిక పంటదిగుబడుల పద్ధతులపై చెంచు గిరిజన రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి మహేష్ రెడ్డి మాట్లాడుతూ ఆహార పంటల సాగువిధానం వాటి యాజమాన్య పదతులు ఎరువుల వాడకం పై ముఖ్యంగా చెంచు గిరిజన రైతులకు పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని ఆయన సూచించారు.అంతే కాకుండా ఆదివాసీ చెంచు గిరిజనులు ఎటువంటి వాణిజ్య పంటలు సాగుచేయకుండా కేవలం ఆహార దాన్యాల పంటలు మాత్రమే సాగుచేసినట్లయితే ఆహార భద్రతకు కొదవ వుండదని తెలిపారు. ఈ ప్రాంతంలో కోనేరు సంస్థ ఆదివాసి చెంచు గిరిజన రైతులకు చెంచు ప్రగతి సేవా కేంద్రాలను ఏర్పాటు చేసి వ్యవసాయానికి అవసరమైన పనిముట్లతో పాటు అటవీ ఫలసాయ సేకరణకు అవసరమైన పనిముట్లను అందుబాటులో ఉంచడమే కాకుండా వివిధ రకాల శిక్షణలతోపాటు వారికి అవసరమైన ఆహార ధాన్యాల విత్తనాలు ఉచితంగా సరఫరా చేస్తూ వివిధ రకాల కూరగాయ విత్తనాలను అందించనున్నట్లు కోనేరు సంస్థ కోఆర్డినేటర్ పెద్దులు తెలిపారు. అంతేకాకుండా సంస్థ అందిస్తున్న వివిధ రకాల సహాయ సహకారాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకొని చెంచు గిరిజనులు రైతులు తమ జీవనోపాదులను మెరుగుపరుచుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కోనేరు సంస్థ తిరుపతయ్య, బాలకృష్ణ, శ్రీనివాసులు, ఎండి ఇస్మాయిల్ వివిధ గ్రామాల నుంచి వచ్చిన చెంచు గిరిజన రైతులు పాల్గొన్నారు.


ఆహార పంటల సాగుపై అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న చెంచు గిరిజన రైతులు

# బాల్యం పిల్లల హక్కు బాలకార్మిక వ్యవస్థ నిర్మూలిద్దాం

- **అమ్రాబాద్ మండల కేంద్రంలో వివిధ సంఘాల ప్రతినిధులతో ర్యాలీ నిర్వహిస్తున్న కోనేరు సంస్థ సిబ్బంది**




**వెలుతురు న్యూస్, అమ్రాబాద్ మే 22:** 18 సంవత్సరాలలోపు పిల్లలు అందరూ బడులలో చదివే విధంగా ముఖ్యంగా తల్లిదండ్రులు, కిరాణాషాపులు, హోటల్స్ తదితర పనులలో పిల్లలను చేర్చుకొని పిల్లలతో పనులు చేయిస్తే కఠిన శిక్షలు తప్పవని కోనేరు సంస్థ కో ఆర్డినేటర్లు ఎ బాలకృష్ణ, తిరుపతి, పెద్దులు, ఎం డి ఇస్మాయిల్ ఒక ప్రకటనలో హెచ్చరించారు. బాల్యం పిల్లల హక్కు అని తెలియజేసి బాలకార్మిక వ్యవస్థ- నిర్మూలిద్దామని.18 సంవత్సరాలలోపు పిల్లలతో పనులు చేపిస్తే కఠిన చర్యలు తప్పవని .సి ఏ సి ఎల్ (క్యాంపెయిన్ అగేనిస్ట్ చైల్డ్ లేబర్) లో బాగంగా కోనేరు సంస్థ కోఆర్డినేటర్ బాలకృష్ణ మట్లాడుతూ గురువారం అమ్రాబాద్ మండల కేంద్రము లోనీ డిగ్రీ కాలేజ్ నందు సి ఏ సి ఎల్ (క్యాంపెయిన్ అగేనిస్ట్ చైల్డ్ లేబర్) ఆధ్వర్యంలో 44 రోజుల క్యాంపెయిన్ పోస్టర్స్ రిలీజ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వర్క్ షాప్ మరియు ర్యాలీలు పురవీధుల గుండా స్లొగన్స్ ఇస్తూ ర్యాలీ నిర్వహించిన అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతు 18 సంవత్సరాల లోపు పిల్లలు అందరూ బడికే వెళ్లాలని ఎట్టి పరిస్థితుల్లో కూడా పనికి పంపించవద్దని చెప్పారు. బాల్యం ఎవరి సొత్తు కాదని అది వారి జన్మ హక్కు అని,బాల్యం వారికే దక్కాలని, లేదంటే బాలలమానసిక పరివర్తన వికసిస్తుందని ఆయన అన్నారు. గ్రామంలో బడిబయట ఉన్న పిల్లలందరూ పాఠశాలలో ఉండే విధంగా కృషి చేయాలని 18 సంవత్సరాల లోపు పిల్లలను ఎక్కడైనా ప్రమాదకర పనులలో పెట్టరాదని ఎవరైనా యజమానులు పెట్టుకుంటే జరిమానాలతోపాటు కేసులు నమోదు అవుతాయని అన్నారు. పిల్లలను ఇతర ప్రాంతాలకు తరలించరాదని. బాల కార్మిక నిషేధ చట్ట0 ప్రకారం శిక్షలు ఉంటాయని అదేవిధంగా గ్రామాలలో సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ గోపాల్ నాయక్ వివిధ సంఘాల ప్రతినిధులు. యువకులు, కోనేరు సంస్థ సిబ్బంది ప్రవీణ్, నందిని, శ్రీను పాల్గొన్నారు.

# జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి

- **కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వట్టికోటి శేఖర్**



**మునుగోడు, మే 22 (వెలుతురు):**
జూన్ 1వ తేదీన మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళాను యువత సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వట్టికోటి శేఖర్ పిలుపునిచ్చారు. గురువారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ జూన్ 1న మునుగోడు ఎమ్మెల్యే టైగర్ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జన్మదిన సందర్భంగా కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జాబ్ మేళాలో 100కు పైగా కంపెనీల ప్రతినిధులు పాల్గొంటారని,10వ తరగతి, ఇంటర్, డిప్లమా హోల్డర్, బి ఫార్మ, ఎం ఫార్మా, హోటల్ మేనేజ్ మెంట్, డ్రైవర్స్, పీజీ తదితర కోర్సులలో పాసై మంచి అవకాశం కోసం ఎదురుచూస్తున్న యువతీ, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు. ఆసక్తిగల నిరుద్యోగ యువతి, యువకులు జూన్ 1వ తేదీ ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహించే జాబ్ మేళాకు హాజరు కావాలని సూచించారు. మరిన్ని వివరాలకు 9133134760 నెంబర్ ను సంప్రదించాలన్నారు.

# దేశవ్యాప్తంగా తిరంగా యాత్ర విజయవంతం చేయాలి.

- **నాగర్ కర్నూల్ జిల్లా భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా అధ్యక్షురాలు బల్మూరి జానకి**



**వెలుతురు న్యూస్,అచ్చంపేట:**
అచ్చంపేట పట్టణంలో గురువారం రోజున సాయంత్రం 4 గంటల 30 నిమిషాలకు భారతీయ స్టేట్ బ్యాంక్ నుండి ఓం చౌరస్తా (పాత బస్టాండ్) వరకు తిరంగా ర్యాలీ భారత ప్రభుత్వం నిర్ణయం మేరకు దేశవ్యాప్తంగా జరుగుతున్న తిరంగా యాత్ర ర్యాలీ విజయవంతం చేయాలని అచ్చంపేటలో తిరంగా యాత్ర అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు, వర్తక వ్యాపారస్తులు ప్రజా సంఘాల నాయకులు, హమాలీ సంఘాలు, మెకానిక్, కారు , ఆటో యూనియ న్స్ యువజన సంఘాలు మహిళా సంఘాలు, దేవాలయ కమిటీ సభ్యులు అడ్వకేట్ వారు. నుదుటిపై సింధూరం పెట్టే ఈ యాత్రకు కుటుంబ సమేతంగా పాల్గొనాలని నాగర్ కర్నూలు జిల్లా భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా అధ్యక్షురాలు బల్మూరి జానకీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యాత్ర ప్రముఖులు మండికారి బాలాజీ రాగి రామకృష్ణారెడ్డి గంగిశెట్టి నాగరాజు గండు శ్రీనివాస్ గౌడ్ తేజస్విని మహేశ్వరి సీతారాల శివచంద్ర రాము యాదవ్ అమర్ అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హనుమాన్ జయంతి ఉత్సవాలు.

- **ప్రత్యేక పూజలు నిర్వహించిన ఉమామహేశ్వర దేవస్థానం పాలకమండలి సభ్యురాలు సంబు శోభ, వెంకటరమణ దంపతులు**



**వెలుతురు న్యూస్, అమ్రాబాద్ :**
అమ్రాబాద్ మండల పరిధిలోని మన్ననూరు గ్రామంలో ఉన్న ఆంజనేయస్వామి దేవాలయం లో హనుమాన్ జయంతి సందర్భంగా ఉమామహేశ్వర దేవస్థాన పాలక మండలి సభ్యురాలు సంబు శోభ, వెంకటరమణ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంజనేయ స్వామి వారికి అభిషేకాలు అష్టోత్తర హనుమాన్ చాలీసా అనంతరం మంగళహారతులు ఇచ్చి హనుమాన్ పూజలు ఘనంగా చేశారు. ఈ కార్యక్రమంలో జూలూరు పద్మజ, సత్యనారాయణ పిట్టల పద్మ, కుమ్మరి పార్వతమ్మ, కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.

www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
రంగారెడ్డి
VELTHURU TELUGU DAILY
# వెలుతురు
తెలుగు దినపత్రిక
శుక్రవారం 23 మే 2025
సంపుటి :06 సంచిక : 352 , పేజీలు : 12 వెల:రూ.5/-

## విద్యారంగ సమస్యల పరిష్కారంతోపాటు, విద్యార్థుల భవిష్యత్తు కోసం ఏబీవీపీ పని చేయడం అభినందనీయం

- ఎమ్మెల్యే పాయల్ శంకర్




# పాకిస్థాన్‌ను మోకాళ్లపై కూర్చోబెట్టాం





- ఏప్రిల్ 22న జరిగిన ఉగ్రదాడికి 22 నిమిషాల్లో బదులిచ్చాం
- సిందూరం తుడిచిన వాళ్లకు ఆపరేషన్ సిందూర్‌తో జవాబిచ్చాం
- ఉగ్రవాదులను ఉసిగొల్పితే ఇక అంతే సంగతలు
- మరోమారు పాక్‌ను హెచ్చరించిన ప్రధాని మోడీ
- రాజస్థాన్ బికనీర్ వేదికగా పలు స్టేషన్లకు వర్చువల్‌గా ప్రారంభం

**జయపుర,మే22( వెలుతురు):**
మన మహిళల సిందూరాన్ని తుడిచిన వాళ్లను మట్టిలో కలిపేశామని ప్రధాని మోడీ అన్నారు. మన భద్రతా బలగాలు పాకిస్థాన్‌ను మోకాళ్లపై కూర్చోబెట్టాయని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. ఏప్రిల్ 22న జరిగిన ఉగ్రదాడికి 22 నిమిషాల్లో బదులిచ్చాయని పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ ను ఉద్దేశించి ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. ఆపరేషన్ సిందూర్‌లో ఉగ్రవాదుల ఏరివేతకు త్రివిధ దళాలకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చామని, ఈ ఆపరేషన్ విజయవంతం కావడంతో దేశ ప్రజలంతా గర్విస్తున్నారని అన్నారు. రాజస్థాన్‌లో పర్యటిస్తున్న సందర్భంగా బికనీర్‌లో ఏర్పాటు చేసిన సభలో పహల్గామ్ గురించి మాట్లాడుతూ.. ఉద్వేగపూరితంగా ప్రపంగం చేశారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా ఉగ్రవాదులను అంతం చేశామని తెలిపారు. కేంద్రం త్రివిధ దళాలకు పూర్తి స్వచ్ఛ ఇచ్చిందని గుర్తుచేశారు. మన దళాలు చక్ర వ్యూహాలు పన్ని శత్రువులను ఉక్కిరిబిక్కిరి చేశాయని తెలిపారు. ఏప్రిల్ 22న జరిగిన పహల్గామ్ ఉగ్ర దాడికి జవాబుగా 22 నిమిషాల్లోనే ఆపరేషన్ సిందూర్ ద్వారా ఉగ్రవాదుల్ని మట్టుబెట్టినట్లు చెప్పారు. భారత్‌లో రక్తపుటేర్లు పారించిన వాళ్లను ముక్కలు.. ముక్కలు చేసినట్లు మోడీ పేర్కొన్నారు. మే 7న చేపట్టిన ఆపరేషన్ సిందూర్ ద్వారా జైష్-ఎ-మొహమ్మద్, లష్కరే-ఎ-తోయిబా మరియు హిజ్బుల్ ముజాహిదీన్ వంటి ఉగ్రవాద గ్రూపులతో అనుబంధంగా ఉన్న దాదాపు 100 మంది ఉగ్రవాదులు హతమయ్యారని తెలిపారు. ఉగ్రవాదంపై పోరాటానికి భారతదేశం ఐక్యంగా ఉందని చెప్పారు. పహల్గామ్ ఉగ్రవాద దాడి 140 కోట్ల మంది భారతీయులను కదిలించిందన్నారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా ఉగ్రవాదుల గుండెపై దాడి చేశామన్నారు. సైన్యానికి పూర్తి స్వేచ్ఛ నివ్వడంతోనే ఇదంతా జరిగిందని మోడీ చెప్పుకొచ్చారు. ఏప్రిల్ 22న పహల్గామ్‌లో ఉగ్రవాదులు.. అమాయకులను లక్ష్యంగా చేసుకున్నారని..

# రాష్ట్రంలో రైల్వే అభివృద్ధికి సహకరించండి

- హైదరాబాద్ మెట్రో ఫేజ్-2 అనుమతించి, నిధులు కేటాయించాలి
- ఆర్ఆర్ఆర్ కు సమాంతరంగా రైల్వే లైన్ నిర్మించాలి
- కేంద్ర ప్రభుత్వానికి రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి విజ్ఞప్తి



**హైదరాబాద్ / వరంగల్ వెలుతురు మే 22:**
తెలంగాణ రాష్ట్రంలో పరుగులు పెడుతున్న అభివృద్ధికి అనుగుణంగా రైల్వే వ్యవస్థ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సంపూర్ణంగా సహకరించాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా పునరాభివృద్ధి చెందిన వరంగల్ రైల్వే స్టేషన్ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ

# తెలంగాణలో వేగంగా అభివృద్ధి పనులు

- ప్రభుత్వం సహకరిస్తే..మరింత త్వరగా పూర్తి
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి
- బేగంపేట అంతర్జాతీయ విమానాశ్రయంగా ఉందన్న కోమటిరెడ్డి





**హైదరాబాద్,మే22( వెలుతురు):**
తెలంగాణలో రైల్వేల అభివృద్ధిని వేగంగా ముందుకు తీసుకెళ్తున్నామని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. బేగంపేట, కరీంనగర్, వరంగల్‌లో అత్యాధునికంగా తీర్చిదిద్దిన అమృత్ భారత్ స్టేషన్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. బేగంపేట రైల్వే స్టేషన్‌లో మహిళలే పని

# వరల్డ్ క్లాస్ విధానాలతో తెలంగాణ జూ పార్కులు నడపాలి

- రాష్ట్రంలోని జూపార్కుల్లో జంతువుల పరిరక్షణకి ప్రత్యేక చర్యలు అవసరం
- జూస్ అండ్ పార్క్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ(జపాట్) 14వ గవర్నింగ్ బాడీ సమావేశంలో మంత్రి కొండా సురేఖ

**హైదరాబాద్ వెలుతురు మే 22:**



# బిజెపి చేస్తున్న అభివృద్ధి కళ్లకు కనబడుతోంది

- కరీంనగర్ రైల్వే స్టేషన్ అభివృద్ధి ఇందుకు నిదర్శనం
- అమృత్ భారత్ పథకం కింద స్టేషన్ ఆధునీకరణ
- ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న బండి సంజయ్




# బిఆర్ఎస్ ఫ్యామిలీలో భగ్గుమన్న విభేదాలు

- పార్టీలో పనితీరుపై ఎమ్మెల్సీ కవిత తీవ్ర అసహనం
- బిజెపికి చేరువవుతున్న తీరును తప్పు పట్టిన కవిత
- పార్టీలో ఎవరికీ అందనంత దూరంగా కెసిఆర్ తీరు
- పార్టీ రజతోత్సవ సభలో సీనియర్లకు దక్కని ప్రాధాన్యం
- కెసిఆర్‌ను ప్రశ్నిస్తూ..లేఖను సంధించిన తనయ



**హైదరాబాద్,మే22( వెలుతురు):**
బిఆర్ఎస్ ఫ్యామిలీలో విభేదాలు ఉన్నాయని కాంగ్రెస్ నేతలు పదపదే చేస్తున్న ఆరోపణలు నిజం చేస్తూ కవిత రాసిన లేఖతో బటటబయలు అయ్యింది. దీంతో ఇప్పుడు బిఆర్ఎస్‌లో ఏం జరుగుతోందన్న వాదన జరుగుతోంది. తాజాగా తెలంగాణ రాజకీయాల్లో ముఖ్యంగా బిఆర్ఎస్ పార్టీలో సంచలన పరిణామం చోటు చేసుకుంది. బీఆర్ఎస్ అధినేత, తన తండ్రి




## కాళేశ్వరంను
# బాంబులు పెట్టి పేల్చారేమో

- కాంగ్రెస్, బీజేపీ దొంగలే మేడిగడ్డ దగ్గర బాంబు పెట్టారేమో
- కెసిఆర్ పేరు లేకుండా చేసేందుకే కుట్రలు
- వరంగల్ సభ విజయవంతం కాగానే నోటీసుల డ్రామాలు
- అందాల పోటీలతో దుబారా ఖర్చులు
- సిఎం రేవంత్, భట్టి మధ్యనా ఈ అందాల పోటీలు
- పార్టీ కార్యకర్తల సమావేశంలో కెటిఆర్ విమర్శలు

**హైదరాబాద్,మే22( వెలుతురు):**
కాళేశ్వరం విషయంలో నిజం నిలకడగా తేలుతుందని, ఒక బ్యారేజీలో రెండు

## హోరు వానలో
# హిందుత్వ జోరు....

- హిందూ ఏక్తా యాత్ర అద్భుతో: అద్భుతస్య
- వర్షాన్ని సైతం లెక్క చేయకుండా వేలాదిగా తరలివచ్చిన జనం
- కదం తొక్కిన కాషాయ సైనికులు...
- కాషాయ సైన్యాన్ని ఉర్రూతలూగించిన బండి సంజయ్ స్పీచ్
- హిందూ సంస్కృతి ఉట్టిపడేలా కళాకారుల విన్యాసాలు
- ఆకట్టుకున్న జై హనుమాన్ కళారూపాలు
- కేరళ, తమిళనాడు, కర్నాటక కళాకారుల అద్భుత ప్రదర్శన
- ఏక్తా యాత్ర పొడవునా స్వచ్ఛందంగా వ్యాపారుల సేవా కార్యక్రమాలు
- యాత్ర సక్సెస్ తో ఫుల్ జోష్ లో బీజేపీ శ్రేణులు



**కరీంనగర్ వెలుతురు మే 22:**
ఒకవైపు హోరు వాన... మరోవైపు హిందుత్వ జోరు...హిందుత్వం ఉట్టిపడేలా కళాకారుల ప్రదర్శనలు...ఎటు చూసినా యువత జోష్.... వెరసి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ నిర్వహించిన హిందూ ఏక్తా యాత్ర సూపర్ హిట్ అయ్యింది. జోరు వానను సైతం లెక్క చేయకుండా వేలాదిగా తరలివచ్చిన ప్రజలు ఒకవైపు... యాత్ర పొడువునా ఏక్తా యాత్రను తిలకించేందుకు ప్రతి ఇంటి ఎదుట బారులు తీరిన ప్రజలు ఇంకోవైపు... మొత్తంగా బండి సంజయ్ హిందూ ఏక్తా యాత్ర తన రికార్డులను తానే బాక్స్ బద్దలు కొట్టింది. ఇంత జోరువానలో ఎవరొస్తారులే అని భావించిన కుహనా లౌకిక వాదులకు, విపక్షాల నాయకుల ప్రశ్నలకు కాషాయ సైన్యం 'ఏక్తా యాత్ర'తో గట్టి సమాధానమే ఇచ్చింది. గడప లోపలే మా కులం... గడప దాటితే మేం

# స్కామ్‌లకు పరాకాష్టగా అమరావతి


- సొంత ఆస్తులను పెంచుకునేలా అప్పులు
- గతంలో టెండర్ల పనులకూ..నేటికి పొంతన ఏదీ
- నాడు ఖరారైన టెండర్ల విలువ రూ.41, 107 కోట్లు మాత్రమే
- అప్పటికే 6వేల కోట్ల పనులు పూర్తి చేశారు
- ఇంతగా పెంచడం..ఏమైనా బంగారంతో కడుతున్నారా
- మీడియా సమావేశంలో వైఎస్ జగన్ విమర్శలు



**అమరావతి,మే22( వెలుతురు):**
రాజధాని అమరావతి స్కాంలకు పరాకాష్టగా నిలిచిందని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. గురువారం తాడేపల్లి పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో ఆయన

# డిమాండ్ ఉన్న పంటలనే పండించాలి

- ఏ పంటలు వేయాలో రైతులకు సూచించాలి
- కేబినేట్ సబ్‌కమిటీ భేటీలో సిఎం చంద్రబాబు



# ప్రకృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనదే

- ఆధునీకరణ మనలను మంచి వైపు నడిపించాలి,
- బయోడైవర్సిటీ పుస్తకావిష్కరణలో పవన్ కళ్యాణ్

**విజయవాడ,మే22( వెలుతురు):**
ప్రకృతిని సంరక్షించడం, కాపాడుకోవడం అందరి బాధ్యత అని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. అందరికీ ప్రకృతి నుంచీ తీసుకోవడమే కానీ ప్రకృతికి ఇవ్వడం అలవాటు లేకుండా పోయిందన్నారు. కానీ ప్రకృతిని పరిరక్షించుకుంటేనే మనం ఉంటామని అన్నారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో అంతర్జాతీయ జీవ వైవిధ్య దినోత్సవం 2025



వెలుతురు ఎడిటోరియల్ https://epaper.velthuru.com

# సంపాదకీయం..

## ప్రకృతి విధ్వంసంతో అత్యంత ప్రమాదం !

ధర్మో రక్షతి రక్షితః..ఇది భారతీయ సనాతన ధర్మం చెబుతోంది. ధర్మాన్ని మనం కాపాడితే అది మనలను రక్షిస్తుంది. అలాగే ప్రకృతిని మనం కాపాడుకుంటేనే మనకు మనుగడ ఉంటుంది. భారతీయ సనాతన ధర్మం అంతా ప్రకృతిని పూజించడం, జీవ వైవిధ్యం గురించి వివరించడం జరిగింది. గాలి,నీరు, భూమి, ఆకాశం, అగ్ని అని పంచభూతాలను పూజించాలన్నది అందుకే. అంటే ఇవి మనిషి మనుగడకు తోడ్పడుతాయి కనుక వాటిపట్ల మనం కృతజ్ఞతగా ఉండాలని భారతీయ సంస్కృతి చెబుతోంది. అంటే పూజించడమనే కాదు..రక్షించడం..కాపాడుకోవడం అన్న పరమార్థం ఉంది. చెట్టును, పుట్టను పూజించడం వెనక ఉన్న మర్మం కూడా ఇదే. జీవవైవిధ్యం అనగా భూమిపైగల వివిధ రకాల జీవజాతులను రక్షించుకోవడం. జీవవైవిధ్యం కానాడుకుంటేనే భవిష్యత్ తరాలకు అపారమైన విలువ కలిగిన ఆస్తిని కాపాడిన వారం అవుతాం. అందుకు ప్రధానంగా పంచభూతాలను రక్షించడం అలవాటు చేసుకోవాలి. ప్రకృతి విధ్వంసం మొదలైన తరవాతనే మానవాళికి ముప్పు ఏర్పడిందని గుర్తించాలి. కరోనాలాంటి వైరస్‌లు వచ్చినా తట్టుకునే స్థితిలో మనం లేమంటే..అందుకు మనం ప్రకృతిని నాశనం చేయడమేని తెలుసుకోవాలి. మానవ తప్పిదాల కారణంగా లేదా విధ్వంసం కారణంగా జీవజాతుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయి జీవవైవిధ్యం నశించిపోతోంది. జీవవైవిధ్యం ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకుని, జీవవైవిధ్యంపై ప్రజలలో అవగాహనను పెంచటానికి ఐక్యరాజ్యసమితి ప్రతి ఏటా మే22 న 'అంతర్జాతీయ జీవవైవిధ్య దినోత్సవాన్ని' జరుపు కోవాలని నిర్ణయించింది. మనం పూజా పునస్కారాలతో మన ప్రకృతిని కాపాడుకునే ప్రయత్నం చేశాం. దీనిని తరవాతి తరం వారు ఈ పూజలేంటని విస్మరిస్తూ వచ్చారు. అంటే మనకు జీవనాధారంగా ఉన్న ప్రకృతి విధ్వంసానికి పాల్పడుతూ వస్తున్నాం. భారతీయ సంస్కృతిలో జీవవైవిధ్యాన్ని పూజించటం, దైవస్వరూపంగా భావించటం గొప్పవిషయం. అందులో భాగంగానే చెట్లు,చేమ, పశు పక్ష్యాదులను పూజించటం జరుగుతోంది. జీవవైవిధ్యంలోని జీవజాతులు వివిధ రకాల సేవలను, ప్రయోజనాలను మానవ జాతికి, పర్యావరణానికి అందిస్తాయి. ఉదాహరణకు మానవులు, ఇతర జీవజాతుల జీవనక్రియలో భూమిపై విడుదల అయ్యే వ్యర్థ పదార్థాలను భూమిలోని సూక్ష్మజీవులు కృశింపచేసి భూమిని సారవంతం చేయుటలో కీలకపాత్ర పోషిస్తాయి. ఈ పర్యావరణ సేవలను కేవలం సూక్ష్మజీవులు మాత్రమే నిర్వహించ గలవు. జామకాయ, ఆపిల్, ఉసిరి, కూరగాయలు వంటివి ఆహారంగా పనికి వస్తాయి. అదేవిధంగా వేప, తులసి మొదలగువాటిని ఔషధాలుగా ఉపయోగపడుతున్నాయి. వివిధ జీవజాతులు ఒక నిర్దిష్టమైన పనికి లేదా పర్యావరణ సేవలకు ఉపయోగపడతాయి. అదేవిధంగా కొన్ని నిర్దిష్టమైన జంతువులు మాత్రమే మానవులు ఆహారంగా తినటానికి అనువైనవి. ఉదాహరణకు కోడిమాంసం, గొర్రె, పొట్టేలు మాంసం, జలచరాలు అయిన చేపలు మొదలగునవి తినటానికి అనువైనవి. ఇవి ఆరోగ్యానికి మంచిది. మానవ ఆహారం 80 శాతానికి పైగా మొక్కల ద్వారా అందుతోంది. ఆవు పాల ఉత్పత్తులు మానవ ఆరోగ్యానికి ఎంతో మేలుచేస్తాయి. ఆయుర్వేద వైద్య విధానంలో ఆవుపాల ఉత్పత్తులకు విశిష్ట స్థానం కలదు. ముఖ్యంగా చిన్న పిల్లలకి ఆవుపాలు ఎంతో మేలుచేస్తాయి. ఆవు నెయ్యి మెరుగైన జీర్ణక్రియ, రోగనిరోధక శక్తిని పెంచటమే కాక ముఖ్యమైన విటమిన్లను కలిగి ఉంటుంది. ఆవు పాల ఉత్పత్తుల ను హిందూమత పూజా కార్యక్రమాలలో, శుభ కార్యక్రమాలలో విరివిగా వాడడానికి కారణం ఇదే. భారతీయ సంస్కృతిలో ఆవు ఒక భాగం. ఆవు జీవవైవిధ్యంలో అత్యంత ప్రయోజనకరమైన జంతువు. ఆవు పాలే కాదు దాని పేడ, మూత్రం కూడా ప్రకృతి పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తుంది. జీవవైవిధ్యంలో ప్రముఖ పాత్ర వహిస్తున్న ఆవును చంపి మాంసాహారంగా తీసుకోవడం వల్ల మన ప్రకృతిని మనమే ధ్వంసం చేస్తున్నాం. ఆవును పూజించాలన్న ఓ బృహత్తర కార్యక్రమం వెనక కేవలం జీవవైవిధ్య పాత్ర ఉందని చెప్పాలి. ఈ క్రమంలో పశుమాంసానికి అలావాటు పడడం వల్ల వాటి ఉత్పత్తి తగ్గిపోతోంది. పాలు ఇచ్చే సాధు జంతువులు అయిన గేదె,ఆవులు సంఖ్య తగ్గిపోవటం వలన డిమాండ్‌కు తగినవిధంగా పాల ఉత్పత్తి ఉండటం లేదు. జీవవైవిధ్యం నశిస్తే మానవ జాతి కూడా నశిస్తుంది. పర్యావరణ సేవలు, ఆరోగ్య ప్రయోజనాలు, గ్రామీణ ఆర్థిక అభివృద్ధికి తోడ్పడుతున్న పశు వులను మాంసంగా వినియోగించరాదన్న డిమాండ్ వెనక ఉన్న పరామర్థాన్ని గుర్తించాలి. గోవును పూజించాలన్న పూర్వీకుల ఆచారం వెనక ఎంతటి పరిశోధన ఉందో గమరనించాలి. మాంసాహారం తప్పు కాదు. కానీ సమాజానికి అత్యంత అవసరమైన జంతువులను తినడం సరైనది కాదు. ప్రజలు జీవవైవిధ్యానికి ఏది ముఖ్యమో, ఆహారానికి ఏది అవసరమో శాస్త్రీయంగా ఆలోచించాలి. జీవవైవిధ్యం మనుగడ సాగించగలదు. తద్వారా మానవాళి భూమిపై ఆనందంగా జీవనం కొనసాగించగలదు. జీవవైవిధ్య విధ్వంసం వల్లనే కరోనా వైరస్, సార్స్, ఎబోలా వంటి వ్యాధులు జంతువుల నుంచి మానవులకు సంక్రమిస్తున్నాయి. జీవవైవిధ్యం కోల్పోతే లేదా విధ్వంసానికి గురయితే మానవులు ఆరోగ్యంతో సహా అన్నింటినీ కోల్పోతారు. కాబట్టి, జీవవైవిధ్యాన్ని కాపాడుకోవాలి. ప్రకృతి వనరులను కేవలం పారిశ్రామిక అవసరాలు తీర్చే వ్యాపార వస్తువులుగా చూడరాదు. మానవుని అనాలోచిత చర్యల వల్ల వాతావరణంలో కలుగుతున్న మార్పులు తోడయి, భూమ్మీద నివశిస్తున్న కోట్లాది జీవరాశుల మనుగడ ప్రశ్నార్థకంగా మారింది. ప్రకృతి వనరులను విచ్చలవిడిగా వినియోగించుకుంటూ, కలుషితాలను తిరిగి ప్రకృతిలోకి విడుదలచేయటం జరుగుతున్నది. నిత్యం పెద్దయెత్తున్న వెదజల్లబడుతున్న కలుషితాలు, విడుదలవుతున్న కర్బన ఉద్గారాల వల్ల భూవాతావరణం గతంలో ఎన్నడూ లేనంతగా వేడెక్కుతుంది. పెరుగుతున్న భూతాపం, భూమ్మీద నివశిస్తున్న సకల జీవరాశుల మనుగడను తీవ్ర సంక్షోభానికి గురి చేస్తుంది. అందుకే మానవ మనుగడలో అత్యంత కీలకమైన పాత్రను పోషించిన జీవరాశలను రక్షించు కోవాల్సిన భాధ్యత సమస్త మానవాళిపైన ఉంది. అభివృద్ధి పేరుతో మానవుడు సాగిస్తున్న పర్యావరణ వినాశకర కార్యక్రమాల వల్ల జీవవైవిధ్యం అత్యంత వేగంగా విధ్వంసానికి గురవుతున్నది. దీనికి మనమే రక్షకులుగా నిలవాలి. పర్యావరణాన్ని కాపాడాలి. ప్రకృతిని రక్షించుకోవాలి. అప్పుడే మానవమనుగడ సాగుతుంది.

# మానవ మనుగడకు సవాల్‌గా పర్యావరణ విధ్వంసం

- కర్బన ఉద్గారాలతో దెబ్బతింటున్న ప్రకృతి
- పరిస్థితి ఇలాగే సాగితే మనావ జాతికి ముప్పు



**న్యూఢిల్లీ,మే22( వెలుతురు):**
వాతావరణంలో సంభవిస్తున్న మార్పుల వల్ల భూమ్మీద నివసిస్తున్న కోట్లాది జీవుల మనుగడ ప్రశ్నార్థకమవుతోంది. పెరుగుతున్న కాలుష్యం, జనాభా పెరుగుదల, రెట్టింపవుతున్న భూతాపం, సహజ వనరుల క్షీణత, వేగంగా విస్తరిస్తున్న ఎడారీకరణ, విచ్ఛిన్నమవుతున్న ఓజోన్ పొర వంటి పర్యావరణ విపత్తుల వల్ల కోట్లాది జీవులు తమ మనుగడను కోల్పోయే దుస్థితిని ఎదుర్కొంటున్నాయి. 1972లో స్టాక్‌హోంలో జరిగిన అంతర్జాతీయ పర్యావరణ సదస్సు 'వాతావరణంలో సంభవిస్తున్న మార్పుల వల్ల భూమ్మీద నివసిస్తున్న కోట్లాది జీవుల మనుగడ ప్రశ్నార్థకమవుతుందని, ఆందోళన వ్యక్తం చేసింది. పారిశ్రామిక యుగం ప్రారంభమైన అనంతరం వాతావరణంలోకి విడుదలవుతున్న కర్బన ఉద్గారాల వల్ల భూతాపం పెరుగటం వల్ల విలువైన జీవవైవిధ్యం ధ్వంసమైపోతుందని తెలిపింది. ఈ విధ్వంసాన్ని అరికట్టకపోతే రానున్న రోజుల్లో మానవాళి కూడా అనేక విపరిణామాను ఎదుర్కోవాల్సి వస్తుందని ఆ సదస్సు హెచ్చరించింది. ఐక్యరాజ్యసమితి ఒత్తిడి మేరకు 1997లో జపాన్‌లోని క్యోటోలో జరిగిన వాతావరణ సదస్సులో జీవరాశి మనుగడకు ప్రమాదంగా మారిన భూతాపానికి కారణమైన కర్బన్ ఉద్గారాలను కట్టడి చేయాలని, తద్వారా 1990 నాటి ఉష్ణోగ్రతల కన్నా 2 శాతం మించకుండా అన్ని ప్రపంచ దేశాలు చర్యలు తీసుకోవాలని తీర్మానించింది. ప్రపంచవ్యాప్తంగా ఏటా పెరుగుతున్న భూఉష్ణోగ్రతల వల్ల కోట్లాది జీవుల మనుగడ ప్రమాదంలో పడింది. పెరుగుతున్న భూతాపం వల్ల ప్రతి సంవత్సరం 27వేలకు పైగా జీవజాతులు అంతరించిపోతున్నాయి. ఇదే పరిస్థితులు ఇలాగే కొనసాగితే రానున్న 30 సంవత్సరాలలో 20 శాతం జీవజాతులు పూర్తిగా అంతరించిపోతాయని జీవవైవిధ్య పితామహుడుగా పేరుగాంచిన ప్రఖ్యాత జీవశాస్త్రవేత్త, ఎడ్వర్డ్.ఒ.విల్సన్ హెచ్చరించారు. అధికమవుతున్న భూతాపం ప్రభావం వల్ల ప్రపంచ వ్యాప్తంగా 24 శాతం క్షీరద జాతులు, 12 శాతం పక్షిజాతులు అంతరిచిపోయే ప్రమాదాన్ని ఎదుర్కొంటున్నాయి. ఇప్పటికే 75 శాతం జన్యుపంటలు అంతరించిపోయాయి. రానున్న 20 సంవత్సరాలలో భూమ్మీద నివసిస్తున్న 620 రకాల వానర జాతులలో 120పైగా వానర జాతులు అంతరించిపోతాయంటున్న జీవశాస్త్రవేత్తలు, ఇప్పటికే ఈ ప్రక్రియ ప్రారంభమయ్యిందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉష్ణోగ్రతలతోపాటు వేగంగా తరిగిపోతున్న అటవీ వనరులు కూడా జీవరాశి మనుగడపై తీవ్రమైన ప్రభావాన్ని చూపిస్తుంది. భూమండలం మీద 90 శాతం జీవవైవిధ్యానికి ఆవాసాలుగా అలరారుతున్న సమశీతోష్ణ మండలాలలోని సతత హరితారణ్యాలు పెద్దయెత్తున నరికివేతకు గురికావటం వల్ల ఏటా 27 వేల జీవజాతులు తమ ఉనికిని కోల్పోయే ప్రమాదాన్ని ఎదుర్కొంటున్నాయి. ఈ అడవులు ఏటా 2 బిలియన్ టన్నుల కర్బన్ డై యాక్సైడ్‌ను శోషించుకుని భూతాపాన్ని తగ్గించడంలో తమ వంతు పాత్రను పోషిస్తున్నాయి. గడిచిన ఒక్క దశాబ్దంలోనే సుమారు 12 లక్షల హెక్టార్ల అడవులు నరికివేతకు గురయ్యాయని అంచనా. ఇప్పటికే సృష్టిలోనే అత్యంత అరుదైన జీవజాతులకు రక్షణ కేంద్రాలైన పగడపు దిబ్బలు 75 శాతం పైగా ధ్వంసమైపోయాయి. ఉష్ణోగ్రతలు ఇదే స్థాయిలో పెరుగుతూపోతే అతి తక్కువ కాలంలోనే పగడపు దీవులు భూమ్మీద నుండి శాశ్వతంగా అదృశ్యమైపోయే అవకాశముంది.ప్రపంచ జీవవైవిధ్యంలో 8? వాటాను కలిగిన భారతదేశం అత్యంత జీవవైవిధ్యం కలిగిన దేశాల జాబితాలో 7వ స్థానంలో ఉంది. ప్రపంచంలోనే అరుదైన జీవవైవిధ్యాన్ని కలిగిన ఆస్ట్రేలియా మొదటిస్థానంలో ఉంటే, బ్రెజిల్ రెండవ స్థానంలో ఉంది. ప్రపంచ దేశాలు అవలంబిస్తున్న పర్యావరణ వ్యతిరేక విధానాల వల్ల భూమ్మీద సమస్త జీవరాశుల మనుగడ సంక్షోభంలో చిక్కుకుంది. పరిమితమైన వనరులను వినియోగించుకుని, అపరిమితమైన ఆర్థికవృద్ధిని సాధించే దిశగా పారిశ్రామిన దేశాల ఆలోచన చేయాల్సిన సమయమిది. అప్పుడు మాత్రమే సహజవనరులపై ఒత్తిడి తగ్గి తిరిగి అవి పునర్జీవించే అవకాశముంటుంది. పెద్దయెత్తున కోల్పోయిన జీవావరణాన్ని తిరిగి పునరుద్ధరించగలిగితేనే కోల్పోయిన జీవవైవిధ్యాన్ని కూడా తిరిగి రక్షించుకోగలుగుతాం. దురదృష్టకరమైన అంశమేమిటంటే, ఇంతటి పర్యావరణ సంక్షోభంలో కూడా పారిశ్రామిక దేశాలు తమ వైఖరికి మార్చుకోకపోగా, మరింత అహంకారపూరితంగా వ్యవహరిస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా పర్యావరణం ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి వల్ల కలుగుతున్న అనర్థాలు కళ్ల ముందు కనబడుతున్న ఈ దశలో వాటికి పరిష్కార మార్గాలను అన్వేషించి పర్యావరణ రక్షణకు సిద్ధం కాకపోతే కోట్లాది జీవులకు అమ్మగా భావించే భూమాత మరుభూమిగా మారిపోతుందనటంలో ఎటువంటి సందేహం లేదు. అదే జరిగితే మనిషి తన మరణ శాసనం తాను రాసుకున్నట్టే. గోవు ద్వారా అనేక పర్యావరణ సేవలు, ఆరోగ్య ప్రయోజనాలు పొందటమేకాక గ్రామీణ ప్రజల ఆర్థికవృద్ధికి కూడా ఆవు ఎంతో తోడ్పడుతోంది. ఆవు పేడను ముఖ్యంగా పొడి రూపంలో చల్లితే ఖర్జూర పంట దిగుబడిని గణనీయంగా పెంచుతుందని పరిశోధనల ద్వారా తెలియవచ్చింది. అందుకనే గల్ఫ్ దేశాలు.. సౌదీ అరేబియాతోపాటు, కువైట్, యూఏఈ మొదలైన దేశాలు భారతీయ ఆవు పేడను ప్రధానంగా దిగుమతి చేసుకుంటున్నాయి. ఉదాహరణకు 2023?-24 ఆర్థిక సంవత్సరంలో భారతదేశం దాదాపు రూ. 400 కోట్ల విలువైన ఆవు పేడ, సంబంధిత ఉత్పత్తులను ఎగుమతి చేసింది. రూ.125 కోట్ల విలువైన ఆవుపేడ, రూ.173.57 కోట్ల విలువైన ఎరువులను, రూ.88.02 కోట్ల విలువైన కంపోస్ట్ ఎరువులను భారత్? ఎగుమతి చేసింది. ఈ ఎగుమతుల పెరుగుదల భారతదేశ వ్యవసాయ ఎగుమతులను బలోపేతం చేయడమే కాకుండా కొత్త ఆదాయ మార్గాలను సృష్టిస్తున్నాయి. సేంద్రియ వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థలను బలోపేతం చేస్తున్నాయి.

# ధాన్యం రైతుల దైన్యం

- రోజులతరబడి పడిగాపులతో నష్టం
- అకాల వర్షంతో తడిసి ముద్దవుతున్న ధాన్యం రాసులు
- సకాలంలో కొనుగోలు చేయడంలో అధికారుల నిర్లక్ష్యం





**నిజామాబాద్,మే22( వెలుతురు):**
జిల్లాల్లో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. కొనుగోలు కేంద్రాలకు వడ్లు తీసుకువచ్చి రోజులు, వారాల తరబడిగా పడిగాపులుగాస్తున్నా హమాలీలు లేక తూకం వేయడం లేదు. కొన్నిచోట్ల తూకం వేసినా లారీలు రాక వడ్లు రైస్ మిల్లులకు తరలించలేకపోతున్నారు. ఉత్తర తెలంగాణలోని ఆదాలాబాద్, కరీంనగర్, నిజామాబాద్‌లతో పాటు మెదక్, మహబూబ్‌నగర్ జిల్లాల్లోనూ ఇదే పరిస్థితి కనిపిస్తోంది. ఈ తరుణంలో భారీ వర్షాలు కురుస్తుండడంతో వడ్లు తడిసి మొలకలు వస్తున్నాయి. పలుచోట్ల రోడ్లమీద ఆరబోసిన వడ్లు వరదకు కొట్టుకుపోయి రైతులకు నష్టం వాటిల్లుతోంది. యాసంగిలో రైతుల నుంచి మొత్తం ధాన్యాన్ని సేకరించాలని లక్ష్యంగా నిర్ణయించారు. ఈ మేరకు పీఏసీఎస్, ఐకేపీ, మార్కెటింగ్, రైతు ఉత్పత్తిదారుల సంఘాల ఆధ్వర్యంలోకొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు.కాగా అనేక చోట్ల ధాన్యం కొనుగోలులో జాప్యం జరుగుతోంది. వరిసాగు చేసిన రైతులందరూ హార్వెస్టర్లతో పంట కోసి వడ్లను కేంద్రాల వద్దకు తీసుకువస్తున్నారు. కానీ హమాలీల కొరత వల్ల వడ్లు తూకం వేయలేక పోతున్నారు. స్థానిక కూలీలు ముందుకు రాకపోతుండగా బీహార్ కూలీలు వస్తేగాని వడ్లు కాంటా పెట్టలేని పరిస్థితి నెలకొంది. మరోవైపు సరిపడినన్ని లారీలు రాకపోవడంతో కాంటా పెట్టిన వడ్ల సంచులను రైస్ మిల్లులకు తరలించడంలో జాప్యం జరుగుతోంది. ఈ క్రమంలో తరచు వర్షాలు కురుస్తుండడంతో కొనుగోలు కేంద్రాలు జలమయమవుతున్నాయి. వడ్లు తడిసి ముద్దవుతున్నాయి. కాంటాపెట్టి బస్తాల్లో నింపి రైస్? మిల్లులకు తరలించేందుకు సిద్ధంగా ఉన్న ధాన్యం బస్తాలు నానిపోతున్నాయి. కొన్నిచోట్ల మూడు, నాలుగు రోజులుగా వర్షం కురుస్తుండడంతో వడ్లు ఎండక మొలకలు వచ్చాయి. బుధవారం కురిసిన వర్షానికి పలు ప్రాంతఆల్లో రోడ్లమీద ఆరబోసిన వడ్లు వరదలో కొట్టుకుపోయాయి. ధాన్యం కొనుగోలులో జాప్యాన్ని నిరసిస్తూ ఉమ్మడి మెదక్ జిల్లాలో రైతులు రోడ్డెక్కి ఆందోళన చేశారు. కేంద్రాల నిర్వాహకులు, అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రాలకు వడ్లు తీసుకువచ్చి చాలా రోజులవుతున్నా కాంటా పెట్టడం లేదని, అకాల వర్షాలకు వడ్లు తడిసి మొలకలు వస్తున్నా పట్టనట్టు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. అకాల వర్షం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా రైతన్నను అతలాకుతలం చేసింది. బుధవారం ఉదయం నుంచి రాత్రి వరకు వర్షం దంచికొట్టింది. ఫలితంగా ధాన్యం కొనుగోలు సెంటర్ల వద్ద ఆరబెట్టిన, బస్తాల్లో నింపిన వడ్లు తడిసి ముద్దయ్యాయి. నిర్మల్ జిల్లా కేంద్రంతోపాటు కుంటాల, ఖానాపూర్ తదితర ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది.

తడిసిన ధాన్యాన్ని కాపాడుకునేందుకు రైతులు నానా తంటాలు పడ్డారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంతో పాటు బేల, జైనథ్, తలమడుగు, తాంసి, భీంపూర్ మండలాల్లో ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. బేల మండల కేంద్రంలోని మార్కెట్? యార్డులో ఉన్న జొన్నలు తడిసిపోయాయి. దండేపల్లి మండలంలో భారీ వర్షం కురిసింది. బుధవారం సాయంత్రం ఐదు గంటల తర్వాత భారీ వర్షం కురిసింది. దీంతో కల్లాల్లో ఉన్న వరి కుప్పల్లోకి నీరు చేరింది. కుప్పలపై ప్లాస్టిక్ కవర్స్ కప్పినా వరద కుప్పల్లోకి చేరింది. ధాన్యం కొనుగోళ్లు ఆలస్యమవడంతోనే సెంటర్ల వద్ద ఉన్న వడ్లు తడిసిపోయాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు సరైన ఏర్పాట్లు చేయయకపోవడంతో అకాల వర్షానికి వరి ధాన్యం తడిసి ముద్దయిందని ఆరోపిస్తున్నారు. లారీల కొరత కారణంగా తూకం వేసిన బస్తాలను రైస్ మిల్లులకు చేర్చకుండా కేంద్రాల్లోనే ఉంచడంతో అవి తడిసిపోయాయి. ఈదురు గాలులకు జన్నారం మండలంలో మండలంలోని తపాలపూర్ లో పలువురి ఇండ్ల రేకులు లేచిపోయాయి. విద్యుత్ స్తంభాలు విరిగిపోయి కరెంట్ సరఫరలో అంతరాయం ఏర్పాడింది. సిర్పూర్ టీ లోని సీడం రుకుంబాయి అనే మహిళ ఇంట్లోకి వరద చేసి వస్తువులు తడిసిపోయాయి. దహెగాం మండలంలో గాలివానకు కల్లాల్లోని వడ్లకుప్పలపై కప్పిన కవర్లు కొట్టుకుపోయి వడ్లు తడిసిపోయాయి. వనపర్తి జిల్లాలో రైతులు అరిగోస పడుతున్నారు. దాదాపు 15 రోజులుగా సెంటర్లకు తీసుకొచ్చిన వడ్లను కాంటా చేయకపోవడంతో రైతులు ఆందోళనకు దిగుతున్నారు. ప్రధానంగా లారీల ఏజెన్సీలు సరిపడా వాహనాలను సమకూర్చకపోవడం, హమాలీల సమస్య తీవ్రంగా ఉండటంతో కొనుగోళ్లు ఆలస్యమవుతున్నాయి. దాదాపు 15 రోజులుగా జిల్లాలోని గోపాల్‌పేట, రేవల్లి, పాన్‌గల్, వీపనగండ్ల, మదనాపురం మండలాల్లోని కొన్ని సెంటర్ల వద్ద కొనుగోళ్లు లేట్?అవుతున్నాయి. వడ్ల లోడ్?తో వెళ్తున్న లారీలు రోజులు తరబడి తిరిగి రాకపోవడంతో సెంటర్ల నిర్వాహకులు కాంటాలు వేయడం లేదు. నాలుగు రోజులుగా ఆయా సెంటర్ల పరిధిలో రైతులు వడ్లను కొనుగోలు చేయాలని ధర్నాలకు దిగారు. విషయం తెలుసుకున్న అడిషనల్ కలెక్టర్ ఆయా ప్రాంతాల్లోని సెంటర్లను పరిశీలించారు. కొనుగోళ్ల అంశంపై ఇటీవల మంత్రి జూపల్లి కృష్ణారావుఅధికారులతో సమీక్ష నిర్వహించారు. వడ్ల కొనుగోళ్లు ఆలస్యంపై సమీక్షలో ఆరా తీశారు. సెంటర్ల వద్దకు లారీలు ఎందుకు టైంకు రావడం లేదని ప్రశ్నించారు. వెంటనే లారీల ఏజెన్సీలతో మాట్లాడాలని, కలెక్టరేట్?కు లారీలను తీసుకొచ్చి ప్రదర్శించాలని ఆదేశాలు జారీ చేశారు.

## కరోనాపై ముందస్తు జాగ్రత్తలు

### మార్గదర్శకాలు విడుదల చేసని ఆరోగ్యశాఖ

**విజయవాడ,మే22( వెలుతురు):**
కరోనా మారోమారు విజృంభిస్తున్న వేళ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మార్గదర్శకాలను విడుదల చేసింది. కరోనా నివారణకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి అంటూ వైద్య ఆరోగ్యశాఖ సూచించింది. ప్రార్ధన సమావేశాలు, సామాజిక సమావేశాలు పార్టీలు, ఇతర కార్యక్రమాల వంటివి వాయిదా వేసుకోవాలని వైద్య ఆరోగ్య శాఖ కోరింది. రైల్వే స్టేషన్లు , బస్టాండ్లు విమానాశ్రయాలు వంటి వాటిలో కోవిడ్ నిబంధనలు పాటించాలని సూచించింది. ఎక్కువ జనాభా ఉన్న ప్రదేశాల్లో మాస్కులు తప్పనిసరిగా వాడాలని తెలిపింది. జ్వరం లేదా చలి, దగ్గు, అలసట, గొంతునొప్పి, రుచి లేదా వాసన కోల్పోవడం, తలనొప్పి, కండరాలు లేదా శరీర నొప్పులు, ముక్కు కావడం లేదా ముక్కుదిబ్బడ, వికారం, వాంతులు, విరోచనాలు ఉంటే దగ్గరలోని ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని సూచించింది. ఆరోగ్యశాఖ అన్ని పరీక్ష సౌకర్యాలతో కూడిన 24 గంటలు పని చేసే ల్యాబ్‌లలో మాస్క్ లు, పీపీఈ కిట్ త్రిబుల్ లేయర్ మాస్కులను తగిన పరిణామంలో ఉంచుకోవాలని అధికారులకు ఏపీ వైద్య ఆరోగ్యశాఖ ఆదేశాలు జారీచేసింది.

## విద్యారంగ సమస్యల పరిష్కారంతోపాటు, విద్యార్థుల భవిష్యత్తు కోసం ఏబీవీపీ పని చేయడం అభినందనీయం

**ఆదిలాబాద్ వెలుతురు మే 22:**

విద్యారంగ సమస్యల పరిష్కారంతోపాటు, విద్యార్థుల భవిష్యత్తు కోసం ఏబీవీపీ పని చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే పాయల్ శంకర్ పేర్కొన్నారు. ఏబీవీపీ ఆధ్వర్యంలో ఆదిలాబాద్ లోని శిశు మందిర్ లో నిర్వహించిన టిటిసి ఉచిత శిక్షణ తరగతులు ముగింపు కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. ముందుగా సరస్వతి దేవి, స్వామి వివేకానంద చిత్రపటాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉచిత కోచింగ్ సహకరించిన ఉపాధ్యాయులను ఈ సందర్భంగా సన్మానించారు. అత్యధిక సభ్యత్వం నమోదు కలిగిన విద్యార్థి సంఘం ఏబీవీపీ అన్నారు. ఉచిత శిక్షణను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.... కార్యక్రమంలో ఎబివిపి నాయకులు రాష్ట్ర కార్యదర్శి రాంబాబు గారు కుమార్ రవి కిరణ్. అక్షయ్ అఖిల్ తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్రంలో రైల్వే అభివృద్ధికి సహకరించండి

చేతుల మీదుగా "వీడియో కాన్ఫరెన్సింగ్ మాధ్యమం" ద్వారా ప్రారంభమైన కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమృత్ పథకం ద్వారా తెలంగాణలోని మూడు రైల్వే స్టేషన్లను ఎంపిక చేసి ఈ రోజు వరంగల్ రైల్వే స్టేషన్ ను దేశంలోని 103 రైల్వే స్టేషన్ల తో పాటు వర్చువల్ గా ప్రారంభిస్తున్న ప్రధాన మంత్రి మోదీకి అభినందనలు తెలియజేస్తున్నారు. ప్రపంచంలోని ముఖ్య నగరాలకు ధీటుగా హైదరాబాద్ మహానగరం అభివృద్ధి చెందుతుంది. వరంగల్ జిల్లాను కూడా అలా అభివృద్ధి చేయాలన్నదే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఇటు సౌత్ సెంట్రల్ రైల్వేకి, అటు నార్త్ సెంట్రల్ రైల్వేకి మధ్యగా ఉన్న కాజీపేట రైల్వే స్టేషన్ ను డివిజన్ గా ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. రూ. 24,500 కోట్ల వ్యయంతో 76 కిలోమీటర్ల పరిధిలో రెండో విడత హైదరాబాద్ మెట్రో నిర్మాణ పనులను చేపట్టేందుకు వీలైనంత త్వరగా అనుమతులతో పాటు నిధులను విడుదల చేయాలని కోరారు. రీజనల్ రింగ్ రోడ్ కు సమాంతరంగా రైల్వేలైన్ మంజూరు చేయాలని కోరారు. వికారాబాద్ – కృష్ణా మధ్య రైల్వేలైన్, కల్వకుర్తి – మాచర్ల రైలు మార్గాన్ని మంజూరు చేయాలని డోర్నకల్ – మిర్యాలగూడ (పాపటపల్లి-జాన్ పహాడ్),డోర్నకల్ – గద్వాల ప్రతిపాదిత రైలు మార్గాలను పునఃపరిశీలించాలని కోరారు.

## తెలంగాణలో వేగంగా అభివృద్ధి పనులు

చేయబోతున్నారని తెలిపారు. దేశంలో 1,300 రైల్వేస్టేషన్లను అభివృద్ధి చేయాలని కేంద్రం నిర్ణయించిందన్నారు. ప్రమాదాలు జరగకుండా కవచ్ టెక్నాలజీని తీసుకొచ్చినట్లు తెలిపారు.'తెలంగాణలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి. రూ.80 వేల కోట్ల పనులకు సంబంధించి ప్రణాళికలు చేస్తున్నాం. దసరా రోజు కొమురవెల్లి రైల్వేస్టేషన్‌ను ప్రారంభిస్తాం. ఎంఎంటీఎస్ రెండో ఫేజ్‌ను ప్రధాని మోదీ ప్రారంభించారు. యాదగిరిగుట్టకు కూడా ఎంఎంటీఎస్ పనులు ప్రారంభిస్తాం' అని కిషన్‌రెడ్డి తెలిపారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందని కిషన్ రెడ్డి తెలిపారు. కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీకి ప్రధాని నరేంద్రమోడీ శంకుస్థాపన చేస్తే, మాజీ సిఎం కెసిఆర్ కనీసం రాలేదని విమర్శించారు. విప్లవాత్మకమైన అభివృద్ధి పనులు చేసి చూపిస్తామని అన్నారు. ఇప్పటికే చర్లపల్లి రైల్వేస్టేషన్ ను ప్రారంభించుకున్నామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అప్రోచ్ రోడ్ కు భూసేకరణ పూర్తి చేయాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం ఎంత వేగంగా సహకరిస్తే, అంతకంటే వేగంగా కేంద్రం నిధులు మంజూరు చేస్తుందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. అమృత్ భారత్' పథకంలో భాగంగా దేశవ్యాప్తంగా ఆధునికీకరించిన 103 రైల్వే స్టేషన్లను భారత ప్రధాని నరేంద్ర మోదీ వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ఈ జాబితాలో బేగంపేట, కరీంనగర్, వరంగల్ స్టేషన్లు, ఆంధ్రప్రదేశ్‌కి చెందిన సూళ్లూరు పేట స్టేషన్‌లు ఉన్నాయి. బేగంపేట రైల్వే స్టేషన్‌లో నిర్వహించిన ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హాజరయ్యారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఇతర ప్రముఖులు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, చిన్నప్పటి నుంచి చూస్తున్న బేగంపేట స్టేషన్ ఇప్పుడు అంతర్జాతీయ విమానాశ్రయాన్ని తలపించేలా మారిందని ఆనందం వ్యక్తం చేశారు. అలాగే, భవిష్యత్‌లో మరిన్ని రైల్వే స్టేషన్ల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంతో కలిసికట్టుగా పనిచేస్తుందని హామీ ఇచ్చారు. గట్కేసర్ నుండి యాదాద్రి వరకు భక్తుల కోసం ఎంఎంటీఎస్ సర్వీస్‌ను మంజూరు చేసిన కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. నల్గొండ రైల్వే మార్గాన్ని వేగంగా అభివృద్ధి చేయాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కోరినట్లు చెప్పారు. ఘట్ కేసర్ ? యాదాద్రి మార్గాన్ని ఆరు నెలల్లో పూర్తిచేయాలన్న దిశగా ప్రయత్నిస్తున్నామని, దీనిపై సీఎం తో చర్చించి త్వరిత క్లియరెన్స్‌కి సహకరిస్తానని తెలిపారు.

## వరల్డ్ క్లాస్ విధానాలతో తెలంగాణ జూ పార్కులు నడపాలి

ప్రపంచ స్థాయి విధానాలను అవలంభించి రాష్ట్రంలోని జూ పార్కులను నడపాలని తెలంగాణ రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. రాష్ట్రంలోని జూ పార్కుల్లో జంతువుల పరిరక్షణకి ప్రత్యేక చర్యలు అవసరమని ఆమె అభిప్రాయపడ్డారు. తెలంగాణలోని అన్ని జూ పార్కులతో పాటు, అర్బన్ ఫారెస్ట్ పార్కులను మెరుగైర సౌకర్యాలతో తీర్చిదిద్దాలని మంత్రి సురేఖ చెప్పారు. జూలలో మెరుగైన సౌకర్యాలు కల్పిస్తే... సందర్శకులు పెద్ద సంఖ్యలో వస్తారని అన్నారు. గురువారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం కాన్ఫరెన్స్ హాలులో మంత్రి కొండా సురేఖ నేతృత్వంలో జూస్ అండ్ పార్క్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ (జపాట్) 14వ గవర్నింగ్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అటవీశాఖ ముఖ్య కార్యదర్శి అహ్మద్ నదీమ్, పిసిసిఎఫ్ డాక్టర్ సువర్ణ (హెచ్ఓఎఫ్ఎఫ్), చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్ ఏలుసింగ్ మేరు, సిసిఎఫ్ లు ప్రియాంక వర్గీస్, రామలింగం, డైరక్టర్ జూ పార్క్స్ సునీల్ ఎస్. హేరామత్, పలువురు డిఎఫ్ఓలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ, సందర్శకుల అభిరుచుల మేరకు, పర్యావరణానికి ఏమాత్రం ఇబ్బంది కలగకుండా, అటవీశాఖకు ఆదాయం సమకూరే విధంగా పకడ్బందీ ప్రణాళికలతో జూస్ అండ్ పార్క్స్ అథారిటీ ఆఫ్ ఇండియా పనిచేయాలని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా జూ పార్కుల్లో అవలంబిస్తున్న విధానాలను అమలు చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలోని నెహ్రూ జూ పార్క్, కాకతీయ జూ పార్క్, పిల్లలమర్రి మినీ జూపార్క్, లోయర్ మానేరు డీర్ పార్క్, కిన్నెరసాని డీర్ పార్క్ జంతు సంరక్షణ చర్యలు, కేబీఆర్, మృగవని, మహావీర్ హరిణ వసన్థలి, ఇతర అర్బన్ ఫారెస్ట్ పార్కుల్లో సందర్శకుల సంఖ్య పెరిగినట్టు అధికారులు మంత్రికి వివరించారు. అయితే, సందర్శకులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూడాలని చెప్పారు. అదనపు సౌకర్యాలపై దృష్టి సారించాలని, అందుకు సంబంధించిన అంశాలపై మంత్రి, శాఖ ఉన్నతాధికారులకు పలు సూచనలు చేశారు. కాగా, గత ఏడాది జూ పార్కుల తాలుకూ నిర్వహణ బడ్జెట్ అనుమతులను మంత్రి నుంచి అధికారులు తీసుకున్నారు.

# డిమాండ్ ఉన్న పంటలనే పండించాలి

**అమరావతి,మే22( వెలుతురు):**

ఏ పొలలో ఏ పంటలు సాగు చేయాలో రైతులకు ముందే చెప్పాలని అధికారులకు ఏపీ సీఎం చంద్రబాబు సూచించారు. ఈ విషయంలో వారిని చైతన్యం చేయాలన్నారు. పంటలు, గిట్టుబాటు ధరలపై ఏర్పాటు చేసిన కేబినెట్ సబ్ కమిటీతో ఆయన సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బర్లీ పొగాకు మెట్రిక్ టన్నుకు రూ.12,000, కోకో కేజీకి రూ. 500 ధర చెల్లిస్తున్నట్లు తెలిపారు. పొగాకు, కోకో పంటలను కంపెనీలే కొనుగోళ్లు చేసేలా చూడాలని అధికారులను ఆదేశించారు. మద్దతు ధర కన్నా తగ్గితే రైతులను నేరుగా ఆదుకోవాలన్నారు. రైతులు నష్టపోకుండా ఈ ఏడాది హెచ్డీ బర్లీ పొగాకు రకానికి క్రాప్ హాలీడే ప్రకటిస్తున్నట్లు సీఎం వెల్లడించారు. ప్యూర్ జ్యూస్‌లపై జీఎస్టీ తగ్గింపునకు కృషి చేస్తానని సీఎం తెలిపారు. తితిదే ప్రసాదంగా మ్యాంగో జ్యూస్ ఇవ్వాలని భావిస్తున్నట్లు చెప్పారు. ఇందుకు అనుగుణంగా తిరుమలకు మామిడి పళ్ల ఎగుమతులను ఇవ్వాలని సూచించారు. వరిసాగు, ఆయా పంటల సాగు ప్రణాళికలపై వ్యవసాయశాఖ అధికారులు దృష్టి పెట్టాలని నారా చంద్రబాబు నాయుడు సూచించారు. పంటలు, గిట్టుబాటు ధరలపై కేబినెట్ సబ్ కమిటీతో సీఎం చంద్రబాబు చర్చించారు. ఈ మేరకు అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లు ఎలా ఉన్నాయో... ఏ పంటలు సాగుచేయాలో రైతులకు ముందే చెప్పాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. డిమాండ్ ఉన్న పంటలను మాత్రమే సాగయ్యేలా చూసి... రైతులు నష్టపోకుండా చూడాలని కోరారు. ప్యూర్ జ్యూస్‌లపై జీఎస్టీ తగ్గింపునకు కృషి, మిడ్ డే మీల్స్, టీటీడీ ప్రసాదంగా మ్యాంగో జ్యూస్ ఇస్తున్నట్లు సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. సమావేశం అనంతరం సిఎం చంద్రబాబు ఢిల్లీ వెళ్లారు. రైతాంగ సమస్యలపై కేంద్ర మంత్రులతో సీఎం చంద్రబాబు చర్చించనున్నారు.

# పాకిస్థాన్‌ను మోకాళ్లపై కూర్చోబెట్టాం

(మొదటి పేజీ తరువాయి..)

మతం ఆధారంగా వేరు చేసి.. మహిళల నుదిటిపై ఉన్న సిందూరాన్ని తుడిచేశారని.. దానికి ప్రతీకారంగానే మన దళాలు వాళ్లను మట్టిలో పాతిపెట్టేశారన్నారు. 140 కోట్ల మంది భారతీయుల హృదయాలను గాయపరిచారు.. అందుకే వాళ్లను ముక్కలు.. ముక్కలు చేశామని వెల్లడించారు. కేవలం 22 నిమిషాల్లోనే ఉగ్రవాదుల శిబిరాలు నాశనం అయినట్లు చెప్పారు. త్రివిధ దళాల దెబ్బకు పాకిస్థాన్ వెనక్కి తగ్గిందని తెలిపారు. ఇక అణు బాంబుల భయానికి భారతదేశం వెనుకాడదని మరోసారి మోడీ స్పష్టం చేశారు. 'సిందూరం భగ్గుమంటే దాని ఫలితం ఎలా ఉంటుందో అందరూ చూశారు. ఏప్రిల్ 22న ఉగ్రదాడికి ప్రతిగా 22 నిమిషాల్లో ఉగ్రస్థావరాలను ధ్వంసం చేశాం. ఉగ్రమూకలను మట్టిలో కలిపేశాం. నా సిరల్లో రక్తం కాదు సిందూరం ప్రవహిస్తోంది. పాక్‌లోని రహీమ్ యార్ ఖాన్ ఎయిర్‌బేస్ ఐసీయూలో ఉంది. అణబెదిరింపులకు భారత్ ఇక ఏమాత్రం భయపడదు. పాక్‌తో ఎలాంటి వాణిజ్యం, చర్చలు ఉండవు. చర్చల మాట అంటూ వస్తే.. అది పాక్ ఆక్రమిత కశ్మీర్ గురించే. ఉగ్రదాడి జరిగితే.. పాక్ ఆర్మీ, ఆర్థికవ్యవస్థ భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని మనం స్పష్టంచేశాం. మన దేశానికి న్యాయంగా చెందాల్సిన నీరు ఇక పాక్‌కు ప్రవహించదు. భారత ప్రజల జోలికివస్తే.. గట్టి గుణపాఠం తప్పదు' అని గట్టి హెచ్చరికలు చేశారు. భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చేందుకు మౌలిక సదుపాయాల కల్పన కోసం భారీ కృషి జరుగుతోంది. ఈ దిశగా గత 11 ఏళ్లుగా అవిశ్రాంతంగా పనిచేశాం. భారత రైలు నెట్‌వర్క్ ఆధునికీకరిస్తున్నాం. వేగం, పురోగతికి వందే భారత్, అమృత్ భారత్, నమో భారత్ రైళ్లు ప్రతీకలు అంటూ కేంద్ర ప్రభుత్వం చేపడుతోన్న అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రస్తావించారు. అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద పునర్నిర్మించిన దేశ్‌నోక్ స్టేషన్‌ను ప్రారంభించారు. అలాగే బికనేర్–ముంబయి ఎక్స్‌ప్రెస్ రైలుకు జెండా ఊపారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటించారు. అలాగే దేశ్‌నోక్‌లోని కర్ణిమాత ఆలయంలో పూజలు చేశారు. ఇక అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా 18 రాష్ట్రాల్లో అత్యాధునికంగా తీర్చిదిద్దిన 103 అమృత్ భారత్ స్టేషన్లను రాజస్థాన్ నుంచి వర్చువల్‌గా మోడీ ప్రారంభించారు. కొత్త స్టేషన్లను జాతికి అంకితమిచ్చారు. ఇందులో తెలంగాణలోని బేగంపేట, కరీంనగర్, వరంగల్ రైల్వేస్టేషన్లు ఉన్నాయి. ఏపీలోని సూళ్లూరుపేట అమృత్ భారత్ స్టేషన్‌ను కూడా ప్రారంభించారు.యూపీలో 19, గుజరాత్‌లో 18, మహారాష్ట్రలో 15, రాజస్థాన్‌లో 8 అమృత్ భారత్ స్టేషన్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్, కేంద్ర మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్, రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ పాల్గొన్నారు. అంతకుముందు బికనీర్‌లోని కర్ణిమాత ఆలయాన్ని ఆయన సందర్శించారు. అమ్మవారికి ప్రధాని మోదీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మ వారి తీర్థ ప్రసాదాలను ఆలయ పూజారులు.. ప్రధాని మోదీకి అందజేశారు. అనంతరం బికనీర్ ఎయిర్ బేస్‌ను మోదీ సందర్శించారు. మరోవైపు బికనీర్ సమీపంలో పాలనా గ్రామంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రధాని మోదీ పాల్గొన్నారు. ఆపరేషన్ సిందూర్ అనంతరం తొలిసారిగా ప్రధాని మోదీ రాజస్థాన్‌లో పర్యటించారు. పహల్గాం ఉగ్రదాడి జరిగిన సరిగ్గా నెల రోజులకు ప్రధాని మోదీ రాజస్థాన్‌లోని బికనీర్ ఎయిర్ బేస్‌ను సందర్శించడం గమనార్హం.

## బిజెపి చేస్తున్న అభివృద్ధి కళ్లకు కనబడుతోంది

**కరీంగనర్,మే22( వెలుతురు):**

గతంలో బీఆర్ఎస్ సహా కొన్ని పార్టీల నాయకులు రైల్వే అభివృద్ధిపై కేవలం లేఖలు రాసి బాధ్యతను దులుపుకున్నారని, కానీ అలా కాకుండా తాము అభివృద్ధికి కట్టుబడి పనిచేశామని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. ఇప్పుడు అభివృద్ధి కనిపిస్తున్న తరవాత కూడా ఇదంతా తమ వల్లే జరిగిందని ప్రచారం చేసుకుంటున్నారని మండిపడ్డారు. మాటలకే పరిమితమవ్వకుండా వాస్తవిక ఫలితాలు చూపాలన్నది ప్రధాన విషయం. బుల్లెట్ దిగిందా? లేదా? అనేది ప్రజలే తేల్చాలని బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు.అమృత్ భారత్ పథకం కింద ఆధునీకరించిన కరీంనగర్ రైల్వే స్టేషన్ ప్రారంభ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గతంలో ఎవరి పాలనలో అభివృద్ధి జరిగిందో కరీంనగర్ స్టేషన్ మార్పే నిదర్శనమన్నారు. అలాగే, జమ్మికుంట రైల్వే స్టేషన్‌ను కూడా అమృత్ భారత్ పథకంలో చేర్చేందుకు ప్రణాళికలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. 61 కిలోమీటర్ల మేర ఈ లైన్ నిర్మాణానికి సర్వే పూర్తయ్యిందని, డిటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ కూడా సిద్ధమైందని చెప్పారు. దీని కోసం రూ.1480 కోట్ల వ్యయం అంచనా వేసినట్టు వివరించారు. త్వరలో కేంద్రం దీనిపై నిర్ణయం తీసుకుంటుందన్నారు. కరీంనగర్ నుంచి తిరుపతికి నిత్య రైలు నడిపేందుకు తనతో పాటు మంత్రి పొన్నం ప్రభాకర్ కూడా లేఖలు రాశారని చెప్పారు. అయితే, రద్దీ , సాంకేతిక కారణాల వల్ల అది సాధ్యపడ లేదని, ప్రస్తుతం వారానికి రెండుసార్లు నడుస్తున్న ఈ రైలును నాలుగు సార్లు నడిపేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. దేశవ్యాప్తంగా రూ.25 వేల కోట్ల వ్యయంతో 1350 రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేస్తున్నామని, వాటిలో భాగంగా రూ.2 వేల కోట్లతో ఆధునీకరించిన 103 స్టేషన్లను ప్రధాని నరేంద్రమోదీ వర్చువల్‌గా ప్రారంభించారని అన్నారు. కరీంనగర్ స్టేషన్ కూడా వాటిలో ఒకటి. రూ.27 కోట్ల వ్యయంతో జరిగిన ఆధునీకరణ పనుల తరువాత కరీంనగర్ రైల్వే స్టేషన్ రూపురేఖలు పూర్తిగా మారిపోయాయని తెలిపారు. ఎయిర్‌పోర్టు స్థాయిలో సదుపాయాలు కలిగిన ఈ స్టేషన్‌లో లిఫ్టులు, ఎస్కలేటర్లు, ఏసీ/నాన్‌ఏసీ వెయిటింగ్ హాల్స్, ఫుడ్ కోర్టులు, టాయిలెట్లు, సోలార్ ఎ÷–లాంట్ వంటి అనేక సదుపాయాలు ఏర్పాటు చేశామని చెప్పారు. ప్రజలు సెల్ఫీలు తీసుకునే స్థాయికి ఇది చేరిందని ఆయన తెలిపారు. గత 11 ఏళ్లలో రాష్ట్రంలో 20కి పైగా ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టామని, మొత్తం 2,298 కిలోమీటర్ల పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ఒక్క తెలంగాణకే రూ.42,119 కోట్ల విలువైన పనులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మాత్రమే రూ.5,337 కోట్ల బ్జడెట్ కేటాయించామన్నారు. జమ్మికుంట రైల్వే స్టేషన్‌ను త్వరలో అమృత్ భారత్ పథకంలో చేర్చుతామని, ఉప్పల్ ఆర్వోబీ నిర్మాణంలో కూడా ఒక లైన్‌ను త్వరలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. హసన్‌పర్తి–కరీంనగర్ నూతన రైల్వే మార్గానికి సంబంధించిన అన్ని చర్యలు వేగంగా పూర్తవుతాయని తెలిపారు.

## బిఆర్ఎస్ ఫ్యామిలీలో భగ్గుమన్న విభేదాలు

కేసీఆర్ తీరుపట్ల ఎమ్మెల్సీ కవిత ధిక్కార స్వరం వినిపించారు. పార్టీ తీరుపై నేరుగా కేసీఆర్‌కే ప్రశ్నలు సంధించారు. తన సందేహాలను వ్యక్తం చేస్తూ గురువారం నాడు కేసీఆర్‌కు సంచలన లేఖ రాశారు. ఈ లేఖలో బీజేపీతో బీఆర్ఎస్ దోస్తీ వ్యవహారాన్ని పరోక్షంగా ప్రస్తావించారు. ఇంకా ఈ లేఖలో ఆమె కేసీఆర్‌కు ఎలాంటి ప్రశ్నలు సంధించారనే వివరాలను చూస్తే, పార్టీ తీరుపట్ల ఆమె అసమనంగా ఉన్నట్లు తెలుస్తోంది. బిజెపితో అంటకాగేలా వ్యవహారాలు ఉన్నాయని ఆమె భావిస్తున్నారు. అందుకే బీఆర్ఎస్ నిర్ణయాలు, వ్యవహారాల పై సూటిగా ప్రశ్నలు సంధిస్తూ పార్టీ అధినేత కేసీఆర్‌కు ఎమ్మెల్సీ కవిత లేఖ రాశారు. పార్టీ లీడర్స్‌కి యాక్సెస్ ఇవ్వడం లేదంటూ కవిత తన లేఖలో ఆరోపించారు. మై డియర్ డాడీ అంటూ కేసీఆర్‌కు లేఖ రాసిన కవిత.. బీజేపీతో బీఆర్ఎస్ వ్యవహరిస్తున్న తీరుపై తన సందేహాలను వ్యక్తం చేశారు. బీజేపీతో పొత్తు అంశంపై సిల్వర్ జూబ్లీ సభలో కూడా క్లారిటీ ఇవ్వలేదన్నారు. బీజేపీ మీద రెండు నిమిషాలే మాట్లాడారని.. ఆ పార్టీపై ఇంకా బలంగా మాట్లాడాల్సిందని కవిత అభిప్రాయపడ్డారు. బీజేపీతో బీఆర్ఎస్ పొత్తు పెట్టుకుంటారేమో అనే చర్చ మొదలైందన్నారు. తాను సఫర్ అయ్యాను కదా.. బహుశా అందుకని కావొచ్చు అని కవిత తన లేఖలో పేర్కొన్నారు. బీజేపీని ఇంకొంచెం టార్గెట్ చేయాల్సిందని కవిత తన అభిప్రాయాన్ని వ్యక్త పరిచారు. కాంగ్రెస్‌పై గ్రాస్‌రూట్స్‌లో నమ్మకం పోయిందన్న కవిత.. బీజేపీ ఆల్టర్‌నేటివ్ అనే ఆలోచనను మన కేడర్ చెబుతోందన్నారు. 'ఎమ్మెల్సీ ఎన్నికల్లో మనం పోటీ చేయకుండా.. బీజేపీకి హెల్ప్ చేశామనే మెసేజ్ కాంగ్రెస్ బలంగా తీసుకెళ్లింది. కేసీఆర్ యాక్సెస్ దొరకడం లేదని, సెలెక్టివ్ యాక్సెస్ అని జడ్పీటీసీ, జడ్పీ చైర్మన్లు, ఎమ్మెల్యే స్థాయి నేతలు బాధపడుతున్నారు. అందరికి అందుబాటులో ఉండేలా ప్రయత్నించండి అంటూ కూడా సూచనలు చేశారు. వరంగల్ సభలో ఉద్యమ నేతలకు సరైన ప్రాధాన్యం దక్కలేదు. 2001 నుంచి మీతో ఉన్నవారికి మాట్లాడే అవకాశం ఇస్తే బావుండేది. పాత ఇన్‌చార్జ్‌లకే బాధ్యతలు ఇవ్వడం కూడా కేడర్‌కు నచ్చలేదు. స్థానిక ఎన్నికల్లో పోటీ చేయాలనుకుంటున్నవారికి.. నేరుగా పార్టీ ఆఫీసు నుంచే బీ ఫామ్స్ ఇవ్వాలి. వరంగల్ సభలో ఉర్దూలో మాట్లాడలేదు, వక్ఫ్ బిల్లుపై మాట్లాడలేదు. ఎస్సీ వర్గీకరణ, బీసీలకు 42 శాతం అంశాన్ని విస్మరించారు.' అని కవిత తన లేఖలో సంచలన అంశాలను ప్రస్తావించారు. వాస్తవానికి కవిత అమెరికాకు వెళ్లడానికి ముందే కేసీఆర్‌కు లేఖ రాసినట్లు కాంగ్రెస్ నేత సామ రామ్ మోహన్ రెడ్డి ఆరోపించారు. ప్రెస్‌మీట్ పెట్టి మరీ ఈ అంశాన్ని హైలెట్ చేశారు. ఇప్పుడు ఆ లేఖ వ్యవహారం నిజమని తేలింది. లేఖలో పేర్కొన్న అంశాలను పరిశీలిస్తే సామ చెప్పినట్లుగా కేసీఆర్ ఫ్యామిలీలో ఏదో నడుస్తోందనే అనుమానం మరింత బలపడుతోంది. అంతా కెటిఆర్ పెత్తనం సాగుతోందని, కాంగ్రెస్ ఆరోపిస్తోంది. ఇకపోతే ఫ్యామిలీలో కెసిఆర్‌ను పక్కన పెట్టారని, కెటిఆర్ అంతా తానై కెసిఆర్‌ను కూడా పట్టించుకోవడం లేదన్న పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్ వాదనలకు కూడా బలం చేకూరింది.

# కాళేశ్వరంను బాంబులు పెట్టి పేల్చారేమో

(మొదటి పేజీ తరువాయి..)

పగుళ్లు వస్తే ఏదో అయినట్లు చేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ మరోమారు మండిపడ్డారు.ఈ కాంగ్రెస్, బీజేపీ దొంగలే మేడిగడ్డ దగ్గర బాంబు పెట్టి పేల్చేశారని నా అనుమానం అంటూ అసహనం వ్యక్తం చేశారు. పాలమూరులాగే కాళేశ్వరంలోనూ నిజం తెలుస్తుంది. చిల్లిగవ్వ పుట్టడం లేదంటూనే అందాల పోటీలు పెడుతున్నారు. రాష్ట్రం దివాళా తీసిందంటూనే దుబారా ఖర్చులు చేస్తున్నరు. వరంగల్ మహాసభ విజయవంతం కాగానే నోటీసుల డ్రామా మొదలుపెట్టారని మండిపడ్డారు. కాళేశ్వరం ఒక ఇంజినీరింగ్ మార్వెల్ అని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తానంటూ.. బీఆర్ఎస్ హయాంలో కట్టిన అద్భుత కట్టడాలను అందగత్తెలకు చూపించారు. లక్షన్నర కోట్లు అప్పు చేసి రాష్ట్రంలో చేసిన అభివృద్ధి ఎక్కడ అని ప్రశ్నించారు. అందాల పోటీలు రేవంత్ రెడ్డికి, భట్టి విక్రమార్కకు మధ్య జరుగుతున్నట్టు ఉన్నాయి. మిస్ వరల్డ్ బ్యానర్ల మీద రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క, జూపల్లి కృష్ణారావు ఫొటోలు చూశా.. వారిలో ఎవరు మిస్ వరల్డ్ పోటీదారులో అర్థం కాలేదంటూ ఎద్దేవా చేశారు. చార్మినార్ అగ్నిప్రమాదంపై రేవంత్ రెడ్డికి రివ్యూచేసే సమయం లేదా? అని ప్రశ్నించారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో నిర్మల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..కష్టంలో ఉన్న తల్లిలాంటి పార్టీని నమ్ముకొని ఉండే వారే నిజమైన కార్యకర్తలని కేటీఆర్ అన్నారు. అవకాశవాదులే సిగ్గులేకుండా పార్టీ మారుతారని విమర్శించారు. పార్టీ నుంచి పారిపోయిన వారి పేర్లు తీసుకొని వారిని పెద్దోళ్లను చేయొద్దన్నారు. పార్టీ కోసం కొట్లాడేవారికే అధిక ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. కాంగ్రెస్ కార్యకర్తలే రేవంత్ పాలనపై మండిపడుతున్నారని, ఇదేం పాలన అంటూ ఆ పార్టీ నాయకులే నిలదీస్తున్నారన్నారు. 'రాష్ట్రంలో కమీషన్ల పాలన కొనసాగుతున్నది. కమీషన్ల పనిలో కాంగ్రెస్ నేతలు బిజీగా ఉన్నారు. 30 శాతం కమీషన్ లేనిదే ఫైళ్లు కదులుతలేవు. తమ ప్రభుత్వంలో ఫైల్‌లు కదలాలి అంటే మంత్రుల చెయ్యి తడపాల్సిందేనని కొండా సురేఖ చెప్పారు. మా ప్రభుత్వంలో మంత్రులు 30 శాతం కమిషన్ తీసుకుంటున్నారు ఇంకొక కాంగ్రెస్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి చెప్పారు. ఈ కమిషన్ల నుంచి దృష్టి మరల్చేందుకే కాళేశ్వరం కమిషన్ అంటూ విమర్శలు గుప్పించారు. రెండు లక్షల రుణమాఫీ ఎంతమందికి చేశారు?. రూ.50 వేల కోట్ల రుణమాఫీ చేస్తామని చెప్పి.. రూ.12 వేల కోట్ల రుణమాఫీ మాత్రమే చేశారు. రుణమాఫీ ఇచ్చింది పావు వంతే. రాష్ట్రంలో 500 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. రైతులను పట్టించుకునే పరిస్థితి రాష్ట్రంలో లేదు. బీఆర్ఎస్ హయాంలో ఎన్నో అభివృద్ధి పనులు చేశాం. ప్లలెలు, పట్టణాలు అభివృద్ధి పథంలో దూసుకుపోయాయి. బీఆర్ఎస్ హయాంలో రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరికి లబ్ది జరిగింది. కుర్చీని కాపాడుకోవడానికి రేవంత్ రెడ్డి ఢిల్లీకి మూటలు మోస్తున్నారు. రైతుల ఖాతాల్లో రైతు బంధు పైసలు పడ్తలేవు.. కానీ ఢిల్లీలో రాహుల్ గాంధీ ఖాతాలో మాత్రం నెల నెలా టకీ టకీమని పడుతున్నాయ్. కాంగ్రెస్, బీజేపీ ఇద్దరూ దొంగలే.. ఇద్దరినీ నమ్మొద్దు. అప్రమత్తంగా ఉండి.. ఇద్దరినీ ఎండగట్టాలి. తెలంగాణకు గుండె ధైర్యమైన గులాబీ జెండాను మల్లొక్కసారి మనమే ఎగురవేయాలి. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ తగిన బుద్ధి చెప్పాలి. ఎవరికి టికెట్ వచ్చినా ప్రతీ కార్యకర్త తనకే అవకాశం వచ్చినట్టుగా కొట్లాడాలి. మళ్లీ నిర్మల్ జిల్లాలో గులాబీ జెండా ఎగిరేవరకు పోరాడుదామని కేటీఆర్ అన్నారు.

## స్కామ్‌లకు పరాకాష్టగా అమరావతి

మాట్లాడుతూ.. అమరావతి పనుల కోసం 2018 లోనూ టెండర్లు పిలిచారు. నాడు ఖరారైన టెండర్ల విలువ రూ.41, 107 కోట్లు. దాదాపు 6 వేల కోట్లు పనులు చేశారు. మిగిలిన రూ. 35 వేల కోట్లతో పనులు చేయాల్సి ఉంది. కానీ, అప్పుడు ఖరారైన టెండర్లను ఇప్పుడు రద్దు చేశారు. మిగిలిన ఆ పనుల అంచనాలు అమాంతం పెంచేశారు. ఇప్పటికే కట్టిన అసెంబ్లీ, సచివాలయం, హైకోర్టు కాకుండా మళ్లీ కడతారట. అంటే అన్నీ గంగపాలు చేసినట్లే!. అమరాతి కోసం చంద్రబాబు అప్పల మీద అప్పులు చేస్తున్నారని మండిపడ్డారు. అక్రమాలకు అడ్డు కాకూడదని.. మా హయంలో తెచ్చిన జ్యూడీషియల్ ప్రివ్యూ తీసేశారు. రివర్స్ టెండరింగ్‌నూ రద్దు చేశారు. మొబలైజేషన్ అడ్వాన్స్‌లు లేవు. కానీ, స్కాంల కోసమే మొబలైజేషన్ అడ్వాన్స్‌లు తెచ్చారు. అడ్వాన్స్‌ల పేరిట 10 శాతం ఇచ్చి 8 శాతం తీసుకుంటున్నారు. 2018 ఐకానిక్ టవర్‌ల పేరిట టెండర్లకు పిలిచారు. మిగిలిన పనులను ఇప్పుడు నిర్మాణ వ్యయం 4,468 కోట్లు. 2018తో పోలిస్తే దాదాపు రూ.2,417 కోట్లు (105 శాతం) పైగా పెంచారు. చదరపు అడుగుకు రూ.8, 931. అంటే ఏమైనా బంగారంతో కడుతున్నారా? అని జగన్ ప్రశ్నించారు. అయ్యా చంద్రబాబూ.. సొంత లాభాలు, బినామీ ఆస్తులను పెంచుకునే పని పక్కన పెడితే.. ఇంతేసి అప్పులు చేయాల్సి ఉండదు కదా' అని వైఎస్ జగన్ సూచించారు. అభివృద్ధి మంత్రం తన చేతిలో ఉందని ఎన్నికల ముందు చంద్రబాబు చేసిన హామీలను గుర్తు చేసారు. మరింత సంక్షేమం చేస్తామని చెప్పారు. కానీ, 12 నెలలు పూర్తయ్యినా ఎలాంటి సంక్షేమ పథకాలు అమలు కాలేదు అన్నారు. ఇక రాష్ట్ర వృద్ధి రేటు కేవలం 3.08 శాతమేనని, మరోవైపు, దేశ స్థాయిలో గ్రాస్ టాక్స్ రెవెన్యూ వృద్ధి రేటు 13.76 శాతం ఉందని అన్నారు. ఏపీ ఆదాయం మాత్రం చంద్రబాబు, ఆయన మంత్రుల జేబుల్లోకి వెళ్తోంది అని జగన్ అన్నారు. ఈ ఏడాది మాత్రమే రూ.81,597 కోట్ల అప్పులు చేశారు. గత ఐదేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం రూ.3,32,671 కోట్ల అప్పులు తీసుకుంది. ఇందులో సగం అప్పులు ఒక్క ఏడాదిలోనే చేసి పెట్టారు. రాష్ట్ర ఖజానాను ప్రైవేట్ వ్యక్తులకు తాకట్టు పెట్టడమంటే ఇదే కావచ్చని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే యాక్సిస్ ఎనర్జీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ తో రూ.11 వేల కోట్ల స్కాం జరిగిందని అన్నారు. మేము 2021లో సెకి సంస్థతో 2.49 రూపాయల ధరకు ఒప్పందం చేసాం. కానీ



ఇప్పుడు అదే ఒప్పందాన్ని 2.11 రూపాయల ధరకు కుదిర్చారు. 25 ఏళ్ల కాలంలో ప్రజాధనంగా రూ.11 వేల కోట్లు ఆ సంస్థకు మళ్లిస్తున్నారన్నారు. ఒప్పందంపై తప్పు ఎక్కడుందో చూపిస్తే మాకే చెప్పండి. రామేశ్వర్ ప్రసాద్ గుప్తా అనే వ్యక్తి 2023లో సంస్థకు చైర్మన్ అయ్యారు. కానీ మీడియా వాళ్లు అసత్య ఆరోపణలు చేస్తూ మాపై దూషణలు చేస్తున్నారని మండిపడ్డారు. వాస్తవాలు నిరూపణలతో చెబుతున్నాం. కానీ ఎల్లో మీడియా అబద్దాలతో మోసం చేస్తోంది. లోకేష్ స్నేహితుడికి 99 పైసలకు భూములు కట్టబెట్టారు. ఈ వ్యవహారాలు చూస్తుంటే ప్రజలను మోసం చేయడమే లక్ష్యంగా ఉన్నట్టు తెలుస్తోందని జగన్ తెలిపారు.అమరావతి ఓ సెల్ఫ్ ఫైనాన్స్ సిటీ అని చెప్పిన చంద్రబాబు.. ఇప్పుడు ఆకాశాన్ని అంటేలా అప్పులు చేస్తున్నారు. 'అయ్యా చంద్రబాబూ.. సొంత లాభాలు, బినామీ ఆస్తులను పెంచుకునే పని పక్కన పెడితే.. ఇంతేసి అప్పులు చేయాల్సి ఉండదు కదా' వైఎస్ జగన్ సూచించారు.రాష్ట్రంలో జరుగుతున్న పాలనా పరిస్థితులు, అవినీతి ఆరోపణల నేపథ్యంలో జగన్ కౌంటర్లు హాట్ టాపిక్ గా మారాయి.

వెలుతురు

# సీఎం పర్యటన ఏర్పాట్లు పూర్తి

- సీఎం కు ఘనంగా స్వాగతం పలుకుదాం
- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ





**సంగారెడ్డి జిల్లా వెలుతురు మే 22:**
ఈనెల 23 న సీఎం పర్యటన ఏర్పాట్లు పూర్తి అయినట్లు మంత్రి దామోదర్ రాజనర్సింహ వెల్లడించారు. జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షట్కార్ , జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, శాసనసభ్యులు సంజీవరెడ్డి తో కలిసి ముఖ్యమంత్రి పాల్గొనే భారీ బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించారు. హెలిపాడ్ ను,సీఎం చేతుల మీదుగా ప్రారంభించే బసవేశ్వర విగ్రహం, నిమ్జ్ రోడ్, కేంద్రీయ విద్యాలయ భవనం, సభ స్థలంను మంత్రి దామోదర్ రాజనర్సింహ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... హెలిప్యాడ్ పనులు, ప్రజా వేదిక సభ వేదిక, వి ఐ పి గ్యాలరీ, మీడియా గ్యాలరీ ,వాహనాల పార్కింగ్ పనులు, రూట్ల వారీగా ఏర్పాటు చేసిన పార్కింగ్ ప్రణాళిక వివరాలు, గ్రీనరీ, స్టేజి ఏర్పాట్లు, స్టేజి అలంకరణ, పరిశుభ్రత, మిషన్ భగీరథ త్రాగునీరు, టాయిలెట్స్ అన్ని పనులు పూర్తి అయ్యాయన్నారు. సభకు హాజరయ్యే ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట ఎస్పీ పంకజ్ పరితోష్, అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, ఆర్డీవోలు,జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులుపాల్గొన్నారు.

# కరీంనగర్ నుండి తిరుపతి వెళ్ళే వీక్లీ ఎక్స్ ప్రెస్ రైలును ప్రతిరోజు నడిచేలా మార్చాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కి వినతిపత్రం సమర్పించిన మంత్రి పొన్నం ప్రభాకర్



**కరీంనగర్ వెలుతురు మే 22:**
అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా పునరాభివృద్ధిన చెందిన కరీంనగర్ రైల్వే స్టేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమం. వర్చువల్ గా ప్రారంభించింత ప్రధాని నరేంద్ర మోదీ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్, కేంద్ర మంత్రి బండి సంజయ్, ఎమ్మెల్సీలు అంజిరెడ్డి , మల్కా కొమురయ్య కరీంనగర్ నుండి తిరుపతి వెళ్ళే వీక్లీ ఎక్స్ ప్రెస్ రైలును ప్రతిరోజు నడిచేలా మార్చాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కి వినతిపత్రం సమర్పించిన మంత్రి పొన్నం ప్రభాకర్ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా దేశంలో 103 స్టేషన్ లలో తెలంగాణ నుండి కరీంనగర్ , వరంగల్ ,బేగంపేట రైల్వే స్టేషన్ లను పునరాభివృద్ధి చేసి ప్రారంభం చేసుకున్నందుకు అభినందనలు పార్లమెంట్ సభ్యుడిగా ఉన్నప్పుడు రైల్వే శాఖ మంత్రిగా మమతా బెనర్జీ ఉన్నప్పుడు ఈ స్టేషన్ ను మార్పు చేయడం జరిగింది మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రయాణికుల సౌకర్యం కొరకు అధునాతన సౌకర్యాలతో పునరాభివృద్ధి చేసుకొని ప్రారంభం చేసుకుంటున్నాం 1267,1268 కరీంనగర్ నుండి తిరుపతి ,తిరుపతి నుండి కరీంనగర్ వెళ్ళే రైలు వారానికి రెండు రోజులు నడుస్తుంది దానిని ప్రతిరోజూ లేదా వారానికి నాలుగు రోజులు నడిచేలా చేయాలని కేంద్ర మంత్రి బండి సంజయ్, రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ గారిని కోరాం తిరుపతి రైలుకు ప్రయాణికుల రద్దీ బాగుంది దానిని నిత్యం వెళ్లేలా చేస్తే చాలా బాగా ఉపయోగపడుతుంది రైల్వే స్టేషన్ లో ఫార్టిలైజర్ లోడింగ్, అన్ లోడింగ్ హమాలీ సమస్యలను తొలగించాం కరీంనగర్ నుండి ముంబై ,షిర్డీ లకు రైలు ప్రారంభిస్తే అందరికీ ఉపయోగపడుతుంది.

# ప్రకృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనదే

వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కోటప్పకొండ పుణ్యక్షేత్రం బయోడైవర్సిటీ పుస్తకాన్ని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, పుస్తక రచయిత డా. ఓ అ నాయక్. ఆవిష్కరించారు. అనంతరం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. తన 8 ఎకరాల పొలంలో దున్నడం మానేసి, అక్కడ సహజంగా పెరిగే మొక్కలు పెంచుతున్నట్లు తెలిపారు. మన ఇంట్లో మనం ఏం చేయగలం అనేది ఆలోచించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఒక చట్టం పెడితే ఎంత బలంగా పని చేస్తుందో చూడాలన్నారు. ఒక చిన్న మొక్కను నాటడం గొప్ప పని అయితే వనజీవి రామయ్య తన జీవితంతో ఏకంగా లక్షల మొక్కలు నాటినట్లు తెలిపారు. సహజంగా ఏర్పడిన మడ అడవులు సముద్రం దగ్గర ఉంటూ మనలని రక్షిస్తాయన్నారు.అయితే, ఇటీవల మడ అడవులను కూడా నాశనం చేస్తున్నారని వ్యాఖ్యానించారు. తాను చిన్నపుడు స్కూలులో చూసిన చెట్టును కొట్టేసిన ఘటన తనకు మొక్కలు పెంచే ఆలోచన తెచ్చిందని పవన్ కళ్యాణ్ అన్నారు. చదువుకున్న మన విజ్ఞానం అహంకారాన్ని ఇచ్చిందని, ప్రకృతి పట్ల నిర్లక్ష్యం పెంచిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. జీవ వైవిధ్యం పెంచడం మనందరి బాధ్యత అని.. ఒక పార్టీనో, ఒక వ్యక్తినో మనం నిందించలేమని పేర్కొన్నారు. మన అవసరాలకు ముందుగానే పది చెట్లు నాటి ఉంచాలన్నారు.మన పూర్వీకులు చెట్లను, నదులను పూజించేవాళ్ళని గుర్తుచేశారు. సనాతనధర్మం ఒక మతోన్మాదం కాదని అన్నారు. జంతుజాలం మన అన్నదమ్ములని, మనం మన రూట్స్ తెలుసుకోవాలని ప్రవర్తించాలని అన్నారు. చిన్న మార్పు చాలా పెద్ద మార్పులకు దారి తీస్తుందని, ప్రకృతిపై మనిషి చేసే యుద్ధం ఎలా ఉందో తెలుసన్నారు. తూర్పు కనుమలలో శేషాచలం, నల్లమల, పాపికొండలు మనకు ఇంకా ఉన్నాయని, అయితే, నియంత్రణ లేకుండా అడవులను నాశనం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రతీ జిల్లాలో ఒక బయో డైవర్సిటీ పార్క్ ని ఏర్పాటు చేస్తామన్నారు. పర్యావరణ విద్యా కేంద్రాలుగా బయోడైవర్సిటీ పార్క్ ఉంటుందని తెలిపారు. ప్రతీ గ్రామంలోనూ ఒక ప్లవనం ఉండాలని, వందల ఎకరాలు ఇచ్చేస్తున్నాం కానీ బయోడైవర్సిటీకి కేటాయించడం లేదని వ్యాఖ్యానించారు. మంగళగిరి చూస్తే చాలా బాగుంటుందని, నర్సరీలు పెంచేటప్పుడు అటవీశాఖ మార్గదర్శకాలు పాటించాలని సూచించారు. కడియం నర్సరీలు కోనాకార్పస్ అమ్మకాలు ఆపడం గురించి ఆలోచించాలన్నారు. పక్షులు కూడా ఉండలేని మొక్కలను ఎలా అమ్ముతారని పవన్ కళ్యాణ్ ప్రశ్నించారు.

# భూ విస్తీర్ణం, లావాదేవీలు బట్టి సర్వేయర్ల నియామకం

- ప్రతి మండలానికి 6 నుంచి 8 మంది
- నక్షా లేని గ్రామాల్లో గ్రామసభలు పూర్తి
- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



హైదరాబాద్ వెలుతురు మే 22: తెలంగాణ రాష్ట్రంలో భూసమస్యలకు శాశ్వత పరిష్కారం లక్ష్యంగా లైసెన్స్‌డ్ సర్వేయర్ల నియామకం చేపడుతున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. తొలివిడతలో ఐదువేల మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లను తీసుకోబోతున్నామని తెలిపారు.నక్షా లేని గ్రామాలు, లైసెన్స్‌డ్ సర్వేయర్ల శిక్షణపై గురువారం నాడు మంత్రిగారు అధికారులతో సమీక్షించారు. వీరికి ఈనెల 26వ తేదీ నుంచి ఆయా జిల్లా కేంద్రాల్లోనే శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తామని మంత్రి గారు తెలిపారు. రెండు నెలల పాటు వీరికి శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. దరఖాస్తుదారులు సోమవారం రోజు ఆయా జిల్లా సర్వే అధికారులను సంప్రదించాలని సూచించారు. శిక్షణ పూర్తైన వెంటనే ఆయా మండలాల్లో భూవిస్తీర్ణం , భూ లావాదేవీలను బట్టి ఆరు నుంచి ఎనిమిది మంది సర్వేయర్లను నియమిస్తామని తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రతిగ్రామంలో మండలంలో రెవెన్యూ డివిజన్‌లో పట్టణ ప్రాంతాల్లో భూములకు సంబంధించిన అనేక పంచాయితీలను ఈ సర్వేయర్ల ద్వారా శాశ్వత భూ పరిష్కారం చూపుతామని ఆశాభావం వ్యక్తం చేశారు. రిజిస్ట్రేషన్ సమయంలో ఎమ్మార్వో, సబ్ రిజిస్ట్రార్ దగ్గర భూములకు సంబంధించిన డాక్యుమెంట్లతోపాటు సర్వే పత్రాన్ని కూడా జత పరచాలని భూభారతి చట్టంలో పేర్కొనడం జరిగింది. ఇందుకు అనుగుణంగానే సర్వే విభాగాన్ని పూర్తి స్థాయిలో బలోపేతం చేస్తున్నామని తెలిపారు.

**నెలరోజుల్లో సర్వే ప్రక్రియ పూర్తి**

రాష్ట్రంలో నిజాం కాలం నుంచి సర్వే జరగని ,ఇప్పటివరకు సర్వే రికార్డులు లేని 413 నక్షా గ్రామాలలో రీసర్వే చేపడుతున్నామని ఇందులో భాగంగా ప్రయోగాత్మకంగా మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్ మండలం సలార్ నగర్ , జగిత్యాల్ జిల్లా భీర్పూర్ మండలం కొమ్మనాపల్లి ( కొత్తది) గ్రామం, ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం ములుగుమడ , ములుగు జిల్లా వెంకటాపురం మండలం నూగురు, సంగారెడ్డి జిల్లా వట్పల్లి మండలం షాహిద్ నగర్ గ్రామాలను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఐదు గ్రామాల్లో ముందుగా గ్రామసభలు నిర్వహించి సర్వేకు సంబంధించిన అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించడం జరిగింది. నెలరోజుల్లో ఈ సర్వే ప్రక్రియ పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి నిర్ణయాలు తీసుకున్నా ఏ సంస్కరణలు చేపట్టినా ప్రజాకోణంలో ఆలోచించి తీసుకుంటుందని ప్రభుత్వ ఆలోచనకు అనుగుణంగా క్షేత్రస్థాయిలో అధికారులు పనిచేయాలని మంత్రి పొంగులేటి సూచించారు.

# మంత్రి కొండా సురేఖ గారిని మర్యాదపూర్వకంగా కలిసిన బొటానికల్ సర్వే ఆఫ్ ఇండియా డెక్కన్ రీజినల్ సెంటర్ సైంటిస్టులు డాక్టర్ ఎల్ రాసింగం బృందం

**హైదరాబాద్ వెలుతురు మే 22:**
బొటానికల్ సర్వే ఆఫ్ ఇండియా, డెక్కన్ రీజినల్ సెంటర్ సైంటిస్టులు డాక్టర్ ఎల్ రాసింగం బృందం... గురువారం రోజున రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ గారిని తెలంగాణ సెక్రటేరియటులో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ గారితో కన్వజర్వేషన్ ఆఫ్ ప్లాంట్స్ అనే అంశంపై సైంటిస్టులు సుదీర్ఘంగా మంతనాలు జరిపారు. బొటానికల్ సర్వే ఆఫ్ ఇండియా , డెక్కన్ రీజినల్ సెంటర్ ఆఫీసు ఏర్పాటుకి స్థలం ఇవ్వాలని సైంటిస్టులు మంత్రిని అడగగా... మంత్రి సానుకూలంగా స్పందించారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి నిర్ణయం తీసుకుంటామని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. కాగా, మంత్రి సానుకూల స్పందనకి బొటానికల్ సర్వే ఆఫ్ ఇండియా సైంటిస్టులు కృతజ్ఞతలు తెలిపారు. దాంతోపాటు, మంత్రి సురేఖ గారు బొటానికల్ సర్వే ఆఫ్ ఇండియా, డెక్కన్ రీజినల్ సెంటర్ సైంటిస్టులకు కొన్ని సూచనలు ఇవ్వగా, ఆ విభాగ సంబంధిత అంశాలపై సైంటిస్టులు మంత్రి గారికి వివరించారు. తెలంగాణ రీజియన్ లో ఉన్న ఎండమిక్(నిర్దేశిత ప్రదేశంలో మాత్రమే లభ్యమయ్యే మొక్కలు) ప్లాంట్స్, ఎండెంజర్డ్(సమీప భవిష్యత్తులో అంతరించే మొక్కలు) ప్లాంట్స్ స్పెసీస్ సంబంధించి మంత్రి సురేఖ, సైంటిస్టులను తగిన వివరాలతో ఒక నివేదిక అందజేయాలని కోరారు. తెలంగాణలో కన్వజర్వేషన్ ఆఫ్ ప్లాంట్స్ కోసం ప్రత్యేకంగా కృషి చేయాలని సైంటిస్టులకు సూచించారు.




# సరస్వతి పుష్కరాల్లో 8వ రోజు భక్తుల రద్దీ కొనసాగుతోంది

**జయశంకర్ భూపాల్ పల్లి జిల్లా వెలుతురు 22:**
సరస్వతి నదీ పుష్కర మహోత్సవాల్లో భాగంగా గురువారం 8వ రోజు ఘనంగా కొనసాగుతోంది. తెల్లవారుజాము నుంచే భక్తులు పెద్ద ఎత్తున మన రాష్ట్రం నుండే కాక ఇతర రాష్ట్రాల నుండి పెద్ద ఎత్తున తరలి వచ్చి పుష్కర స్నానాలు ఆచరిస్తున్నారు. పుణ్యస్నానాలు, ప్రత్యేక పూజలు, హారతులతో ఘాట్‌ల పరిసరాలు భక్తిశ్రద్ధలతో మార్మోగుతున్నాయి. భక్తులు అమ్మవారి దర్శనార్థం బారీ క్యూలైన్లలో నిలబడి భక్తిని చాటుకుంటున్నారు. పుష్కర స్నానానికి భద్రతా దళాలు, పోలీసు సిబ్బంది, వైద్య సిబ్బంది సహా వాలంటీర్లు సమర్థంగా సేవలందిస్తున్నారు. భక్తుల రద్దీ మరింత పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో, అధికారులు అదనపు ఏర్పాట్లు చేపట్టారు. ట్రాఫిక్ నియంత్రణ, నీటి సరఫరా, వైద్య సహాయ కేంద్రాలు, విస్తృతంగా అందుబాటులో తెచ్చారు. పుష్కరాల ముగింపుకు ఇంకా 4 రోజులు సమయం ఉన్నందున భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో యంత్రాంగం అన్ని ఏర్పాట్లు లో నిమగ్నమయ్యారు. భక్తులు పుష్కరాల్లో పాల్గొనాలని, సూచించిన మార్గదర్శకాలను పాటించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ విజ్ఞప్తి చేశారు.

# హోరు వానలో హిందుత్వ జోరు....

హిందువులం అంటూ చాటి చెప్పారు. ఫలితంగా కరీంనగర్ వీధులన్నీ జన సంద్రమయ్యాయి. పార్టీలను పక్కనపెట్టి ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఇక ఏక్తా యాత్రలో భాగంగా కళాకారుల ప్రదర్శనలు, కళారూపనల ప్రదర్శనలు, సేవా కార్యక్రమాలు లెక్కే లేదు. కేరళ, తమిళనాడు, కర్నాటక, ఏపీసహా పలు రాష్ట్రాల కళాకారులు అద్భుతమైన ప్రదర్శనలిచ్చారు. ఇక యువకుల జోష్ కు అంతే లేదు. ప్రతి పాటకు ఉప్పెనలా యువ తరంగం చిందులేస్తూ ప్రజల్లో జోష్ నింపారు. వాస్తవానికి జోరు వాన కురుస్తుండటంతో నిర్ణీత సమయం కంటే కాస్త ఆలస్యంగా "హిందూ ఏక్తా యాత్ర" ప్రారంభమైంది. కరీంనగర్ వైశ్యా భవన్ వద్ద ఏక్తా యాత్ర ప్రారంభం కాగానే వర్షం హోరున కురుస్తోంది. అయినప్పటికీ జనం భారీగా తరలివచ్చారు. ఆ జనాన్ని చూసిన బండి సంజయ్ వారందరికీ హ్యాట్సాఫ్ తెలిపారు. తన ఉద్వేగభరిత ప్రసంగంతో వారిలో మరింత జోష్ నింపారు. అదే సమయంలో ఆపరేషన్ సింధూర్ సందర్భంగా భారత సైన్యం ధైర్యసాహసాలను కొనియాడారు. విపక్షాల విమర్శలకూ ఘాటుగా కౌంటర్ ఇస్తూ కాషాయ సైన్యాన్ని ఉత్తేజపరిచారు. సంజయ్ ప్రసంగం అనంతరం హిందూ ఏక్తా యాత్ర వైశ్య భవన్ నుండి రూరల్ పోలీస్ స్టేషన్, టవర్ సర్కిల్, కమాన్ చౌరస్తా, బస్టాండ్, కమిషనర్ ఆఫీస్, రాజీవ్ చౌక్ మీదుగా తిరిగి వైశ్యాభవన్ దిశగా కొనసాగుతోంది. చిన్నారులు, యువకులతోపాటు మహిళలు, వృద్దులు సైతం బారులు తీరారు. చంటి పిల్లలను ఎత్తుకుని తల్లులు సైతం ఇండ్ల ముందు నిలబడి ర్యాలీని తిలకించారు. వారందరికీ అభివాదం చేస్తూ ముదుకు సాగారు. సాయంత్రం పొద్దుపోయే వరకు యాత్ర



కొనసాగుతూనే ఉంది. కాషాయ చీరెలు ధరించిన వందలాది మహిళలు ప్రత్యేక వేషధారణతో డప్పు వాయిద్యాలతో ఆట పాటలతో ర్యాలీకి హాజరైన వారిని అలరించారు. ప్రత్యేక వాహనంపై సీతారామచంద్రులను చేతుల్లో ఎత్తుకుని వెళుతున్న హనుమంతుడి రూపం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. తెలంగాణలోని భిన్న సంస్కృతులతో కూడిన వేషధారణలతో మహిళలు, యువకులు ఆట పాటలతో అలరించారు. ముఖ్యంగా చిన్నారులు, యువకుల ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. యాత్ర పొడవునా డ్యాన్సులు చేస్తూ జోష్ నింపారు. దాదాపు 5 కి.మీల పాటు సాగిన ఈ యాత్రలో ఎక్కడా విసుగు అనే పదానికి తావులేకుండా అడుగడుగునా జనం నీరాజనం పట్టారు. చాలా చోట్ల మహిళలు, యువకులు తమ ఇండ్ల ముందు నిలబడి ర్యాలీ రాక కోసం చంటి పిల్లలను పట్టుకుని ఓపికగా వేచి చూడటం కన్పించింది. తమ వద్దకు ర్యాలీ రాగానే బండి సంజయ్ పై పూల వర్షం కురిపిస్తూ తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

# అమృత్ భారత్ స్టేషన్ పథకం భారతీయ రైల్వేలో సరికొత్త అధ్యాయానికి నాంది

- కేంద్ర ఉక్కు, పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ
- ఆధునికరించిన వరంగల్ రైల్వే స్టేషన్ ప్రారంభోత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల శాఖ సహాయమంత్రి శ్రీనివాస వర్మ
- ప్రధాని మోదీ చేతుల మీదుగా వర్చువల్ గా వరంగల్ తో సహా 103 రైల్వేస్టేషన్ల ప్రారంభం




**వరంగల్, వెలుతురు 22 మే 2025 :**
భారతీయ రైల్వే ప్రయాణ ప్రమాణాలలో అమృత్ భారత్ స్టేషన్ పథకం సరికొత్త అధ్యాయానికి నాంది అని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయమంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ అన్నారు. దేశవ్యాప్తంగా ఆధునికరించిన 103 రైల్వే స్టేషన్లను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గురువారం రాజస్థాన్ లోని బికినీర్ నుండి వర్చువల్ గా ప్రారంభించారు. అందులో భాగంగా వరంగల్ రైల్వే స్టేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయమంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ మాట్లాడుతూ పార్టీలకతీతంగా అభివృద్ధి లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని అన్నారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అమృత్ భారత్ పథకంలో 25.41 కోట్లతో ఆధునికరించిన వరంగల్ రైల్వే స్టేషన్ పునఃప్రారంభించడం, కాకతీయుల కళలు ఉట్టిపడేలా వరంగల్ రైల్వే స్టేషన్ తీర్చిదిద్దడం ఆనందంగా ఉందన్నారు. భారత ప్రధానిగా నరేంద్ర మోడీ బాధ్యత స్వీకరించినప్పటి నుంచి ఇతర దేశాలతో పోటీపడే విధంగా పెద్ద ఎత్తున అమృత్ భారత్ పథకం ద్వారా అంతర్జాతీయ ప్రమాణాలతో రైల్వే శాఖలో సౌకర్యాలు ఏర్పాటు చేయుటకు కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. రాబోయే రోజుల్లో బుల్లెట్ రైలు కూడా తీసుకురావడానికి భారత్ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. భారతదేశంలోని 1300 రైల్వే స్టేషన్ లను లక్ష కోట్లతో అభివృద్ధి చేయాలనే లక్ష్యంగా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 40 రైల్వే స్టేషన్లు అమృత్ భారత్ స్టేషన్ పథకంలో ఉండగా ప్రస్తుతం మూడు రైల్వేస్టేషన్లో ప్రారంభం చేయడం జరిగింది. మిగతా రైల్వే స్టేషన్లను త్వరలో పనులు పూర్తి చేసే ప్రారంభిస్తామన్నారు. కాజీపేట రైల్వే స్టేషన్ ఆధునీకరణలో భాగంగా పాతిక కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ఈ సందర్భంగా ఆయన అన్నారు. కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేశామని, వరంగల్ లో ట్రైబల్ యూనివర్సిటీని ఏర్పాటు చేయడం జరిగిందని,అత్యధిక హంగులతో రానున్న 30 సంవత్సరాలలో రైల్వేలను ఆధునికరించే విధానంలో వృద్ధులకు వికలాంగులకు మెరుగైన వసతులు కల్పిస్తూ టాయిలెట్స్, వెయిటింగ్ రూమ్స్, ఎస్కులేటర్స్ తదితర ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ ఏర్పాటు చేయుటకు అమృత్ భారత్ పథకంలో ప్రధాన ఇవ్వటం జరిగిందన్నారు. అనంతరం అమృత్ భారత్ అంశంపై విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విజేతలకు కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ చేతుల మీదుగా జ్ఞాపికలు ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ,ఎంపీ లు డీకే అరుణ,ఈటల రాజేందర్, కడియం కావ్య, నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, ఎమ్మెల్యే లు కే ఆర్ నాగరాజు, నాయిని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాశ్ రెడ్డి, యశస్విని రెడ్డి, కుడా ఛైర్మెన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి, జిల్లా కలెక్టర్ డా.సత్య శారద, రైల్వే అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ జన్మదిన వేడుకలు..



**కూకట్ పల్లి మే 22 వెలుతురు:** ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. జన్మదినాన్ని పురస్కరించుకొని తన క్యాంపు కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన జన్మదిన వేడుకలకు ముఖ్య అతిధులుగా శేరిలింగంపల్లి శాసనసభ్యులు, పి.ఎ. సి చైర్మన్ అరేకపూడి గాంధీ, కార్పొరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్, నార్నే శ్రీనివాస్ లు హాజరై వెంకటేష్ గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వెంకటేష్ గౌడ్ జన్మదిన సందర్భంగా డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో, కార్పొరేటర్ కార్యాలయం వద్ద, చర్చ్ లలో, దేవాలయాలలో పలు చోట్ల జన్మదిన వేడుకలు వైభవంగా నిర్వహించారు. కాలనీ వాసుల ఆహ్వానం మేరకు డివిజన్ పరిధిలోని పలు కాలనీ లకు కార్పొరేటర్ స్వయంగా వెళ్లి వారి ఆశీర్వాదాలు పొందారు. పలువురు తీసుకొచ్చిన కేకులను కట్ చేయించి ఆయనకు తినిపించారు. శాలువాలు, బొకేలు, జ్ఞాపికలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎన్టీఆర్ నగర్ షిరిడి సాయి బాబా దేవాలయంలో అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించి భక్తులకు అన్న ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో రఘునాథ్ రెడ్డి, యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, మాదాపూర్ శ్రీనివాస్, నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు తదితరులు పాల్గొన్నారు.



## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఆవిష్కరణ...



**కూకట్ పల్లి మే 22 వెలుతురు:** అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మ బండ ప్రధాన రహదారిలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఆవిష్కరణ సందర్భంగా శేరిలింగంపల్లి శాసనసభ్యులు, పి.ఎ. సి చైర్మన్ అరేకపూడి గాంధీ, తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘం అధ్యక్షులు పల్లె లక్ష్మణ్ గౌడ్, కార్పొరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్, నార్నే శ్రీనివాస్ లతో కలిసి కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై , సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో శేరిలింగంపల్లి గౌడ సంఘం అధ్యక్షులు లక్ష్మీనారాయణ గౌడ్, యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, పాండు గౌడ్, పోశెట్టిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## లైన్స్ క్లబ్ అధ్యక్షులుగా సాయి సంగమేశ్వర్



**వెలుతురు నారాయణఖేడ్ మే 22 :** నారాయణఖేడ్ పట్టణంలో లయన్స్ క్లబ్ ఆఫ్ ఖేడ్ 2025-26 లయనిస్టిక్ సంవత్సరానికి గాను నూతన జోన్ చైర్మన్ గా బి. రాజ్ కుమార్, అధ్యక్షులుగా బావుగి సాయి సంగమేశ్వర్, కార్యదర్శిగా బల్లెపు మల్లేష్, కోశాధికారిగా పోతన్నోల నరసింహారెడ్డి ఎన్నికయ్యారు. వీరి పదవి కాలం జూలై 1 నుండి ప్రారంభం కానుంది. కాగా స్థానిక శాసనసభ్యులు, లైన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మరియు సీనియర్ లైన్స్ క్లబ్ బాధ్యులు నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎన్నికైన కమిటీ సభ్యులకు నియామక పత్రాలు అందించిన బీజేపీ మండల అధ్యక్షులు



**వెలుతురు న్యూస్, చౌటుప్పల్ మే 22 :** భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మండలం కమిటీ విస్తరణలో భాగంగా కమిటీ లో ఎన్నికైన సభ్యులకు గురువారం రోజు నియామక పత్రాలను మండల అధ్యక్షులు కైరంకొండ అశోక్ అందజేయడం జరిగింది. అందులో మండల ఉపాధ్యక్షులుగా నాటి మల్లేశం, ఉదరి దివ్య, పర్నె శ్రీనివాస్ రెడ్డి, పులిగిల్ల శ్రీనివాస్ చారి, మండల ప్రధాన కార్యదర్శిగా పబ్బతి శేఖర్ గౌడ్, వ్యాస అశోక్ రెడ్డి, కార్యదర్శులుగా బర్మా నాగరాణి, పగిళ్ల లింగారెడ్డి, చింతల ఎల్లేష్ యాదవ్, సభ్యులుగా వనం సత్యనారాయణ, తోకల మహేందర్ రెడ్డి లకు నియామక పత్రాలు అందజేసారు. ఈ కార్యక్రమంలో మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షం గౌడ్, గుజ్జుల సురేందర్ రెడ్డి, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, చినుకని మల్లేష్ యాదవ్, మున్సిపల్ ప్రెసిడెంట్ కడారి కల్పన, ఉబ్బు బుచ్చయ్య, కట్టకృష్ణ, దుర్గయ్యా, కడారి అయిలయ్య, అల్మాసిపేట గౌతం, పబ్బు వంశీ గౌడ్, ఉప్పగుల నాగరాజు, ఉదరిప్రసాద్, మొర నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సమగ్ర వికాసానికి ఉపాధ్యాయులు కృషి చేయాలి.

- ఎం ఈ ఓ గవ్వ జ్యోతి



**రామన్నపేట వెలుతురు న్యూస్ మే 22**

విద్యారుల సమగ్ర వికాసానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని రామన్నపేట మండల విద్యాధికారి గవ్వ జ్యోతి అన్నారు.రామన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 20 నుంచి 24 వరకు జరుగుతున్న ఎఫ్.ఎల్.ఎన్ -కెపాసిటీ బిల్డింగ్ పై 5 రోజుల వృత్యంతర శిక్షణ కార్యక్రమంలో భాగంగా 3వ రోజు ఉపాధ్యాయులతో ఇంటరాక్టయ్యి తగు సూచనలిచ్చారు. ప్రాథమిక స్థాయిలోని,ఉపాధ్యాయులైన మీరే దేశ నిర్మాతలని అందువల్ల ప్రాథమిక స్థాయి మిద్యార్థులు ఉత్తమ పౌరులుగా ఎదగడంలో ఉపాధ్యాయుల పాత్ర గణనీయమైనదిగా ఉండాలని, ఆ దిశగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఇప్పుడు జరుగుతున్న వృత్యంతర శిక్షణ కార్యక్రమంలో మౌలిక భాషా గణిత సామర్థ్యాల సాధనే లక్ష్యంగా జరుగుతుందని బోధనా నైపుణ్యాలను,మెరుగుపర్చడానికి, విద్యార్థుల అభ్యసనాన్ని పెంపొందించడానికి శిక్షణ ఉపయోగపడుతుందని తెలిపారు.శిక్షణ ఉద్దేశాన్ని నెరవేర్చే విధంగా ఉపాధ్యాయులు తమ పాఠశాలల్లో మంచి వాతావరణాన్ని పెంపొందించి పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగేలా కృషి చేయాలని శూచించారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ ఉయ్యాల బిక్షమయ్య, ఎస్ ఏ రహీం, పాల్వంచ హరికిషన్, సిలివేరు అనిల్ కుమార్, బి. రాములు, కోటేశ్వర్, వి. కృష్ణ, పి. శ్రీనివాసరావు ఉపాధ్యాయులు,పాల్గొన్నారు.

## నీర్నెముల గ్రామాన్ని సందర్శించిన డి.ఎల్.పి.ఓ ప్రతాప్ నాయక్



**రామన్నపేట వెలుతురు న్యూస్ మే 22**

మండలం నీర్నెముల గ్రామం లో మంచినీటి ట్యాంకులకు మెట్లు లేక ఇబ్బంది పడుతున్నారని, తేదీ 24-4-2025 రోజున జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేసిన నేపథ్యంలో, అట్టి విషయమై గ్రామంలో పర్యటించి విచారణ కొరకు డి.ఎల్.పీ.వో ప్రతాప్ నాయక్ గురువారం రోజున నీర్నెముల గ్రామంలో పర్యటించి, గ్రామ ప్రజలతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే గ్రామంలో ఉన్న మరి కొన్ని సమస్యలకు ప్రభుత్వం నుండి నిధులు వస్తే తప్ప పరిష్కారం చేయలేమని తెలిపారు. తక్షణమే మంచినీటి ట్యాంకులకు మెట్లు నిర్మించే విధంగా జిల్లా కలెక్టర్ కి నివేదిక సమర్పిస్తానని ప్రజలందరికీ హామీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు ప్రజలు మాట్లాడుతూ, దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న సమస్యలను పరిష్కరించని యెడల గ్రామంలో నిరాహార దీక్షలు చేసైన సమస్యలను పరిష్కారం కోసం పోరాడుతామని,జిల్లా కలెక్టర్ నిధులనుండైనా తక్షణమే మెట్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ రాపుట్,పంచాయతీ కార్యదర్శి లక్ష్మి, మిషన్ భగీరథ ఏ.ఈ, తాజా మాజీ వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్, మాజీ సర్పంచ్ బోయిని ఆనంద్ గ్రామ ప్రజలు బండ జగన్ మోహన్ రెడ్డి,బోయిని మల్లేష్, నాగటి లక్ష్మణ్ ,నేమనంది లింగయ్య ఆవుల కిష్టయ్య, బెల్లం నరసింహ,రామచంద్రం ఆవుల సత్తయ్య,గంగుల విటల్ రెడ్డి గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# మతం పేరుతో దేశంలో విద్వేషం రెచ్చగొడుతున్న బిజెపి ప్రభుత్వం

- దేశ సార్వాభౌమాత్వాన్ని అమెరికాకు తాకట్టుపెట్టొద్దు
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు బండారు రవి కుమార్




**రామన్నపేట వెలుతురు న్యూస్ మే 22**

భారత దేశాన్ని మత రాజ్యాంగా మార్చి లౌకిక, ప్రజాస్వామిక, రాజ్యాంగ విలువల్ని దెబ్బతీసి దేశాన్ని తిరోగమనం దిశగా తీసుకెళ్లేందుకు బీజేపీ ప్రభుత్వం యత్నిస్తుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బండారు రవి కుమార్ అన్నారు. సిరిపురం సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో పార్టీ క్యాడర్ కు నిర్వహించిన రాజకీయ శిక్షణా తరగతులకు ముఖ్య వక్తగా హాజరయ్యి మాట్లాడుతూ, దేశంలోనే అతిపెద్ద ప్రజాస్వామిక దేశాన్ని మత ప్రేరేపిత రాజ్యాంగా మార్చి భిన్నత్వంలో ఏకత్వాన్ని దెబ్బతీసే కుట్ర చేస్తుందన్నారు. మత రాజ్యాలుగా ఉన్న పాకిస్థాన్ ఏ పరిస్థితిలో ఉందో చూస్తున్నమన్నారు. ఆపరేషన్ సిందూర్ లో భాగంగా శత్రు దేశం పాకిస్థాన్ ఉగ్ర స్థావరాలపై వీరొచితంగా దాడి చేసిన సోఫియా కురేషిని ఉగ్రవాదుల సోదరి అని అభివర్ణించిన మధ్యప్రదేశ్ బిజెపి మంత్రి విజయ్ షాపై ఎందుకు చర్య తీసుకోరు అని ప్రశ్నించారు. ఉగ్రవాదులకు భరత సమాచారన్ని అందించిన జ్యోతి మల్హోత్రా ఎవరి చెల్లెలో బిజెపి ప్రభుత్వం చెప్పాలన్నారు. మతం పేరుతో మనుషుల మధ్య వైషమ్యాలు సృష్టిస్తూ హక్కులకోసం, ప్రజా సమస్యల కోసం పోరాడకుండా చేస్తుందన్నారు.దేశ సార్వభౌమాత్వాన్ని అమెరికా అధ్యక్షుడు ట్రంపు దగ్గర తాకట్టు పెట్టిందనారు. భరతదేశంపై సుంకాలు విదిస్తూ దేశంలో ఆపిల్ వంటి కంపెనీలు పెట్టొద్దని ప్రత్యక్షంగా కుట్ర చేస్తుంటే, పాకిస్థాన్ దేశానికి రుణాలు అందిస్తుంటే అమెరికా దేశానికి మోకరిల్లడం దేశ ఔన్నత్యాన్ని దెబ్బతీయడమే అన్నారు. మోడీ ప్రభుత్వం అవలంబించే మతోన్మాద, ప్రజా వ్యతిరేక చర్యలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు బల్గురి అంజయ్య, శాఖ కార్యదర్శి అంబటి మల్లారెడ్డి, మాజీ ఎంపీటీసీ బడుగు రమేష్, సీనియర్ నాయకులు కందుల మల్లారెడ్డి, కునూరు వెంకటేశం,అంబటి సురేందర్ రెడ్డి,రాపోలు ప్రభాకరు, మిర్యాల భాస్కర్, దోమలపల్లి నర్సింహా,సిల్వేరు సత్తయ్య,గుంజె సైదులు, సిల్వేరు రాజు, మార్త భూపాల్, జెల్ల సత్యనారాయణ, అక్బర్,సంగి శెట్టి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి చదరంగం పోటీలకు ఎంపికైన జీనియస్ చెస్ క్రీడాకారులు

- క్రీడాకారులనుఅభినందించిన మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పాయ్....



**కరీంనగర్ వెలుతురు మే 22:** హైదరాబాదులోని లాల్ బహుదూర్ స్టేడియంలో ఈనెల 23 నుండి 25 వరకు జరగనున్న రాష్ట్రస్థాయి చదరంగ పోటీలకు ఎంపికైన కరీంనగర్ జీనియస్ చెస్ క్రీడాకారులు (బాలుర విభాగం) ఉమాంగ్ సోనీ, దేవేంద్ర సింగ్, శ్రీ వాస్తవ్ , శ్రీహన్ ( బాలికల విభాగం) శ్రీహంసిని, తాన్వి లను గురువారం రోజున కరీంనగర్ మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పేయ్ అభినందించారు. ఈ సందర్భంగా జీనియస్ చెస్ అకాడమీ వ్యవస్థాపకులు కంకటి కనకయ్య మాట్లాడుతూ ఈనెల 11 గోదావరిఖనిలో జరిగిన అండర్ 9 చరంగం పోటీలో జీనియస్ చెస్ అకాడమీ క్రీడాకారులు బాలుర విభాగంలో ఉమాంగ్ సోనీ, దేవేంద్ర సింగ్ శ్రీ వాస్తవ్ , శ్రీహాన్ బాలికల విభాగం మొదటి స్థానం శ్రీ హంసిని రెండవ స్థానం తాన్వి ఎంపికయ్యారని తెలిపారు. రాష్ట్రస్థాయి చదరంగా పోటీలకు ఎంపికైన క్రీడాకారులు ఈనెల 23 నుండి 25 వరకు హైదరాబాదులోని లాల్ బహుదూర్ స్టేడియంలో జరిగే పోటీలలో పాల్గొననున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీనియస్ చెస్ అకాడమీ కోఆర్డినేటర్ సృజన్, డైరెక్టర్ సీనియర్ కోచ్ కంకటి అనుప్ కుమార్ ,అకాడమీ బాధ్యులు అభిరామ్, రేవిక్ ,అరుణ్ ,నితిన్ ప్రభు, చంద్ర ,శ్రీనిజ ,స్వాతి, వరుణ్ క్రీడాకారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జనభేరి బహిరంగ సభను విజయవంతం చేయండి

### రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పాండురంగ యాదవ్

**ఆత్మకూర్ వెలుతురు మే 22:** వనపర్తి జిల్లాలో ఎన్నో ఏళ్లుగా పెండింగ్లో ఉన్న సమస్యల పరిష్కారం... హక్కుల సాధనకై బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ గారి ఆధ్వర్యంలో ఈనెల 28న వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించతలపెట్టిన "జనభేరి" బహిరంగ సభను విజయవంతం చేయాలని బీసీ పొలిటికల్ జెఎసి రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పాండురంగ యాదవ్ విజ్ఞప్తి చేశారు. గురువారం ఆత్మకూరు రోడ్డు భవనాల అతిథి గృహంలో జనభేరి బహిరంగ సభ గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ పొలిటికల్ జెఎసి ఆధ్వర్యంలో నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నామని, జిల్లాలోని అన్ని సమస్యలపై పోరాటం చేస్తున్న ఏకైక నాయకుడు రాచాల యుగంధర్ గౌడ్ అని,ఇటీవల వనపర్తి జిల్లాలో చేపట్టిన మార్నింగ్ వాక్ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందన్నారు. వనపర్తి జిల్లాలోని అన్ని మండలాల్లో నెలకొన్న ప్రధాన సమస్యలు జనభేరి సభలో ప్రస్తావిస్తామన్నారు అదేవిధంగా సమగ్ర కుల గణన చేపట్టి, బీసీ రిజర్వేషన్లు పెంచుతూ అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసి, కేంద్రానికి పంపిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి జనభేరి సభలో కృతజ్ఞతలు తెలుపుతామన్నారు. జనభేరి సభలో ప్రముఖ జానపద కళాకారులు జంగిరెడ్డి మరియు జానులిరి ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావున పార్టీలు, మతాలు, కులాలకతీతంగా ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా హాజరై బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు స్వప్న యాదవ్, మండల అధ్యక్షుడు సురేందర్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి అక్కల మల్లేష్ గౌడ్, తిరుపతయ్య, శ్రీనివాస్, రాజు,నాగన్న శికుమార్, యుగంధర్, తదితరులు పాల్గొన్నారు.



## బొడ్రాయి పండుగ ఉత్సవాలకు ఎమ్మెల్యే వీరేశం కు ఆహ్వానం.



**రామన్నపేట వెలుతురు న్యూస్ మే 22**

మండలంలోని కొత్తగూడెం గ్రామంలో ఈనెల 23,24 తేదీలలో జరిగే తృతీయ బొడ్రాయి పండుగ ఉత్సవాల సందర్భంగా హాజరు కావాల్సిందిగా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంకు ఆహ్వాన పత్రిక అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు తాజా మాజీ సర్పంచ్ చిల్లర కైలాసం, శంబాల వెంకటేశం, ఏనుగు కృష్ణారెడ్డి, దేవిరెడ్డి సత్తిరెడ్డి, చిల్ల వెంకటయ్య, పొట్ట కృష్ణ, బాతుక సైదులు, భీమగాని సురేష్, జవ్వాజి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## తంగడపల్లిలో ఘనంగా హనుమాన్ ర్యాలీ



**వెలుతురు న్యూస్, చౌటుప్పల్ మే 22 :** మున్సిపాలిటీ పరిధి తంగడపల్లి లో హనుమాన్ జయంతి సందర్భంగా శ్రీ హనుమాన్ దేవాలయంలో స్వామివారికి పంచామృత అభిషేకంలో ఆకు పూజ, అష్టోత్తరము హనుమాన్ చాలీసా పారాయణం, వేద పండితుల ఆధ్వర్యంలో భక్తుల సమక్షంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. శ్రీ ఆంజనేయుడు మన అందరిని మన ప్రాంతాన్ని సుభిక్షంగా ఉంచాలని మనసారా శ్రీ ఆంజనేయంని కోరుకుంటూ ఉదయం పూజా కార్యక్రమాలు నిర్వహించుకొని, యువకుల ఆధ్వర్యంలో సాయంత్రం, పెద్ద ఎత్తున ఘనంగా శ్రీ హనుమాన్ ర్యాలీ నిర్వహించగా, ప్రజలు, భక్తులందరూ, తదితరులు పాల్గొనన్నారు .

## జనభేరి బహిరంగ సభను విజయవంతం చేయండి

- బిసి పొలిటికల్ జేఏసీ వనపర్తి జిల్లా అధ్యక్షులు వనం తిరుపతయ్య యాదవ్



**పెబ్బేరు వెలుతురు మే 22:** వనపర్తి జిల్లాలో ఎన్నో ఏళ్లుగా పెండింగ్లో ఉన్న సమస్యల పరిష్కారం... హక్కుల సాధనకై బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ గారి ఆధ్వర్యంలో ఈనెల 28న వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించనున్న "జనభేరి" బహిరంగ సభను విజయవంతం చేయాలని బీసీ పొలిటికల్ జెఎసి జిల్లా అధ్యక్షుడు వనం తిరుపతయ్య యాదవ్ విజ్ఞప్తి చేశారు. గురువారం పెబ్బేర్ మార్కెట్ లో జనభేరి బహిరంగ సభ గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ పొలిటికల్ జెఎసి ఆధ్వర్యంలో నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నామని, జిల్లాలోని అన్ని సమస్యలపై పోరాటం చేస్తున్న ఏకైక నాయకుడు రాచాల యుగంధర్ గౌడ్, అని ఇటీవల వనపర్తి జిల్లాలో చేపట్టిన మార్నింగ్ వాక్ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందన్నారు. వనపర్తి జిల్లాలోని అన్ని మండలాల్లో నెలకొన్న ప్రధాన సమస్యలు జనభేరి సభలో ప్రస్తావిస్తామన్నారు. అదేవిధంగా సమగ్ర కుల గణన చేపట్టి బీసీ రిజర్వేషన్లు పెంచుతూ అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం. చేసి కేంద్రానికి పంపిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి జనభేరి సభలో కృతజ్ఞతలు తెలుపుతామన్నారు. జనభేరి సభలో ప్రముఖ జానపద కళాకారులు జంగిరెడ్డి, మరియు జానులిరి, ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావున పార్టీలు, మతాలు, కులాలకతీతంగా ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా హాజరై బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి, వివి గౌడ్, ఆర్.టి.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాఘవేంద్ర గౌడ్, వనపర్తి టౌన్ అధ్యక్షులు దేవర శివ, ముదిరాజు ఎల్లయ్య, రాజు సాగర్, కృష్ణ, చెలిమిళ్ళ రామన్ గౌడ్, కృష్ణయ్య, మధు గౌడ్, సత్యన, తదితరులు పాల్గొన్నారు.

## 25న ఉచిత కంటి శస్త్ర చికిత్సా శిబిరం

**వెలుతురు, హైదరాబాద్ 22మే :** గ్రేటర్ హైదరాబాద్ వాసులకు ఉచిత కంటి పరీక్షలు, శస్త్ర చికిత్సా శిబిరాన్ని ఈ నెల 25న హబ్సిగూడ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ భవనంలో ఉదయం 9 గంటల నుంచి నిర్వహిస్తున్నట్లు యోగక్షేమం వహామ్యహం ఛారిటీ ట్రస్ట్ సంస్థ వ్యవస్థాపకులు వారణాసి కృష్ణమూర్తి తెలిపారు. గురువారం కాచిగూడలో ఆయన మాట్లాడుతూ...శస్త్ర చికిత్సలు అవసరమైన వారికి మరుసటి రోజు లిబర్టీలోని సాధూరామ్ కంటి ఆసుపత్రిలో నిర్వహించబడుతాయని పేర్కొన్నారు. పేద, మధ్య తరగతి వర్గాల ప్రజలు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాలకు ఫోన్ నెంబర్ : 9346012864 ను సంప్రదించాలని తెలిపారు.

https://epaper.velthuru.com

హైదరాబాద్ వెలుతురు

## శాంతి చర్చలకు సిద్ధం అన్న మావోయిస్టులను ఎన్కౌంటర్ చేయడం బాధాకరం

- బీసీ నేత జాజుల లింగంగౌడ్



**హైదరాబాద్ వెలుతురు మే 22:** ఆదివాసీల హక్కుల రక్షణ కోసం పోరాడుతున్న మవోయిస్టులు శాంతి చర్చలకు సిద్ధమని పలుమార్లు ప్రకటించినప్పటికి, ఆపరేషన్ కగార్ పేరుతో హత్యకాండకు మొగ్గుచూపడాన్ని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఖండించారు. మావోయిస్టుల సమస్యను శాంతి భద్రతల సమస్యగా కాకుండా సామాజిక ఆర్థిక రాజకీయ సమస్యగా పరిగణించి ఇప్పటికైనా మావోయిస్టులతో చర్చించి సమస్యలను పరిష్కరించాలని అన్నారు.

## జాంబవంతుని విగ్రహ ప్రతిష్ట పనులు ప్రారంభించిన ఆది జాంబవసేన నాయకులు బోసుపల్లి ప్రతాప్





**దోర్నాల వెలుతురు మే 22:** జాంబవసేన వ్యవస్థాపాక అధ్యక్షులు దారివేముల శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం రోజున శ్రీశైలం దోర్నాల లో జాంబావ సేన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమం డోర్నలలో త్వరలో నిర్మించ తలపెట్టిన జాంబ విగ్రహా పనులు ప్రారంభించిన తర్వాత ఏర్పాటు చేసిన సమావేశం బోసుపల్లి ప్రతాప్ బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు మాట్లాడుతూ త్వరలో జాంబ విగ్రహా పనులు పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని ఆ మహాయజ్ఞం లో మా వంతు సహాయసహకారాలు ఎల్లపుడు వుంటాయాని వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమం లో ప్రముఖ జాతీయవాది మదన్ గుప్త బిజెపి ఎస్సిమోర్చా రాష్ట్ర కోశాధికారి బచ్చిగళ్ళ రమేష్ బిజెపి జిల్లా ఎస్సిమోర్చా ప్రధాన కార్యదర్శి పారంద మహేష్ తంగిరాల సీతారామ్ రెడ్డి శిల్పి నర్సింహా హరికృష్ణ అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బొడ్రాయి పండగ ఉత్సవాలు



**చండూరు వెలుతురు మే 22:** చండూరు మున్సిపాలిటీలో అంగడిపేట గ్రామం బొడ్రాయి మూడవ వార్షికోత్సవం ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో చండూర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్ గౌడ్ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ తోటి సుజాత వెంకటేష్ యాదవ్ మాజీ సర్పంచ్ నల్లగంటి మల్లేశం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇరికి శంకర్ ఇరికి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు ఘనంగా బొడ్రాయి పండగ ఉత్సవాలు

## పాక్ కాల్పుల విరమణకు సాగిలపడింది

- ఇందులో ట్రంప్ పాత్ర ఏ మాత్రం లేదు
- విదేశీ మీడియాతో జైశంకర్ స్పష్టీకరణ

**న్యూఢిల్లీమే22( వెలుతురు):**

భారత్-పాక్ అణుయుద్ధాన్ని ఆపానని, కాల్పుల విరమణ ఒప్పందం కుదరడానికి తానే కారణమని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పదేపదే ప్రకటించుకోవడాన్ని విదేశాంగ మంత్రి జైశంకర్ తోసిపుచ్చారు. విదేశీ మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. కాల్పుల విరమణపై తమ రెండు దేశాలు నేరుగా చర్చలు జరిపాయన్నారు. 'రెండు దేశాల ప్రతినిధులు హాట్‌లైన్‌లో మాట్లాడుకునేలా మాకు తగిన వ్యవస్థ ఉంది. మే 10న పాక్ ఆర్మీ నుంచి మాకు ఒక సందేశం వచ్చిందని, ఫైరింగ్ ఆపడానికి తాము సిద్ధంగా ఉన్నామని దాని సారాంశం' అని జైశంకర్ స్పష్టంచేశారు. అయితే ఈ పక్రియలో అమెరికా ఎక్కడ ఉందని అన్నారు. అలాగే ఉద్రిక్తతల సమయంలో చోటుచేసుకున్న పరిణామాలను వెల్లడించారు. 'అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ మన ప్రధానితో మాట్లాడారు. ఆ దేశ విదేశాంగ మంత్రి నాకు ఫోన్ చేశారు. వారు పాకిస్థాన్‌తోను మాట్లాడారు. ఒక్క అమెరికానే కాదు మిగతా దేశాలు కూడా మనతో సంప్రదింపులు జరిపాయి. రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు ఉన్నప్పుడు.. ఇతర దేశాల నుంచి కాల్స్ రావడం సహజమే. కాల్పుల విరమణ గురించి భారత్-పాక్ నేరుగా మాట్లాడుకున్నాయి. కాల్పులు ఆగాలంటే పాక్ నేరుగా మాతో మాట్లాడాలని అమెరికాతో సహా అన్ని దేశాలకు స్పష్టంచేశాం' అని మంత్రి క్లారిటీ ఇచ్చారు. పాక్ నేతలు, మరీ ముఖ్యంగా ఆ దేశ ఆర్మీ చీఫ్ అసీమ్ మునీర్ మత ఛాందసవాదంపై జైశంకర్ విమర్శలు చేశారు. 'మతం గురించి అడిగి తెలుసుకున్న తర్వాత కుటుంబసభ్యుల ముందే 26 మందిని దారుణంగా హత్య చేశారు. మతపరమైన విభేదాలు సృష్టించడానికి మతం అనే అంశాన్ని ఉద్దేశపూర్వకంగా ముందుకుతెచ్చారు' అని ఆగ్రహం వ్యక్తంచేశారు. అలాగే ఆపరేషన్ సిందూర్ కొనసాగుతుందని వెల్లడించారు.

# లేఖలు రాసి దులుపుకోవడం కాదు.... బుల్లెట్ దిగిందా? లేదా? చూడండి

- ఎవరి హయాంలో రైల్వే స్టేషన్లు అభివృద్ధి చెందాయో చూడండి
- జమ్మికుంట-రైల్వే స్టేషన్ ను "అమృత్ భారత్"లో చేరుస్తాం
- కరీంనగర్-హసన్ పర్తి నూతన రైల్వే లేన్ నిర్మాణంపై త్వరలో నిర్ణయం
- రూ.1480 కోట్ల వ్యయమవుతుందని డీపీఆర్ సిద్ధమైంది
- కరీంనగర్ తిరుపతి రైలు వారానికి 4సార్లు నడిచేలా చర్యలు తీసుకుంటా
- ఆధునీకరించిన కరీంనగర్ రైల్వే స్టేషన్ ప్రారంభోత్సవంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ హాట్ కామెంట్స్
- కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రి పొన్నం, ఎమ్మెల్సీలు కొమరయ్య, అంజిరెడ్డి
- ప్రధాని మోదీ చేతుల మీదుగా వర్చువల్ గా కరీంనగర్ సహా 103 రైల్వే స్టేషన్ల ప్రారంభం














**కరీంనగర్ వెలుతురు మే 22:** "గతంలో బీఆర్ఎస్ సహా కొంతమంది నాయకులు ప్రతిదానికి లేఖలు రాసి చేతులు దులుపుకున్నరు. ఇప్పుడు ఇంత అభివృద్ధి జరుగుతుంటే ఇదంతా మావల్లే జరిగిందని వాళ్లు ప్రచారం చేసుకుంటున్నరు. మాటలు కాదు... బుల్లెట్ దిగిందా? లేదా? చూడాలి" అంటూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. ఎవరి హయాంలో రైల్వే స్టేషన్లు అభివృద్ధి చెందాయో కరీంనగర్ రైల్వే స్టేషన్ ఆధునీకరణే నిదర్శనమన్నారు. అతి త్వరలోనే జమ్మికుంట రైల్వే స్టేషన్ ను సైతం అమ్రుత్ భారత్ పథకంలో చేర్చి ఆధునీకరిస్తామన్నారు. కరీంనగన్ నుండి హసన్ పర్తి వరకు 61 కి.మీల నూతన రైల్వే లేన్ నిర్మాణంపై సర్వే పూర్తి చేసి డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టు కూడా తయారు చేశామన్నారు. ఈ నూతన లేన్ నిర్మాణానికి రూ.1480 కోట్ల వ్యయం అవుతుందని డీపీఆర్ లో పేర్కొన్నారని, దీనిపై అతి త్వరలోనే కేంద్రం నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. కరీంనగర్ నుండి తిరుపతికి ప్రతిరోజు రైలు నడపాలని తనతోపాటు పొన్నం ప్రభాకర్ సైతం లేఖలు రాశారని, అయితే రద్దీ, సాంకేతిక కారణాల రీత్యా అది సాధ్యపడలేదన్నారు. వారానికి రెండుసార్లు నడుస్తున్న ఈ రైలును వారానికి 4సార్లు నడిచేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గురువారం రోజున దేశవ్యాప్తంగా ఆధునీకరించిన 103 రైల్వే స్టేషన్లను ప్రధానమంత్రి నరేంద్రమోదీ వర్చువల్ గా ప్రారంభించారు. అందులో భాగంగా కరీంనగర్ రైల్వే స్టేషన్ ప్రారంభ కార్యక్రమంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సంజయ్ తోపాటు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీలు మల్క కొమరయ్య, అంజిరెడ్డి, రైల్వే శాఖ ఉన్నతాధికారులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి సంజయ్ చేసిన ప్రసంగంలోని ముఖ్యాంశాలు... దేశవ్యాప్తంగా "అమృత్ భారత్" పథకం కింద ఆధునీకరించిన కరీంనగర్ రైల్వే స్టేషన్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన ప్రముఖులందరికీ నమస్కారం. దేశవ్యాప్తంగా 25 వేల కోట్ల వ్యయంతో 1350 రైల్వే స్టేషన్లను "అమృత్ భారత్" పథకం కింద ఆధునీకరిస్తున్నం... వీటిలో రూ.2 వేల కోట్ల వ్యయంతో ఆధునీకరించిన 103 రైల్వే స్టేషన్లను గురువారం రోజున ప్రధాని మోదీ చేతుల మీదుగా వర్చువల్ గా ప్రారంభించుకోవడం సంతోషం... మీకు తెలుసు... గతంలో, ఇప్పుడు రైల్వే స్టేషన్ ఎట్లా ఉందో తెలుసు. బీఆర్ఎస్ పాలనలో లేఖలకే పరిమితమయ్యారే తప్ప చేసిందేమీ లేదు. లేఖలు రాసి దులుపుకోవడం కాదు... బుల్లెట్ దిగిందా? లేదా? చూడాలి. ఇయాళ రైల్వే స్టేషన్ లో సదుపాయాలను చూసి సెల్ఫీలు తీసుకునే పరిస్థితి వచ్చింది. ఏ దేశంలోనైనా రైల్వే, రోడ్లు, ఏవియేషన్ వ్యవస్థ బాగుపడితేనే ఆ దేశ ఆర్థిక వ్యవస్థ పరుగులు పెడతుంది. ఈ మూడు రంగాల అభివృద్ధి తరువాతే అమెరికా అగ్రరాజ్యమైంది. ఇది గమనించే రోడ్లు, రైల్వే, ఏవియేషన్ రంగాలపై మోదీ ప్రత్యేక ద్రుష్టి పెట్టారు... మోదీ పట్టుదల, అకుంఠిత దీక్షవల్లే ఇయాళ రైల్వే స్టేషన్ల రూపురేఖలన్నీ మారిపోతున్నయ్... మోదీ పాలనలో తెలంగాణలో రైల్వే ప్రాజెక్టులకు అత్యధిక ప్రాధాన్యతనిచ్చారు. గత 11 ఏళ్లలో తెలంగాణలో 20కి పైగా ప్రాజెక్టులు... 2,298 కిలోమీటర్ల మేర పనులు చేపట్టినం. ఒక్క తెలంగాణలోనే 42 వేల 119 కోట్ల రూపాయల విలువైన రైల్వే పనులు ప్రస్తుతం వివిధ దశల్లో కొనసాగుతున్నాయి. ఈ ఒక్క ఆర్థిక సంవత్సరంలోనే బడ్జెట్ లో తెలంగాణ రైల్వే ప్రాజెక్టులకు 5 వేల 337 వేల కోట్ల రూపాయలు కేటాయించినం. కరీంనగర్ రైల్వే స్టేషన్ గతానికి, ఇప్పటికీ ఉన్న తేడా చూడండి... రూ.27 కోట్లకుపై వెచ్చించి ఆధునీకరణ పనులు పూర్తి చేసినంక స్టేషన్ రూపురేఖలే మారిపోయిన్. ఎయిర్ పోర్టును తలపిస్తోంది. లిఫ్టులు, ఎస్కలేటర్లు, ఫుట్ఓవర్ బ్రిడ్జిలు, ఏసీ వెయిటింగ్ హాళ్లు, నాన్ ఏసీ హాల్స్, ఫుడ్ కోర్టులు, రెస్టారెంట్లు, టాయిలెట్లు, రిజర్వేషన్ కౌంటర్లు, టికెట్ కౌంటర్లు, సోలార్ పవర్ ప్లాంట్, రోడ్డు అభివృద్ధి, ప్లాట్‌ఫారం షెల్టర్ల ను చూస్తుంటే ముచ్చటేస్తోంది. రాత్రిపూట ఇంకా అందంగా కన్పిస్తోంది. ప్రజలంతా ఇక్కడికి వచ్చి సెల్ఫీలు దిగుతున్నారంటే అర్థం చేసుకోవచ్చు. వాస్తవానికి కరీంనగర్ తోపాటు జమ్మికుంట రైల్వే స్టేషన్ ను కూడా అమ్రుత్ భారత్ పథకంలో చేర్చాలని గతంలో రైల్వే మంత్రిని కోరాం. తొలుత కరీంనగర్ కు ఒప్పుకున్నారు. వచ్చేసారి జమ్మికుంట రైల్వే స్టేషన్ ను కూడా అమ్రుత్ పథకంలో చేర్చుతామని రైల్వే మంత్రి హామీ ఇచ్చారు. ఆ దిశగా క్రుషి చేస్తా. వచ్చే నెలాఖరులోగా ఉప్పల్ ఆర్వోబీ నిర్మాణంలో ఒక లైన్ ను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తాం. హసన్ పర్తి కరీంనగర్ రైల్వే లేన్ ఏర్పాటుకు సంబంధించి సర్వే నిర్వహించి డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టు కూడా రూపొందించాం. 61 కి.మీల మేరకు ఈ రైల్వే లేన్ ను నిర్మించడానికి రూ.1480 కోట్లు వ్యయమవుతుందని డీపీఆర్ లో పేర్కొన్నారు. దీనిపై అతి త్వరలోనే కేంద్రం నిర్ణయం తీసుకోబోతోంది. కరీంనగర్ నుండి తిరుపతి రైలు ప్రతిరోజు నడిపేలా చూడాలని గతంలో నేను కేంద్ర రైల్వే మంత్రిని కోరాను. సాంకేతిక సమస్యలవల్ల సాధ్యం కాలేదు. వారానికి రెండుసార్లు ట్రైన్ నడిపేందుకు అంగీకరించి ఆ మేరకు చర్యలు తీసుకున్నారు. సాంకేతిక ఇబ్బందులను అధిగమించి వారానికి నాలుగుసార్లు నడిపేలా క్రుషి చేస్తాం.

## ఇంటిగుట్టు బయటపడకుండా హరీష్‌తో మంతనాలు

- కాళేశ్వరం అద్భుతమైతే ఎందుకు కూలింది
- కెటిఆర్ అపరిచితుడులో రెమో లాగా వ్యవహరిస్తున్నారు
- భువనగిరి ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి విమర్శలు

**న్యూఢిల్లీ,మే22( వెలుతురు):**



మాజీమంత్రి కేటీఆర్‌పై కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ హయాంలో పదేళ్లు సరిగా పాలన చేయలేదని కేటీఆర్ చెల్లెలు కవిత చెప్పిందని అన్నారు. ఇంటి గుట్టు బయటకు రాకుండా కేటీఆర్ తన బావ హరీష్‌రావు ఇంటికెళ్లారని తెలిపారు. కాళేశ్వరం బ్రహ్మాండమైన ప్రాజెక్ట్ అని, మాజీ సీఎం కేసీఆర్ అంత పెద్ద ఇంజనీర్ దేశంలో లేరని కేటీఆర్ అనడం చాలా విడ్డూరంగా ఉందని విమర్శించారు. భూగోళంలో ఇలాంటి ప్రాజెక్ట్ లేదని కేటీఆర్ గొప్పలు చెబుతున్నారని అన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుపై నాగం జనార్ధన్ రెడ్డి వేసిన కేసులో ఇచ్చిన తీర్పును కాళేశ్వరం ప్రాజెక్ట్‌కు కేటీఆర్ ముడిపెడుతున్నారని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి చెప్పారు. కేటీఆర్ అపరిచితుడు సినిమాలో రెమోలాగా వ్యవహారిస్తున్నారని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సెటైర్లు గుప్పించారు. మిస్ వరల్డ్ పోటీలను తమ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని .. కానీ ఆ పోటీలను చూసి కేటీఆర్ అసూయ పడుతున్నారని విమర్శించారు. అందాల పోటీలు కేటీఆర్ ఊసు లేకుండా జరుగుతున్నాయని బాధపడుతున్నారని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి విమర్శించారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్ట్‌లో అవినీతి జరిగిందని సీబీఐ విచారణ చేయాలని నాగం జనార్ధన్ రెడ్డి గతంలో అడిగారని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి గుర్తుచేశారు. ఇప్పుడు నాగం జనార్ధన్‌రెడ్డి బీఆర్ఎస్‌లోనే ఉన్నారని చెప్పుకొచ్చారు. నిజాం నవాబు చార్మినార్ కడితే, కేసీఆర్ కాళేశ్వరం కట్టారని కేటీఆర్ చెబుతున్నారని అన్నారు. నాగం జనార్ధన్ రెడ్డి కేసు ఎందుకు వేశారో ఆయన్ని అడిగితే తెలుస్తోందని చెప్పారు. కేసీఆర్‌కి మిగులు బడ్జెట్ ఉన్న తెలంగాణను ఇచ్చామని గుర్తుచేశారు. కేసీఆర్ చేసిన అప్పులకు వడ్డీ కట్టేందుకు తమ ప్రభుత్వం కొత్త అప్పులు చేయాల్సి వస్తోందన్నారు. కేసీఆర్ బ్రహ్మాండగా పాలన చేశారని తెలంగాణ ప్రజలు చెప్పాలి కానీ బీఆర్ఎస్ నేతలే చెబితే ఎలా అని ప్రశ్నించారు. ప్రత్యేక విమానాలు వేసుకొని ఇతర దేశాలకు కూడా కేసీఆర్ వెళ్లారని గుర్తుచేశారు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ గతంలో కాళేశ్వరం ప్రాజెక్ట్ చూస్తానని అంటే కేసీఆర్ ప్రభుత్వం చూడనివ్వలేదని..10 కిలోమీటర్ల వరకు పోలీసులను పెట్టారని గుర్తుచేశారు.

## తారాస్థాయికి బిఆర్ఎస్ లుకలుకలు

- బిజెపితో పొత్తుకు కెసిఆర్ తహతహ
- కవిత విమర్శలపై కెటిఆర్ సమాధానం చెప్పాలి
- ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ డిమాండ్

**హైదరాబాద్,మే22( వెలుతురు):**

బీఆర్ఎస్‌లో ముసలం తారాస్థాయికి చేరిందని ఎమ్మెల్సీ కవిత లేఖపై తెలంగాణ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ షాకింగ్ కామెంట్స్ చేశారు. కవిత రాసిన లేఖతో లుకలుకలు బయటపడ్డాయని చెప్పారు. బీజేపీతో బీఆర్ఎస్ కలిసి పనిచేస్తోందని తాము చాలాకాలంగా చెబుతున్న మాటలను కవిత సమర్థించారని అన్నారు. బీజేపీతో పొత్తు పెట్టుకోవడానికి కేసీఆర్ సిద్ధమవుతున్నారని కవిత చెప్పకనే చెప్పిందన్నారు. గురువారం గాంధీభవన్‌లో మీడియాతో ఆది శ్రీనివాస్ మాట్లాడారు. బీజేపీపైన పల్లెతు మాట మాట్లాడకుండా కేసీఆర్ వ్యవహారించిన తీరును కవిత కడిగి పారేసిందని అన్నారు. భవిష్యత్తులో బీఆర్ఎస్, బీజేపీ పొత్తు పెట్టుకోబోతున్నాయని ఆరోపించారు. బీఆర్ఎస్ బలహీనపడటం వల్లనే బీజేపీతో పొత్తుకు ప్రయత్నిస్తున్నట్లు కవిత అంగీకరించారని ఆది శ్రీనివాస్ చెప్పారు. 'కవిత పచ్చి నిజాలు చెప్పారని.. మేం చాలా కాలంగా చెబుతున్నాం. బీఆర్ఎస్‌లో కేసీఆర్ నియంతృ త్వ వైఖరిని కూడా కవిత నిలదీశారు. పార్టీ రజతోత్సవ వేడుకల్లో కేసీఆర్ ఒక్కరే ప్రసంగించడాన్ని ఆమె ప్రశ్నించారు. కేసీఆర్ వైఖరిని ఆయన కూతురే తప్పుపడుతోంది. ఇక ప్రజలకు వాళ్లేమి సమాధానం చెబుతారు. కేసీఆర్ ఫామ్‌హౌస్‌కే పరిమితమయ్యారని కవిత తేల్చి చెప్పింది. పార్టీ నాయకులను కలవకుండా ఏకపక్ష పోకడలకు పోతున్నారని ఆమె చెప్పారు. కవిత లేఖపైన బీఆర్ఎస్ నాయకత్వం స్పందించి ప్రజలకు సమాధానం చెప్పాలి. మా సీఎం రేవంత్ రెడ్డి మీద ఒంటి కాలిపైన లేస్తున్న కేటీఆర్ ముందు తన చెల్లికి సమాధానం చెప్పాలి' అని ఆది శ్రీనివాస్ డిమాండ్ చేశారు.. 'కవితకు సమాధానం చెప్పకుండా ఇతర పార్టీలను విమర్శించే నైతిక హక్కు కేటీఆర్‌కు లేదు. కల్వకుంట్ల కుటుంబంలో లుకలుకలు ఉన్నాయి. మాజీమంత్రి హరీష్‌రావు అలగడంతో ఇంటికి వెళ్లి కేటీఆర్ బతిమాలాడు. కవిత లేఖతో బీఆర్ఎస్ ఇద్దరికి మాత్రమే పరిమితం అయిందని తేలింది. గత పదేళ్లలో కేసీఆర్ హయాంలో జరిగిన దోపిడి గురించి కూడా కవిత ప్రశ్నిస్తే బాగుంటుంది. పంపకాలు, పదవుల్లో తేడా వచ్చి కేసీఆర్ కుటుంబంలో లేఖలు రాసుకుంటున్నారు. బీఆర్ఎస్ పని ఇక అయిపోయింది. కేటీఆర్.. ముందు నీ ఇల్లు సరిదిద్దుకో. అధికారంలో ఉన్నప్పుడు ఫామ్ హౌస్‌లోనే, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా కేసీఆర్ ఫామ్‌హౌస్‌కే పరిమితమయ్యాడు. కేసీఆర్ తీరును ఆయన కూతురే తప్పుపడుతోంది. ప్రజలకు ఆయన సమాధానం చెప్పాలి' అని ఆది శ్రీనివాస్ డిమాండ్ చేశారు.

# ఏది చిన్న యుద్ధం....ఎవరు గొప్ప ఖర్గేజీ





- 9/11 దాడులు జరిగితే 10 ఏళ్లదాకా అమెరికా ఏమీ చేయలేకపోయింది
- పెహల్గాం ఘటనకు 15 రోజుల్లోనే భారత సైన్యం ప్రతీకారం తీర్చుకుంది
- పాకిస్తాన్ ఉగ్రవాద శిబిరాలన్నింటినీ ధ్వంసం చేసింది
- రాహుల్ గాంధీవి దేశ ద్రోహ వ్యాఖ్యలు
- పాకిస్తాన్ సోషల్ మీడియాలో రాహుల్ ట్రెండింగ్ లో ఉండటమే నిదర్శనం
- హిందూ ఏక్తా యాత్ర చేస్తున్నప్పుడే నాకు గుండెపోటు వచ్చింది
- అమ్మవారే నాకు పునర్జన్మనిచ్చింది
- ఈ బోనస్ జీవితమంతా కాషాయ జెండా, సనాతన ధర్మం, దేశం కోసమే
- దేశ విచ్ఛిన్న శక్తుల కుట్రలను తిప్పికొట్టేందుకే హిందూ ఏక్తా యాత్ర
- గడప లోపలే మనకు కులం...గడప దాటితే మనమంతా హిందువులం
- వర్షాన్ని లెక్క చేయకుండా హిందూ ఏక్తా యాత్రకు తరలివచ్చిన భారీ జనసందోహమే నిదర్శనం
- దేశమంతా అక్రమంగా నివసిస్తున్న రోహింగ్యాలు, విదేశీయులను పంపిస్తుంటే సీఎం సైలెంట్ గా ఎందుకున్నారు?
- పాతబస్తీలో వేలాది మంది రోహింగ్యాలకు రేషన్ కార్డులు, ఆధార్ కార్డులతోపాటు సబ్సిడీలు ఇస్తోంది నిజం కాదా?
- మీకు నిజంగా దేశభక్తి ఉంటే అక్రమంగా ఉంటున్న రోహింగ్యాలను, విదేశీయుల్ని బయటకు పంపే దమ్ముందా?
- మీకు చేతగాకుంటే లేఖ రాయండి... వాళ్ల సంగతి కేంద్రం చూసుకుంటుంది
- ఎన్నాళ్లు బతికామన్నది కాదు.... బతికినన్నాళ్లు ఏం చేశామన్నదే ముఖ్యం
- భారత్ ఉఫ్ మని ఊదితే పాకిస్తాన్ ఖతమైపోతది
- యుద్ధం ఆగిపోలేదు... పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని పోషించినన్నాళ్లు యుద్ధం చేస్తూనే ఉంటాం
- తప్పుడు ప్రచారాలు నమ్మకండి... మోదీగా బాసటగా నిలవండి
- హిందూ ఏక్తా యాత్రలో చెలరేగిన కేంద్ర మంత్రి బండి సంజయ్
- భారీ వర్షాన్ని సైతం లెక్క చేయకుండా వేలాదిగా తరలివచ్చిన కాషాయ సైనికులు
- ప్రజలను ఉద్దేశించి ఉద్వేగభరిత ప్రసంగం చేసిన కేంద్రమంత్రి







**కరీంనగర్ వెలుతురు మే 22:**

"పాకిస్తాన్ పై చిన్నపాటి యుద్ధమే జరిగిందని భారత సైన్యం పోరాటాన్ని తగ్గించే ప్రయత్నం చేస్తున్న ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేను అడుగుతున్నా.... అమెరికా ట్విన్ టవర్స్ పై అల్ ఖైదా దాడి చేసి 6 వేల మందిని చంపితే... 10 ఏళ్ల దాకా అగ్రరాజ్యం ఏమీ చేయలేకపోయింది. 10 ఏళ్ల తరువాతే ఒసామా బిన్ లాడెన్ ను పట్టుకుని చంపింది. కానీ



పెహల్గాం ఘటన జరిగిన 15 రోజుల్లోనే ఉగ్రవాదుల అంతు చూసిన సైన్యం నా భారత సైన్యానిదే. మన ప్రధాని మోదీ.. ఎవరు గొప్ప?"అంటూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. "పాకిస్తాన్ లోపలకు వెళ్లి 9 ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేయడం చిన్న యుద్ధమా? పాకిస్తాన్ ఆర్మీకి చెందిన 11 మిలటరీ బేస్‌లను ధ్వంసం చేయడం చిన్న యుద్ధమా? 20 శాతం మేరకు పాకిస్తాన్ మిలటరీ మౌలికవసతులను ధ్వంసం చేయడం చిన్న యుద్ధమా? మన సైన్యం దెబ్బకు భయపడి యుద్ధం ఆపాలంటూ కాళ్లబేరానికి రావడం చిన్న యుద్ధమా?...ఏది చిన్న యుద్ధమో ఖర్గే సమాధానం చెప్పాలి."అని సవాల్ విసిరారు. రాఫెల్ విమానాలు, భారత సైన్యం పోరాటాలపై రాహుల్ గాంధీ చులకనగా మాట్లాడుతున్నారని దుయబట్టారు. అందుకే రాహుల్ గాంధీకి భారతదేశంలో కంటే పాకిస్తాన్ లోనే ఎక్కువ మంది అభిమానులున్నారని అన్నారు. పాకిస్తాన్ సోషల్ మీడియాలో రాహుల్ గాంధీ ట్రెండింగ్ లో ఉండటమే ఇందుకు నిదర్శమన్నారు.

ఇంత భారీ వర్షం కురుస్తున్నా లెక్క చేయకుండా తరలివచ్చిన మీ అందరికీ హ్యాట్సాఫ్. మీ ఉత్సాహం, ఆవేశం, జోష్ చూస్తుంటే సంతోషం పట్టలేకపోతున్నా. నాలో రక్తం ఉరకలేస్తోంది...రెట్టించిన ఉత్సాహంతో పనిచేస్తా. కరీంనగర్ లో ఏక్తా యాత్ర ప్రారంభిస్తే నన్ను హిందూ పిచ్చోడని హేళన చేశారు. ఏక్తా యాత్ర రోజే పోటీ యాత్రలు పెట్టి విచ్ఛిన్నం చేయాలని చూశారు. ఈరోజు బండి సంజయ్ చాలా అదృష్టవంతుడు. తరలివచ్చిన ఈ జనాన్ని చూస్తుంటే ఎందాకైనా పోరాడాలనిపిస్తోంది.

గతంలో ఇదే హిందూ ఏక్తా యాత్ర చేస్తుంటే నాకు గుండెపోటు వచ్చింది. పూర్తి స్పృహ కోల్పోయే ముందు నాకు మళ్లీ ఆయుష్షు ఇవ్వాలని అమ్మవారిని వేడుకున్నా. ఎందుకంటే ఇక నా జీవితాన్ని హిందుత్వం, సనాతన ధర్మం కోసమే బతుకుతానని మొక్కిన. అమ్మవారు కరుణించి మళ్లీ నాకు పునర్జన్మనిచ్చింది. అందుకే నా బోనస్ జీవితమంతా కాషాయ జెండా, సనాతన ధర్మం కోసమే. అందుకే పాతబస్తీ వెళ్లి సభ పెట్టి కాషాయ జెండా సత్తా చూపిన.


పెహల్గాం ఘటన తరువాత హిందువుల్లో ఐక్యతగా ఉండాలనే ఆలోచన వచ్చింది. మతం పేరు అడిగి బట్టలిప్పి హిందువని తెలిశాకే చంపేశారు. అప్పుడు మోదీ ఏం చేశారో చూశారో తెలుసు కదా?. పాకిస్తాన్ భూభాగంలోకి వెళ్లి ఆ ఉగ్రవాదులకు నా అన్న వాళ్లు లేకుండా చేసిన సైన్యం మనది. ఉగ్రవాద శిబిరాలను పూర్తిగా ధ్వంసం చేశాం.

అమెరికా ట్విన్ టవర్స్ పై అల్ ఖైదా దాడి చేసి 6 వేల మందిని చంపితే... 10 ఏళ్ల దాకా ఏమీ చేయలేదు. 10 ఏళ్ల తరువాతే ఒసామా బిన్ లాడెన్ ను పట్టుకుని చంపింది. కానీ పెహల్గాం ఘటన జరిగిన 15 రోజుల్లోనే ఉగ్రవాదుల అంతు చూసిన సైన్యం నా భారత సైన్యానిదే. పాకిస్తాన్ పై యుద్ధం చిన్నదని తక్కువ చేసిన మల్లికార్జున్ ఖర్గేను సవాల్ చేస్తున్నా. పాకిస్తాన్ లోపలకు వెళ్లి 9 ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేయడం చిన్న యుద్ధమా?. పాకిస్తాన్ ఆర్మీకి చెందిన 11 మిలటరీ బేస్‌లను ధ్వంసం చేయడం చిన్న యుద్ధమా. 20 శాతం మేరకు పాకిస్తాన్ మిలటరీ మౌలికవసతులను ధ్వంసం చేయడం చిన్న యుద్ధమా? మన సైన్యం దెబ్బకు భయపడి యుద్ధం ఆపాలంటూ కాళ్లబేరానికి రావడం చిన్న యుద్ధమా?...ఏది చిన్న యుద్దమో ఖర్గే సమాధానం చెప్పాలి.

యుద్ధంలో ఎన్ని మన రాఫెల్ విమానాలు ఎన్ని ధ్వంసమయ్యాయో లెక్క చెప్పాలని రాహుల్ గాంధీ మాట్లాడటం సిగ్గుచేటు. మన సైన్య శౌర్య పరాక్రమాలను పొగడాల్సింది పోయి తక్కువ చేసి చూపుతారా?. రాహుల్ గాంధీకి భారత దేశంలో కంటే పాకిస్థాన్ లోనే ఎక్కువ మంది అభిమానులున్నారట. పాకిస్థాన్ సోషల్ మీడియాలో రాహుల్ గాంధీ ట్రెండింగ్ లో ఉండటమే నిదర్శనం.

ట్రంప్ కు భయపడి మోదీ యుద్ధం ఆపేసిందని రేవంత్ రెడ్డి చెప్పడం సిగ్గు చేటు. కాంగ్రెస్ హయాంలో యుద్ధం జరిగితే పాకిస్తాన్ ను రెండు ముక్కలు చేసినప్పుడు పీవోకేను ఎందుకు స్వాధీనం చేసుకోలేదో సమాధానం చెప్పాలి. మన దేశంలో అక్రమంగా నివాసముంటున్న విదేశీయుల్ని దేశమంతటా ఏరివేస్తుంటే మీరెందుకు సైలెంట్ గా ఉన్నరు?.వాళ్లకు రేషన్ కార్డులు, ఆధార్ కార్డులు అందించి సబ్సిడీలు ఇచ్చింది నిజం కాదా?. మీకు నిజంగా దేశభక్తి ఉంటే అక్రమంగా ఉంటున్న రోహింగ్యాలను, విదేశీయుల్ని బయటకు పంపే దమ్ముందా?. లేనిపక్షంలో వాళ్లను పంపివ్వబోం, రేషన్ కార్డులిస్తాం అని కేంద్రానికి లేఖ రాస్తారా?. వాళ్లను ఎట్లా పంపించాలో, ఎలాంటి చర్యలు తీసుకోవాలో కేంద్రం చూసుకుంటుంది.

ఎన్నాళ్లు బతికామన్నది కాదు.... బతికినన్నాళ్లు ఏం చేశామన్నదే ముఖ్యం. భారత్ ఉఫ్ మని ఊదితే పాకిస్తాన్ ఖతమైపోతది. యుద్ధం ఆగిపోలేదు... పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని పోషించినన్నాళ్లు యుద్ధం చేస్తూనే ఉంటాం. తప్పుడు ప్రచారాలను నమ్మొద్దు. నరేంద్రమోదీ లాంటి మహానుభావుడికి సంఘీభావం తెలపండి. భారత సైన్యానికి బాసటగా నిలవండి. కొంచెం వర్షం పడగానే మనం తడవకుండా దాచుకుంటాం... కానీ సరిహద్దుల్లో మంచు, వాన, ఎండ, చలికి వెరవకుండా పోరాడుతున్న సైనికులకు హ్యాట్సాఫ్ చెబుతున్నా. హిందూ ధర్మానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్న కుహానా లౌకిక వాదులకు వార్నింగ్ ఇవ్వడానికే హిందూ ఏక్తా యాత్ర నిర్వహిస్తున్నాం. గడప లోపలే మన కులం... గడప దాటితే మనమంతా హిందువులం. దీనికి నిదర్శనమే ఏక్తా యాత్ర. భారీ వర్షాన్ని లెక్క చేయకుండా తరలివచ్చిన ప్రజలందరికీ హ్యాట్సాఫ్. ఆపరేషన్ సింధూర్ లో మహిళా సైనికుల చూపిన వీరోచిత పోరాటాలు భేష్. భార్య ముందు భర్తను, పిల్లల ముందు తండ్రిని, తల్లి ముందు కొడుకును పెహల్గాంలో ఉగ్రవాదులు దారుణంగా కాల్చి చంపారు. అందుకే పాకిస్తాన్ పై దాడి చేసి నరేంద్రమోదీ భారత్ సైన్యం సత్తాను చాటి చెప్పారు. భారత సైన్యానికి సంఘీభావంగా, నరేంద్రమోదీకి మద్దతుగా హిందూ ఏక్తా యాత్ర ర్యాలీని కొనసాగిద్దాం.



# ఏపికి కుంకీ ఏనుగుల రాక

- పవన్ కళ్యాణ్‌కు లోకేశ్ అభినందనలు




**అమరావతి, మే22( వెలుతురు):**

కర్ణాటక నుంచి ఏపీకి కుంకీ ఏనుగులు రప్పించిన నేపథ్యంలో డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ కు మంత్రి నారా లోకేశ్ అభినందనలు తెలిపారు. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా ఆయన పోస్టు చేశారు. 'ఉమ్మడి చిత్తూరు జిల్లాలో రైతు సోదరుల కష్టాలకు చెక్ పెట్టేందుకు కర్ణాటక నుంచి కుంకీ ఏనుగులను రప్పించిన డిప్యూటీ సీఎం పవనన్నకు నా శుభాభినందనలు. యువగళం పాదయాత్ర సందర్భంగా ఏనుగుల విధ్వంసంతో తాము తీవ్రంగా నష్టపోతున్నామని పలమనేరు ప్రాంత రైతన్నలు నా దృష్టికి తెచ్చారు. అన్నదాతల ఇక్కట్లను తొలగించేందుకు పవనన్న ప్రత్యేకంగా చొరవ చూపి కర్ణాటక ప్రభుత్వంతో మాట్లాడి ఒప్పించారు. ఏపీ అవసరాలకు మరిన్ని కుంకీ ఏనుగులు ఇస్తామని హామీ ఇచ్చిన కర్ణాటక ప్రభుత్వానికి కూడా నా కృతజ్ఞతలని లోకేశ్ పేర్కొన్నారు.

# ఆన్‌లైన్ మోసాలకు పాల్పడుతున్న ముఠా

- 150మందిని అరెస్ట్ చేసిన పోలీసులు





**అనకాపల్లి, మే22( వెలుతురు):**

ఆన్‌లైన్ మోసాలకు పాల్పడుతున్న అంతర్జాతీయ ముఠా గుట్టును అనకాపల్లి పోలీసులు రట్టు చేశారు. అందుకు సంబంధించి 150 మందిని అరెస్ట్ చేసిన పోలీసులు.. 30 మందిపై కేసులు నమోదు చేశారు. సైబర్, ఆన్ లైన్ మోసాలపై మంగళవారం రాత్రి జిల్లా పోలీసులకు సమాచారం అందింది. దీంతో ఈ మోసాలకు పాల్పడుతున్న ముఠాలపై జిల్లా పోలీసులు గత రెండు రోజులుగా పూర్తి స్థాయిలో దర్యాప్తు చేపట్టారు. ఆ క్రమంలో అచ్యుతాపురం శివారులోని పలు అపార్ట్‌మెంట్లపై దాడి చేసి.. ఈ మోసాలకు పాల్పడుతున్న వారిని అదుపులోకి తీసుకున్నారు. ఈ అపార్ట్‌మెంట్లను ఈ ముఠా అద్దెకు తీసుకుని ఈ ఆన్‌లైన్ మోసాలకు పాల్పడుతున్నట్లు పోలీసులు తమ దర్యాప్తులో గుర్తించారు. హార్డ్ డిస్కులు, కంప్యూటర్లు, బ్యాంక్ ఖాతాలకు సంబంధించిన కీలక డేటాను పోలీసులు సేకరించారు. విదేశీయుల ఖాతాలను లక్ష్యంగా చేసుకుని ఈ సైబర్ మోసాలకు ఈ ముఠా పాల్పడుతున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ అపార్ట్‌మెంట్లకు నెలకు రూ. 18 లక్షలు అ÷-దదెగా చెల్లిస్తున్నట్లు పోలీసులు విచారణలో బహిర్గతమైంది. అయితే ఈ అరెస్టయిన వారంతా యువతి యువకులే కావడం గమనార్హం. స్థానిక పోలీసులతోపాటు సైబర్ పోలీసులు ఈ దాడిలో పాల్గొన్నారు.

# వైసీపీ నేత భూమా కిషోర్ రెడ్డిపై కేసు

- టిడిపి నేత ఫిర్యాదుతో పోలీసులు చర్యలు



**నంద్యాల, మే22( వెలుతురు):**

వైసీపీ నేత భూమా కిషోర్ రెడ్డిపై ఆళ్లగడ్డలో కేసు నమోదు అయింది. ఎర్రగుంట్లకు చెందిన నాగ ప్రసాద్ ఫిర్యాదు నేపథ్యంలో భూమా కిషోర్ రెడ్డిపై ఆళ్లగడ్డ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ కేసు నమోదు చేశారు. ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ మాంసం దుకాణాల నుంచి కేజీ చికెన్‌పై రూ.25 అదనంగా వసూలు చేస్తున్నారంటూ వైసీపీ నేతలు ఆరోపిస్తున్న సంగతి తెలిసిందే. ఈ ఆరోపణలపై ఇప్పటికే టీడీపీ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ ఖండించారు. అంతేకాదు మీడియా ముందుకు వచ్చి ఆమె వివరణ సైతం ఇచ్చారు. కానీ వైసీపీ మాత్రం ఈ ఆరోపణలను కొనసాగిస్తుంది. దీంతో టీడీపీ, వైసీపీ గ్రూప్‌ల మధ్య స్థానికంగా ఘర్షణలు చోటు చేసుకుంటున్నాయి. దాంతో స్థానికంగా ఉద్రిక్త వాతావరణం నెలకుంటుంది. అలాంటి పరిస్థితుల్లో ప్రజలను తప్పుదోవ పట్టించడం ద్వారా ఉద్రిక్త పరిస్థితులకు వైసీపీ వర్గీయులు కారణమవుతున్నారంటూ నాగ ప్రసాద్.. పోలీసుకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో స్థానిక వైసీపీ నేత భూమా కిషోర్ రెడ్డిపై పోలీసులు కేసు నమోదు చేశారు. అలాగే అతడి అనుచరులు అంబటి మహేశ్వర్ రెడ్డి ,శివ శంకర్ రెడ్డి, మల్లికార్జున్, రుద్ర శివ నాగిరెడ్డి, ప్రతాపరెడ్డి ,అంబటి చంద్రశేఖర్ రెడ్డిపై పలు సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు.ద

# కోడ్ భాషలో చాటింగ్, RSS నేతలే టార్గెట్

**ముంబై, మే22( వెలుతురు):**

దేశవ్యాప్తంగా పేలుళ్లకు కుట్ర కేసు విచారణలో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. అహం పేరుతో 12 మందితో సిరిజ్ ఓ గ్రూప్ ఏర్పాటు చేసినట్లు గుర్తించారు. ఢిల్లీ, ముంబై, బెంగళూరు, హైదరాబాద్, వరంగల్, విజయనగరం యువకులతో గ్రూప్ క్రియేట్ చేశాడు. సౌదీలో ఉన్న ఇమ్రాన్ ఆదేశాలతో అహం సంస్థను ఏర్పాటు చేశాడు సిరాజ్. అహం సంస్థ కోసం 40 లక్షల నగదును సిరాజ్‌కు పంపాడు ఇమ్రాన్.పేలుళ్లకు కేసులో సిరాజ్, సమీర్‌ను 5 రోజుల కస్టడీకి అనుమతించింది కోర్టు. సిరాజ్, సమీర్ రిమాండ్ రిపోర్టులో పోలీసులు కీలక అంశాలు ప్రస్తావించారు. సిరాజ్, సమీర్ ఫోన్ చాటింగ్స్ రిట్రీవ్ చేశారు పోలీసులు. ఇన్‌స్టాలో కోడ్ భాషలో సిరాజ్, సమీర్ మాట్లాడుకున్నారు. అమెజాన్ నుంచి పేలుడు పదార్థాలు కొనుగోలు చేయాలని చాటింగ్ చేశారు. విజయనగరంలో కెమికల్ ల్యాబ్ ఏర్పాటు చేయాలని సిరాజ్ నిర్ణయించాడు. కెమికల్ ల్యాబ్‌కు అందరినీ తీసుకొచ్చి ప్రయోగాలు చేసేలా సిరాజ్ ప్లాన్ చేశాడు.ఆర్ఎస్ఎస్ నేతలను టార్గెట్ చేద్దామని యువకులకు తెలిపాడు సిరాజ్. అది సక్సెస్ అయిన తర్వాత మరిన్ని పనులు చేద్దామని సిరాజ్ ప్లాన్ చేశాడు. ప్లాన్ రెడీ అయ్యింది, అమలు చేయడానికి సిద్ధంగా ఉన్నాం అంటూ చాటింగ్ చేశాడు. ఆర్డర్ చేసిన పేలుడు పదార్థాలను వీడియో చాటింగ్‌లో చూపెట్టుకున్నాడు సిరాజ్. 12 మంది కలిసి గ్రూప్ కాల్‌లో మాట్లాడుకుందామని తెలిపాడు సిరాజ్.

## 120 నుంచి 500 మిలియన్ డాలర్లకు పెరిగిన ఎగుమతులు




**ముంబై, మే 22, ( వెలుతురు)**

టీవల విడుదలైన డేటా ప్రకారం దేశంలో పెట్రోలియం ఉత్పత్తులు, వజ్రాలు వంటి సాంప్రదాయ ఎగుమతులను అధిగమించి భారతదేశ స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు గత మూడేళ్లల్లో బాగా పెరిగాయి. అమెరికాకు దాదాపు ఐదు రెట్లు, జపాన్‌కు దాదాపు నాలుగు రెట్లు పెరిగాయి. స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు 2023-24లో 15.57 బిలియన్ల డాలర్లు, 2022-23లో 10.96 బిలియన్ల డాలర్ల నుంచి 2024-25లో 24.14 బిలియన్ల డాలర్లకు చేరుకున్నాయి. గత ఆర్థిక సంవత్సరంలో భారతదేశం స్మార్ట్‌ఫోన్ ఎగుమతుల్లో అత్యధిక వృద్ధిని నమోదు చేసిన మొదటి ఐదు దేశాలు అమెరికా, నెదర్లాండ్స్, ఇటలీ, జపాన్, చెక్ రిపబ్లిక్‌గా ఉన్నాయి. అమెరికాకు భారతదేశం ఎగుమతులు 2022-23లో 2.16 బిలియన్ల డాలర్ల నుంచి 2023-24లో 5.57 బిలియన్ల డాలర్లకు, 2024-25లో 10.6 బిలియన్ల డాలర్లకు పెరిగాయి.ఎగుమతుల విషయంలో జపాన్‌లో కూడా గణనీయమైన ఎగుమతి వృద్ధి నమోదైంది. ఈ దేశానికి ఎగుమతులు 2022-23లో 120 మిలియన్ల డాలర్లకు నుంచి 2025 ఆర్థిక సంవత్సరంలో 520 మిలియన్ల డాలర్లకు పెరిగాయి. ఈ వేగవంతమైన పెరుగుదల వల్ల స్మార్ట్‌ఫోన్లు భారతదేశంలో అత్యధికంగా ఎగుమతి చేసిన వస్తువుల్లో ఒకటిగా మారిందని. పెట్రోలియం ఉత్పత్తులు, వజ్రాలు వంటి ఎగుమతులను అధిగమించడానికి దోహదపడిందని వాణిజ్య మంత్రిత్వ శాఖ అధికారి తెలిపారు. ఉత్పత్తి-సంబంధిత ప్రోత్సాహక (పీఎల్ఐ) పథకం వంటి ప్రభుత్వ పథకాల వల్ల వృద్ధి వేగంగా పెరిగిందని నిపుణులు చెబుతున్నారు. 'మేక్ ఇన్ ఇండియా' సర్వీస్ నివేదిక ప్రకారం 2024లో భారతదేశ స్మార్ట్‌ఫోన్ ఎగుమతుల్లో ఆపిల్, సామ్‌సంగ్ దాదాపు 94 శాతం వాటాను కలిగి ఉన్నాయి. 2024లో మేడ్-ఇన్- ఇండియా స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు సంవత్సరానికి 6 శాతం పెరిగాయి. 2025లో భారతదేశంలో స్మార్ట్‌ఫోన్ తయారీ వృద్ధి అంచనా 2025లో రెండంకెలలో పెరుగుతుందని నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

## ఫోన్ రికవరీ లో టాప్



**హైదరాబాద్, మే 22, ( వెలుతురు)**

గతంలో ఫోన్లు చోరీకి గురైతే అంతే సంగతి. వాటి గురించి మరిచిపోవాల్సి వచ్చేది. కానీ గత కొంతకాలం నుంచి ఈ పరిస్థితిలో మార్పు వచ్చింది. చోరీకి గురైన సెల్‌ఫోన్లను అధికారులు రికవరీ చేస్తున్నారు. చోరీ అయిన మొబైల్స్ రికవరీలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అగ్రస్థానంలో నిలిచింది. ఈ విషయాన్ని సీఐడీ డైరెక్టర్ జనరల్ శిఖాగోయల్ వెల్లడించారు. ఈ నెల 19 వరకు 78,114 ఫోన్లను అధికారులు రికవరీ చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో అత్యధికంగా హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 11,879 మొబైల్స్ తొలి స్థానంలో నిలవగా, 10,385 ఫోన్లతో సైబరాబాద్ కమిషనరేట్, 8,681 సెల్‌ఫోన్ల రికవరీతో రాచకొండ కమిషనరేట్లు రెండు, మూడు స్థానాల్లో నిలిచాయి. దేశంలో సెల్‌ఫోన్ల చోరీ సంబంధించి కేంద్ర ప్రభుత్వం పోర్టర్ ఏర్పాటు చేసింది. 'సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్(సీఈఐఆర్)' పేరుతో కేంద్ర టెలికం మంత్రిత్వశాఖ ప్రత్యేక పోర్టల్ ఏర్పాటు చేసింది. దీనికి సంబంధించిన వివరాలను పోలీసుశాఖకు, సైబర్ శాఖలకు లింక్ చేశారు. సెల్‌ఫోన్ చోరీకి గురైతే బాధితుడు ఆన్‌లైన్లోగానీ, పోలీస్‌స్టేషన్లో గానీ ఫిర్యాదు చేస్తే ఆ మొబైల్ ఐఎంఈఐ (IMEI) నంబర్ ద్వారా ట్రేస్ చేస్తున్నారు. అలా ట్రాక్ చేసిన సెల్ఫోన్లు లోకేష్ ఆధారంగా రికవరీ చేస్తున్నారు. అలా రికవరీ చేసిన సెల్‌ఫోన్లను ఓ కార్యక్రమం నిర్వహించి వాటి సంబంధిత యజమానులకు పోలీసులు అందిస్తున్నారు. ఎవరైనా సెల్‌ఫోన్ పోగొట్టుకున్న వారు www.tspolice.gov.in వెబ్‌సైట్లో గానీ లేక www.ceir.gov.in వెబ్‌సైట్లో ఫిర్యాదు చేయవచ్చు అని శిఖాగోయల్ తెలిపారు.

## సిరాజ్ ఖాతాకు నిధులెలా వస్తున్నాయి..


**హైదరాబాద్, మే 22, ( వెలుతురు)**

పేలుళ్ల కుట్రను భగ్నం చేసిన పోలీసులు విజయనగరానికి చెందిని సిరాజ్ ను, హైదరాబాద్ కు చెందిన సమీర్ ను అరెస్ట్ చేసిన నేపథ్యంలో మరికొన్ని ఆసక్తికరమైన విషయాలు వెలుగు చూస్తున్నాయి. సిరాజ్ బ్యాంకు ఖాతాలో నలభై లక్షల రూపాయలకు పైగానే ఉన్నట్లు పోలీసులు గుర్తించినట్లు తెలిసింది. అయితే ఇంత డబ్బు ఎక్కడి నుంచి వచ్చిందన్న దానిపై పోలీసు అధికారులు ఆరా తీస్తున్నారు. సిరాజ్ సెల్ ఫోన్ ను స్వాధీనం చేసుకున్న పోలీసులతో పాటు ఎన్ఐఏ అధికారులు కూడా ఈ డబ్బు సిరాజ్ కు ఎక్కడి నుంచి వచ్చిందన్న దానిపై పోలీసులు విచారణ ప్రారంభించారు. దీనిపై మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్నారు.సిరాజ్ ఆర్థిక లావాదేవీలపై నిఘా ఉంచిన ఎన్ఐఏ అధికారులు, పోలీసులు ఇంత డబ్బును సిరాజ్ ఎక్కడి నుంచి తెచ్చారని, అందులోనూ జాతీయ బ్యాంకుల్లో కూడా జిల్లా కేంద్ర సహకార బ్యాంకులో వేయడానికి కారణాలపై కూడా ఆరా తీస్తున్నారు నలభై రెండు లక్షల రూపాయల వరకూ ఉన్నట్లు గుర్తించిన అధికారులు ఆ నగదు ఎక్కడి నుంచి వచ్చిందన్న దానిపై విచారణ జరపాలని నిర్ణయించారు. దీంతో పాటు సిరాజ్ పేరిట ఏ ఏ బ్యాంకుల్లో అకౌంట్లు ఉన్నాయి? ఏ బ్యాంకుల్లో లాకర్లు ఉన్నాయన్న దానిపై ముందుగానే అనుమానించిన అధికారులు అన్ని బ్యాంకులకు సమాచారం ఇచ్చారు. తమ అనుమతి లేకుండా లాకర్లు ఓపెన్ చేయవద్దని బ్యాంకు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అయితే సిరాజ్ తండ్రి డీసీసీబీ బ్యాంకు కు వెళ్లి లాకర్ ను తెరవాలని కోరినట్లు తెలిసింది. అయితే బ్యాంకు అధికారులు అంగీకరించకపోవడంతో తాను పోలీస్ యూనిఫామ్ లో కూడా వెళ్లి అడిగారని చెబుతున్నారు. అయినా ఒప్పుకోకపోవడంతో సిరాజ్ తండ్రి వెనుదిరిగాడు. సిరాజ్ తో పాటు అతని కుటుంబ సభ్యుల బ్యాంకు అకౌంట్ల వివరాలను నుకూడా అందచేయాలని బ్యాంకు అధికారులను ఎన్ఐఏ అధికారులు కోరారు. అసలు విజయనగరం జిల్లా కేంద్ర సహకార బ్యాంకులో సిరాజ్ బ్యాంకు ఖాతాయే మాత్రమే కాకుండా ఫిక్స్ డ్ డిపాజిట్లు కూడా ఉన్నట్లు గుర్తించారు. కొత్త వలసలో ఉన్న అకౌంట్ ను తర్వాత సిరాజ్ విజయనగరానికి మార్చుకున్నట్లు కూడా పోలీసులు గుర్తించారు. సిరాజ్ తన ఖాతాల్లో నగదు జమ చేయడం తప్ప విత్ డ్రా అనేది చేయడం జరగలేదని, ఈ మొత్తం సిరాజ్ కు ఎక్కడి నుంచి వచ్చింది? ఎవరు నిధులు పంపారన్న దానిపై లోతుగా విచారణ జరపాలని ఎన్ఐఏ అధికారులు నిర్ణయించారు. విడతల వారీగా ఈ నగదు జమ చేసినట్లు తెలిసింది. ఫ్యామిలీ మొత్తానికి చెందిన బ్యాంకు ఖాతాల్లో దాదాపు డెబ్భయి లక్షల రూపాయలు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు.

# 27 వేల ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్..

**హైదరాబాద్, మే 22, ( వెలుతురు)**

రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు శుభవార్త అందించేందుకు సిద్ధమవుతోంది. వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న సుమారు 27 వేల ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు జారీ చేయడానికి జాబ్ క్యాలెండర్‌ను రీషెడ్యూల్ చేస్తూ కసరత్తు చేపట్టింది. ఈ నిర్ణయం రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు కొత్త ఆశలు రేకెత్తిస్తోంది. పోలీస్, ఇంజినీరింగ్, గ్రూప్-3, గ్రూప్-4, మరియు ఇతర డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ పోస్టుల భర్తీకి ప్రభుత్వం పకడ్బందీ వ్యూహంతో ముందుకు సాగుతోంది.రాష్ట్ర ప్రభుత్వం గతంలో ప్రకటించిన జాబ్ క్యాలెండర్‌ను సమీక్షించి, దాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి రీషెడ్యూల్ చేస్తోంది. ఈ క్రమంలో వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను గుర్తించి, నోటిఫికేషన్ల జారీకి సన్నాహాలు చేస్తోంది. ఈ ప్రక్రియలో పారదర్శకత మరియు వేగవంతమైన రిక్రూట్‌మెంట్‌కు ప్రాధాన్యత ఇస్తున్నట్లు సమాచారం. ఈ ఉద్యోగాల భర్తీ ద్వారా రాష్ట్ర పరిపాలనా వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు, నిరుద్యోగ సమస్యను తగ్గించే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోంది.



శాఖల వారీగా ఉద్యోగాల వివరాలు

ప్రభుత్వం భర్తీ చేయనున్న 27 వేల ఉద్యోగాలు వివిధ శాఖలకు సంబంధించినవి. ఈ పోస్టుల వివరాలు ఇలా ఉన్నాయి.

పోలీస్ శాఖ: సుమారు 14 వేల ఉద్యోగాలు. ఇందులో కానిస్టేబుల్, సబ్-ఇన్‌స్పెక్టర్ వంటి పోస్టులు ఉన్నాయి. రాష్ట్రంలో శాంతిభద్రతలు, చట్టం అమలును మరింత బలోపేతం చేసేందుకు ఈ భర్తీ కీలకం.

ఇంజినీరింగ్ శాఖ: 2 వేల పోస్టులు. రాష్ట్రంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, సాంకేతిక ప్రాజెక్టులకు ఇంజినీర్ల నియామకం అవసరమని ప్రభుత్వం భావిస్తోంది.

గ్రూప్-3 మరియు గ్రూప్-4: వెయ్యి పోస్టులు. ఈ రెండు విభాగాలకు సిలబస్, అర్హతలు ఒకే విధంగా ఉండటంతో, ఒకే పరీక్ష ద్వారా ఈ ఉద్యోగాలను భర్తీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ (జీపీవో): 7 వేల జనరల్ పర్పస్ ఆఫీసర్ (జీపీవో) పోస్టులు. వివిధ శాఖల్లో అడ్మినిస్ట్రేటివ్ అవసరాలను తీర్చడానికి ఈ పోస్టులు కీలకం.

గ్రూప్-3, గ్రూప్-4 కోసం ఒకే పరీక్ష

గ్రూప్-3, గ్రూప్-4 పోస్టులకు సంబంధించిన సిలబస్, అర్హతలు సమానంగా ఉండటం వల్ల, ఈ రెండు విభాగాలకు ఒకే పరీక్ష నిర్వహించాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఈ నిర్ణయం అభ్యర్థులకు సౌలభ్యం కల్పించడమే కాకుండా, రిక్రూట్‌మెంట్ ప్రక్రియను వేగవంతం చేస్తుంది. ఈ పరీక్షలో అభ్యర్థులు ఒకే సిలబస్ ఆధారంగా రెండు విభాగాలకు అర్హత సాధించే అవకాశం ఉంటుంది, దీనివల్ల సమయం, వనరులు ఆదా అవుతాయి.

రిక్రూట్‌మెంట్ ప్రక్రియలో పారదర్శకత

తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) ఈ ఉద్యోగాల భర్తీ ప్రక్రియను పర్యవేక్షించనుంది. నోటిఫికేషన్లు జారీ అయిన తర్వాత, అర్హతలు, సిలబస్, పరీక్షల తేదీల వివరాలను టీఎస్‌పీఎస్సీ అధికారిక వెబ్‌సైట్‌లో ప్రకటించనుంది. ఈ ప్రక్రియలో పారదర్శకతను నిర్ధారించడానికి ఆన్‌లైన్ అప్లికేషన్ విధానం, డిజిటల్ హాల్ టికెట్లు, మరియు ఫలితాల ప్రకటనలు ఆన్‌లైన్‌లోనే అందుబాటులో ఉంటాయి.

అదనంగా, ఈ భర్తీ ప్రక్రియలో రిజర్వేషన్ నిబంధనలను కచ్చితంగా పాటించనున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఇతర వర్గాలకు చెందిన అభ్యర్థులకు నిబంధనల ప్రకారం రిజర్వేషన్‌లు కల్పించబడతాయి.

యువతకు ఆశాకిరణం..

ఈ 27 వేల ఉద్యోగాల భర్తీ నిర్ణయం రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యను తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తుందని ప్రభుత్వం భావిస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం యువతకు ఉపాధి అవకాశాలను కల్పించడం ద్వారా రాష్ట్ర ఆర్థిక, సామాజిక అభివృద్ధిని సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ఉద్యోగాల భర్తీ వల్ల రాష్ట్ర పరిపాలనా వ్యవస్థ మరింత బలోపేతమవుతుందని, అదే సమయంలో యువతకు కొత్త అవకాశాలు లభిస్తాయని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# రగులుతున్న తెలంగాణ రాజకీయం

**హైదరాబాద్, మే 22, ( వెలుతురు)**

కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో కేసీఆర్, హరీశ్‌రావు, ఈటల రాజేందర్‌కు నోటీసులు జారీ చేయడం సంచలనంగా మారుతోంది. ఈ నోటీసులతో తెలంగాణలో రాజకీయం మరింత వేడెక్కింది. నోటీసులపై బీఆర్ఎస్ మండిపడుతోంది. బీజేపీ, కాంగ్రెస్ కలిసి కుట్ర చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. దీనిపై కాంగ్రెస్ కూడా ఘాటుగా స్పందిస్తోంది. అసలు వచ్చే ఎన్నికల్లో పొత్తు పెట్టుకునేదే బీఆర్ఎస్, బీజేపీ అంటూ ఘాటు వ్యాఖ్యలు చేస్తోంది. అంతే కాకుండా ప్రభుత్వాన్ని పడగొట్టే కుట్ర కూడా జరుగుతోందని ఆరోపిస్తోంది. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో విచారణ చేస్తున్న పీసీ ఘోష్ కమిటీ మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు ఈటల రాజేంద్ర, హరీశ్‌రావుకు నోటీసులు జారీ చేసింది. ప్రాజెక్టుపై నెలకొన్న అనుమానాలపై సమాధానం చెప్పాలని పేర్కొంది. ఇదే ఇప్పుడు తెలంగాణలో రాజకీయ రచ్చకు కారణమైంది. దీనిపై బీఆర్ఎస్ నేతలు మండిపడుతున్నారు. నోటీసు వచ్చినప్పటి నుంచి బీఆర్ఎస్ నేతలంతా ప్రెస్‌మీట్లు పెట్టి ప్రభుత్వం తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై బురదజల్లేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అభిప్రాయపడ్డారు. బీజేపీ, కాంగ్రెస్ కలిసి చేస్తున్న కుట్రగా అభివర్ణించారు. కాంగ్రెస్ పార్టీకి పాలన చేతకాదని, ఇచ్చిన హామీల నుంచి ప్రజలను డైవర్ట్ చేసేందుకు ఈ కుటిలయత్నం చేస్తున్నారని అన్నారు. దీన్నిపై కచ్చితంగా పోరాటం చేస్తామని పేర్కొన్నారు. తెలంగాణలో రేవంత్ సర్కారు 20 నుంచి 30 వరకు కమీషన్లు లేనిదే ఏ పని చేయడం లేదని కేటీఆర్ అన్నారు. తమ ప్రభుత్వంలో లంచాలు లేనిదే ఏ పని కావడం లేదని మంత్రులు,



ఎమ్మెల్యేలే బహిరంగంగా అంగీకరిస్తున్నారని అన్నారు. ఇవీ, పథకాలపై ప్రజల నుంచి వస్తున్న ఒత్తిడి నుంచి డైవర్ట్ చేయడానికే కాళేశ్వరం కమిషన్ నోటీసులు డ్రామా తెరపైకి తెచ్చారని అన్నారు. ఇదో చిల్లర ప్రయత్నమని అన్నారు. ఎన్ని ప్రయత్నాలు చేసినా ప్రభుత్వాన్ని ప్రజలు నిలదీస్తూనే ఉంటారని అన్నారు. ఈ నోటీసులపై మాజీ మంత్రి ఈటల రాజేంద్ర మాట్లాడుతూ ఇలాంటి వాటికి భయపడే ప్రసక్తి లేదన్నారు. నోటీసులు అందితే కచ్చితంగా కమిషన్‌కు సహకరిస్తామని ఓ ఛానల్‌తో మాట్లాడుతూ అన్నారు. చట్టాలపై తమకు గౌరవం ఉందని చెప్పుకొచ్చారు. ఇలాంటి చిల్లర ప్రయత్నాలతో తనను భయపెట్టలేరని అభిప్రాయపడ్డారు. అప్పట్లో ఆ శాఖ కార్యదర్శిగా ఉన్న వ్యక్తే ఇప్పుడు సీఎస్‌గా ఉన్నారని గుర్తు చేశారు. కాంగ్రెస్ నేతలకు పాలనపై పట్టు లేదని అందుకే చిల్లర ప్రయత్నాలతో కాలయాపన చేస్తున్నారని అన్నారు. కాళేశ్వరం విషయంలో నోటీసులు ఇచ్చినందున ప్రభుత్వం బీజేపీ, బీఆర్ఎస్ కక్ష పెంచుకున్నారని ఆరోపించారు కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి. అందుకే తెలంగాణ ప్రభుత్వాన్ని కూల్చే కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. చట్టానికి లోబడే అందరికీ నోటీసులు ఇచ్చారని ఈ విషయాన్ని మర్చిపోయి ప్రభుత్వంపై కక్షసాధింపులకు దిగబోతున్నారని కామెంట్ చేశారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్, టీడీపీ కూటమిగా పోటీ చేయబోతున్నాయని అన్నారు. ప్రజాప్రభుత్వ రాకుండా గట్టి ప్రయత్నాలు జరుగుతున్నట్టు అనుమానం వ్యక్తం చేశారు. అసలు కేసీఆర్‌తోపాటు మాజీ మంత్రులకు ఘోష్ కమిటీ ఇచ్చిన నివేదికతో ప్రభుత్వానికి సంబంధం లేదన్నారు మల్లు రవి. ఇస్తే సమాధానం చెప్పాలని ఎంతో మంది మాజీ ముఖ్యమంత్రులు జైలుకు వెళ్లారని గుర్తు చేశారు. ఇదేం ఈ దేశంలో కొత్తకాదని వివరించారు. ఇప్పుడు కూడా తప్పు చేయలేదని కమిషన్ ముందుకెళ్లి నిరూపించుకోవాలని సూచించారు. విచారణకు సహకరించి తన నిర్దోషిత్వాన్ని నిరూపించుకోవాలన్నారు. కాళేశ్వరంలో జరిగిన అక్రమాలపై జూన్ ఐదో తేదీ విచారణకు రావాలని మాజీ సీఎం కేసీఆర్‌కు ఘోష్ కమిషన్ నోటీసులు జారీ చేసింది. ఆరో తేదీని హరీశ్‌రావును పిలిచింది. ఏడో తేదీన ఈటలకు టైం ఇచ్చింది. ఈ నోటీసుల సంగతి వెలుగు చూసిన వెంటనే కేసీఆర్, హరీశ్‌రావు సమావేశమై చర్చించారు. ఈ కమిషన్ ఎదట హాజరవుతారా లేదా అనేది ఆసక్తిగా మారింది.

# డీఎడ్ కోర్సుకు మళ్లీ పూర్వ వైభవం

**నిజామాబాద్, మే 22, ( వెలుతురు)**

డీఎడ్ కోర్సుకు మళ్లీ పూర్వ వైభవం వచ్చింది. ఈ కోర్సు పూర్తి చేసిన వారు తక్కువగా ఉండటం, సెకండరీ గ్రేడ్ టీచర్ (ఎస్జీటీ) పోస్టు లు ఎక్కువగా ఉండటంతో ఎక్కువ మంది అభ్యర్థులు అటువైపుగా ఆసక్తి చూపుతున్నారు. స్కూల్ అసిస్టెంట్ ఖాళీలను 70% ఎస్జీటీలకు పదోన్నతులు కల్పించడం ద్వారా భర్తీ చేయ డం, 30% మాత్రమే డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ద్వారా భర్తీ చేయడంతో ప్రతీ డీఎస్సీలోనూ ఎస్జీటీ ఖాళీలు ఎక్కువ గా ఉంటున్నాయి.తాజాగా 2024లో ప్రభుత్వం 11వేలకు పైచిలుకు టీచర్ పోస్టులను భర్తీ చేయగా, అందులో 7 వేలకు పైగా ఎస్జీటీ పోస్టులే ఉండ టం గమనార్హం. ఈ నేపథ్యంలో డీఈడీ కోర్సుకు డిమాండ్ పెరిగింది. డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్, డిప్లొమా ఇన్ ప్రీస్కూల్ ఎడ్యుకేషన్ (డీఎడ్) కోర్సుల్లో అడ్మిషన్లకు నిర్వహించే డీఈఈసెట్ పరీక్ష ఈ నెల 25న జరగనుంది.ఈ అర్హత పరీక్షకు ఈ ఏడాది ఏకంగా 43,616 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవడం గమనార్హం. 2024లో 17,656 దరఖాస్తులు రా గా, 2023లో మరీ తక్కువగా 6,486 దరఖాస్తులే వచ్చా యి. కానీ 2024లో అత్యధిక మంది చిన్న వయసులో టీచర్ ఉద్యోగాలు సాధించడంతో ఈసారి అభ్యర్థుల నుంచి భారీ స్థాయిలో అర్జీలు వచ్చాయి. ఒకప్పుడు డీఈడీ కోర్సుకు ఫుల్ డిమాండ్ ఉండేది.2012 సమయంలోనే మేనేజ్‌మెంట్ సీటు ధర రూ.3 లక్షల నుంచి రూ.4 లక్షల వరకు పలికేది. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైమ రీ తరగతులకు బోధించాలంటే డీఎడ్ చేసి ఉండాల్సిందే. ఆపై తరగతులకు బోధించే స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులకు బీఎడ్ అర్హత ఉండాలి. కానీ, 2018లో ఎస్జీటీ పోస్టులకు డీఎడ్‌తోపాటు, బీఎడ్ అభ్యర్థులూ అర్హులేన ని జాతీయ ఉపాధ్యాయ మండలి ఆదేశాలు జారీ చేసింది.దీనికి తోడు డీఎస్సీ నోటిఫికేషన్లు రాకపోవడంతో డీఈడ్‌కు డిమాండ్ తగ్గింది. అయితే ఎస్జీటీ పోస్టులకు కేవలం డీఎడ్ అభ్యర్థులే అర్హులంటూ 2023లో సుప్రీంకోర్టు తీర్పునివ్వడం, గతేడాది నిర్వహించిన డీఎస్సీలో ఎస్జీటీ పోస్టులే ఎక్కువగా ఉండటం, ఒక్కో పోస్టుకు పోటీ పడుతున్న వారి సంఖ్య సైతం తక్కువగా ఉండటంతో ఈసారి ఈ కోర్సుకు మళ్లీ డిమాండ్ పెరిగింది.కాంగ్రెస్ ప్రభుత్వం 11 వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టులతో వేసిన డీఎస్సీలో దాదాపు ఏడు వేల వరకు ఎస్జీటీ పోస్టులుంటే వాటికి పోటీ పడింది 60 వేల మంది అభ్యర్థులే. మొన్నటి డీఎస్సీలో దాదాపు 30 జిల్లాల్లో వందకు పైగా ఎస్జీటీ ఖాళీలున్నాయి. అదే ఎస్ఏ పోస్టులు మాత్రం సింగిల్ డిజిట్‌లోనే ఉన్నాయి. క్యాటగిరీ వారీగా వచ్చేసరికి ఎస్జీటీ పోస్టులకు ఒక్క పోస్టుకు నలుగురు, ఐదుగురు మా త్రమే పోటీ ఉండేది.కానీ, ఎస్ఏ పోస్టులకు మాత్రం అభ్యర్థుల మధ్య పోటీ ఉంటుంది. కొన్ని జిల్లాల్లో క్యాటగిరీల్లో ఎస్ఏ పోస్టులే లేని పరిస్థితులు నెలకొన్నాయి. ఈక్రమంలోనే త్వరలో డీఎస్సీ నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉండటంతో డీఈఈసెట్ ఎంట్రెన్స్ రాసి డీఎడ్ చేసిఉంటే ఎస్జీటీ ఉద్యోగాన్ని సాధించవచ్చన్న ఆలోచనలో అభ్యర్థులున్నారు. అంతేకాకుండా బీఎడ్ చేసిన ఉన్నవారు కూడా ఈసారి డీఈఈసెట్‌కు దరఖాస్తు చేసుకోవటం గమనార్హం.బీఎడ్ చేసి ఎస్ఏ పోస్టు కొట్టడం కంటే, డీఎడ్ చేసి ఎస్జీటీ కొలువు సాధించడం సులువని అభ్యర్థులు భావిస్తున్నారు. ఈక్రమంలోనే ఈసారి భారీగా దరఖాస్తు లు చేశారు. డీఎడ్‌కు గత కొంతకాలంగా డిమాండ్ పడిపోవడంతో రాష్ట్రంలోని పలు ప్రైవేట్ డీఎడ్ కాలేజీలు మూత బడ్డాయి.ఒకప్పుడు 220 డీఎడ్ కాలేజీలుంటే ప్రస్తుతం వాటి సంఖ్య 80కి తగ్గింది. గతంలో దాదాపు 11,500 వర కు సీట్లు అందుబాటులో ఉండగా, ఇప్పుడు 4 వేలకు పడిపోయింది. డీఎడ్‌కు మళ్లీ పూర్వవైభవం రావటంతో కాలేజీల యాజమాన్యాలు ఆనందం వ్యక్తంచేస్తున్నారు.




https://epaper.velthuru.com

# వెలుతురు

cinema

## రూరల్ బ్యాక్ గ్రౌండ్ నేపథ్యంలో శరవేగంగా రామ్‌చరణ్ పెద్ది షూటింగ్

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా, ఉప్పెన ఫేమ్ దర్శకుడు బుచ్చిబాబు సానా డైరెక్షన్‌లో రూపొందు తున్న భారీ చిత్రం 'పెద్ది' సినిమా షూటింగ్ జోరందుకుంది. ఈ సినిమాలో బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, మైత్రీ మూవీ మేకర్స్ సమర్పణలో వెంకట సతీష్ కిలారు వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. పాన్-ఇండియా స్థాయిలో తెరకెక్కుతున్న ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. 'పెద్ది' సినిమా కోసం హైదరాబాద్ శివారులోని శంకర్ పల్లిలో ఒక భారీ గ్రామీణ సెట్‌ను నిర్మించారు. ఈ సెట్‌లో ప్రస్తుతం కీలక షెడ్యూల్ షూటింగ్ జరుగుతోంది. ఈ షెడ్యూల్‌లో ఒక హై-ఆక్టేన్ యాక్షన్ సీన్‌తో పాటు కొంత టాకీ భాగం చిత్రీకరణ జరగనుందని సమాచారం. ఈ సెట్‌లో గ్రామీణ వాతావరణాన్ని అత్యంత సహజంగా రీక్రియేట్ చేసినట్లు తెలుస్తోంది, ఇది సినిమాకు ఒక ప్రత్యేకమైన ఆకర్షణను జోడిస్తుందని మేకర్స్ నమ్ముతున్నారు. తాజాగా, సినిమా టీం సెట్స్ నుంచి కొన్ని ఆసక్తికరమైన ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఈ చిత్రాల్లో రామ్ చరణ్‌తో పాటు దర్శకుడు బుచ్చిబాబు సానా, బాలీవుడ్ నటుడు దివ్యేందు శర్మ (మున్నాభాయ్ ఫేమ్) కలిసి కనిపించారు. దివ్యేందు శర్మ ఈ సినిమాతో తెలుగు సినిమాలోకి అడుగుపెడుతున్నారు, ఇది ఆయనకు తొలి తెలుగు చిత్రం కావడం గమనార్హం. 'పెద్ది' సినిమాలో రామ్ చరణ్, జాన్వీ కపూర్‌తో పాటు కన్నడ సూపర్‌స్టార్ శివరాజ్‌కుమార్, జగపతి బాబు వంటి ప్రముఖ నటులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి ఆస్కార్ విజేత ఏ.ఆర్. రెహమాన్ సంగీతం అందిస్తున్నారు, ఇది సినిమాకు మరో పెద్ద ఆకర్షణగా నిలుస్తోంది. సినిమాటోగ్రఫీని ఆర్. రత్నవేలు, ఎడిటింగ్‌ను నవీన్ నూలి, ప్రొడక్షన్ డిజైన్‌ను అవినాశ్ కొల్లా నిర్వహిస్తున్నారు. 'పెద్ది' ఒక రస్టిక్ స్పోర్ట్స్ డ్రామాగా తెరకెక్కుతోంది. ఈ సినిమా 1980ల నాటి ఆంధ్రప్రదేశ్ గ్రామీణ నేపథ్యంలో సాగుతూ, క్రీడల ద్వారా సమాజాన్ని ఏకం చేసే ఒక యువకుడి కథను చెబుతుందని తెలుస్తోంది. రామ్ చరణ్ ఈ చిత్రంలో క్రికెటర్‌గా కనిపించనున్నారు, ఆయన రగ్గడ్ లుక్ ఇప్పటికే సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ సినిమా కోసం రామ్ చరణ్ ఆస్ట్రేలియాలో ప్రత్యేక శిక్షణ కూడా తీసుకున్నట్లు సమాచారం.




## పవన్ అభిమానులకు డబుల్ స్వీట్

### జూన్‌లో ఉస్తాద్ భగత్ సింగ్ షూటింగ్

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులకు శుభవార్త! ఆయన నటిస్తున్న భారీ చిత్రం 'ఉస్తాద్ భగత్ సింగ్' షూటింగ్ జూన్ నెల నుంచి జోరందుకోనుంది. గతంలో సూపర్ హిట్ చిత్రం 'గబ్బర్ సింగ్' కాంబోలో దర్శకుడు హరీష్ శంకర్‌తో పవన్ కళ్యాణ్ మరోసారి జతకట్టడంతో ఈ సినిమాపై అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. ఈ చిత్రం పూర్తి స్థాయి మాస్ ఎంటర్‌టైనర్‌గా రూపొందనుందని సమాచారం, ఇది అభిమానుల ఉత్సాహాన్ని మరింత పెంచుతోంది. పవన్ కళ్యాణ్ ప్రస్తుతం రాజకీయ రంగంలో ఒక బలమైన ఇమేజ్‌ను సొంతం చేసుకున్నారు. ఆయన జనసేన పార్టీ అధ్యక్షుడిగా, డిప్యూటీ సీఎంగా ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ నేపథ్యంలో, 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్రం ఆయన రాజకీయ ఇమేజ్‌కు ఎలాంటి భంగం కలిగించకుండా, అభిమానుల అంచనాలను అందుకునేలా రూపొందించే బాధ్యత దర్శకుడు హరీష్ శంకర్‌పై ఉంది. హరీష్ శంకర్, పవన్ కళ్యాణ్‌లతో గతంలో 'గబ్బర్ సింగ్' వంటి బ్లాక్‌బస్టర్ ఇచ్చిన నేపథ్యంలో, ఈ కాంబో మరోసారి మ్యాజిక్ సృష్టిస్తుందని అభిమానులు ఆశిస్తున్నారు. హనుమాన్ జయంతి సందర్భంగా సినిమా టీం ఒక స్పెషల్ పోస్టర్‌ను విడుదల చేసింది. ఈ పోస్టర్‌లో పవన్ కళ్యాణ్ ఒక వ్యక్తితో చేయి కలుపుతూ కనిపిస్తుండగా, ఆయన మెడలో ఆంజనేయ స్వామి లాకెట్ హైలైట్‌గా నిలిచింది. ఈ పోస్టర్ అభిమానుల్లో కొత్త ఉత్తేజాన్ని నింపింది. ఆంజనేయ స్వామి లాకెట్‌తో పవన్ కళ్యాణ్ లుక్, సినిమాలో ఆయన పాత్ర శక్తివంతంగా ఉంటుందని సూచనగా అనిపిస్తోంది. పవన్ కళ్యాణ్ సినిమా అంటేనే అభిమానుల్లో ఒక పండుగ వాతావరణం నెలకొంటుంది. 'ఉస్తాద్ భగత్ సింగ్' పోస్టర్‌తో ఆ ఉత్సాహం ఇప్పటికే మొదలైంది. సోషల్ మీడియాలో ఈ పోస్టర్ వైరల్‌గా మారింది, అభిమానులు తమ ఆనందాన్ని హ్యాష్‌ట్యాగ్‌లతో పంచుకుంటున్నారు. జూన్‌లో షూటింగ్ ప్రారంభం కానుండటంతో, సినిమా గురించి మరిన్ని అప్‌డేట్స్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ సినిమాను మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది.




## నేడు విడుదలవుతున్న విజయ్ సేతుపతి ఏస్

తమిళ స్టార్ విజయ్ సేతుపతి నటించిన తాజా చిత్రం 'ఏస్'. దర్శక, నిర్మాత అరుముగ కుమార్ ఈ మూవీని 7అ÷ూ ఎంట్రటైన్మెంట్స్ బ్యానర్ పై తెరకెక్కించారు. విజయ్‌కి జోడిగా రుక్మిణి వసంత్ నటించనుంది. మే 23న రిలీజ్ చేయబోతున్న ఈ సినిమాను, శ్రీ పద్మిణి సినిమాస్ బ్యానర్ మీద, బి. శివ ప్రసాద్ తెలుగులో విడుదల చేస్తున్నారు. ఈ క్రమంలో తాజాగా హైదరాబాద్‌లో నిర్వహించిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో చిత్రయూనిట్ సందడి చేసింది. ఈ ఈవెంట్‌లో.. భాగంగా విజయ్ సేతుపతి మాట్లాడుతూ .. 'అరుముగ కుమార్ నాకు చాలా ఏళ్ల నుంచి తెలుసు. నాకు సినిమాలో మొదటి ఛాన్స్ ఇచ్చింది కూడా ఆయనే. మళ్లీ ఇప్పుడు ఆయనతో పని చేస్తుండడం ఆనందంగా ఉంది. ఇందులో యాక్షన్, రొమాన్స్ అన్ని అంశాలు ఉంటాయి. ఈ చిత్రంలో పని చేసిన ప్రతి ఒక్కరికీ థాంక్స్. తెలుగు డబ్బింగ్ చాలా బాగుంది. బి. శివ ప్రసాద్ మల్టీ టాలెంటెడ్. ఆయనకు ఆల్ ది బెస్ట్. మే 23న మా సినిమా అందరూ చూసి సక్సెస్ చేయండి' అని అన్నారు. అలాగే శ్రీ పద్మిణి సినిమాస్ అధినేత దర్శక, నిర్మాత బి. శివ ప్రసాద్ మాట్లాడుతూ .. ' 'ఏస్' సినిమా ఆల్రెడీ బ్లాక్ బస్టర్ హిట్ అయినట్లు కనిపిస్తోంది. అందరి మొహాల్లో సంతోషం ఉంది. ఈ కథ, క్యారెక్టర్స్ అన్నీ అద్భుతంగా ఉండబోతున్నాయి. విజయ్ సేతుపతి గారు మళ్లీ అందరినీ ఆకట్టుకోబోతున్నారు. ఆయన చాలా మంచి వ్యక్తి. అన్నీ సెట్ అయితే 'రొమాంటిక్ డాన్' అనే సినిమాను ఆయనతో త్వరలోనే ప్రకటిస్తాను. 'ఏస్' సినిమాగానూ అందరికీ ముందుగా కంగ్రాట్స్' అని తెలిపారు. దివ్యా పి÷-లశై మాట్లాడుతూ ..' 'ఏస్' చిత్రంలో నటించడం నాకు ఎంతో ఆనందంగా ఉంది. నాకు ఈ అవకాశం ఇచ్చిన దర్శకుడికి థాంక్స్. విజయ్ సేతుపతి గారితో నటించడం సంతోషంగా ఉంది. మా సినిమా అందరూ చూడాలి' అని అన్నారు.




## పూరి -విజయ్ సేతుపతి కాంబినేషన్

### వచ్చే నెలలో షూటింగ్ ప్రారంభం

డేరింగ్ అండ్ డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్, మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి కాంబినేషన్‌లో ఓ భారీ ప్రాజెక్ట్ తెరకెక్కనున్న సంగతి తెలిసిందే. పాన్ ఇండియా స్థాయిలో మల్టిపుల్ లాంగ్వేజెస్‌లో రూపొందనున్న ఈ సినిమా పూరి కనెక్ట్ బ్యానర్‌పై పూరి జగన్నాథ్ , చార్మీ కౌర్ నిర్మిస్తున్నారు. ఈ చిత్రం తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం హిందీ భాషల్లో విడుదల కానుంది. కాగా ఈ చిత్రం రెగ్యులర్ షూటింగ్ జూన్ నుంచి ప్రారంభమవుతుంది. ఇందులో యాక్ట్ చేసే ప్రధాన నటీనటుల వివరాలను ప్రకటిస్తూ వస్తున్నాడు పూరి. ఇప్పటికే ఈ మూవీలో టబు కీలక పాత్ర పోషించనుండగా, విజయ్ కుమార్ కూడా నటిస్తున్నాడు. అయితే ఈ మూవీకి 'బెగ్గర్ ' అనే టైటిల్ వైరల్ అవుతున్న విషయం తెలిసిందే. అయితే ..తాజాగా ఓ మూవీ ఈవెంట్‌లో పాల్గొన్న విజయ్ సుతుపతి దీనిపై కొంత క్లారిటీ ఇచ్చారు.. ' పూరి జగన్నాథ్ పనిని నేను గౌరవిస్తాను. ఆయన తెరకెక్కించిన ప్రతి ఒక్క సినిమా చూశా. స్క్రిప్ట వినడానికి రెండు, మూడు రోజులు పడుతుందేమో అనుకున్నా. గంటల వ్యవధిలోనే పూర్తి చేశారు. జూన్ లో షూటింగ్ ప్రారంభం అవుతుంది. ఆడియన్స్ కంటే నేనే ఎక్కువ ఆసక్తిగా ఎదురుచూస్తున్న.. ఇక టైటిల్ అంటారా ఇంకా సినిమాకి టైటిల్ పెట్టలేదు. బెగ్గర్ అని మీరే ఖరారు చేశారా?' అంటూ నవ్వుతూ సమాధానం ఇచ్చారు.



## కేన్స్‌లో అమ్మ జ్ఞాపకాలు పలకరించాయ్ - జాన్వీ

ఫ్రాన్స్ వేదికగా కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ అట్టహాసంగా జరుగుతున్న విషయం తెలిసిందే. మే 13న ప్రారంభమైన ఈ ఈవెంట్ లో ఐశ్వర్య రాయ్, ఊర్వశి రౌతెలా, దిశా మదన్ తదితర భారతీయ ముద్దుగుమ్మలు తళుక్కుమన్నారు. రెడ్ కార్పెట్ పై నడిచి కెమెరాలకు పోజులిచ్చారు. ఈసారి తాజాగా బాలీవుడ్ అందాల తార జాన్వీ కపూర్ కూడా మొదటి సారిగా కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌కు హాజరైంది. ఈ సందదర్భంగా లేత గులాబీ పొడవాటి గౌన్‌ను ధరించిన ఆమె, రెడ్ కార్పెట్‌పై హొయలొలికించింది. తన స్టైలిష్ అండ్ ట్రెడిషనల్ లుక్ తో తన తల్లి శ్రీదేవిని గుర్తుచేసింది. అయితే కేన్స్ లో అడుగు పెట్టడం గురించి తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు తల్లిని గుర్తు చేసుకుని ఎమోషనల్ అయింది.. జాన్వీ మాట్లాడుతూ.. 'హాలీడే ఎంజాయ్ చేయడానికి అమ్మ తరచూ మిమ్మల్ని ఇక్కడికి తీసుకువస్తుండేది. అమ్మకు కేన్స్ అంటే ఎంతో ఇష్టం. నాకు గుర్తున్నంతవరకు వరుసగా నాలుగు సంవత్సరాలపాటు వేసవి సెలవులకు ఇక్కడికే వచ్చాం. ఈరోజు నేను కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ లో తొలిసారి పాల్గొనడం నా కుటుంయిానికి ఎంతో ప్రత్యేకమైన విషయం. నటిగా అమ్మ ఎన్నో అవార్డులు, రివార్డులు సొంతం చేసుకుంది. ఆమెకు సంబంధించిన ప్రతి కార్యక్రమానికి నన్ను తీసుకువెళ్ళింది. ఆమె విజయాలను కుటుంబమంతా సెలబ్రేట్ చేసుకునే వాళ్లం. ఆ రోజులు మాకెప్పటికీ గుర్తుంటాయి. అలాంటిది ఈరోజు మేమంతా మళ్ళీ కేన్స్ లోకి అడుగు పెట్టాం.. నాతోపాటు నాన్న, చెల్లి కూడా వచ్చారు. అమ్మ లేకుండా ఇక్కడికి రావడం నాకెంతో బాధగా ఉంది. ఆమెను నేనెంతో మిస్ అవుతున్నాను' అని జాన్వీ కపూర్ తెలిపింది.



## శివాజీ మహారాజ్ బయోపిక్

బాలీవుడ్ నుంచి ఈ ఏడాది వచ్చిన 'ఛావా' చిత్రం ఎంత ఘనవిజయం సాధించిందో అందరికీ తెలిసిందే. మొదటి షోతోనే బ్లాక్ బస్టర్ హిట్ సొంతం చేసుకుని కనీవినీ ఎరుగని కలెక్షన్లు సాధిస్తూ ట్రేడ్ నిపుణులను సైతం ఆశ్చర్యపరిచింది. బాలీవుడ్ బాక్సాఫీస్ రికార్డులు బద్దలు కొట్టిన 'ఛావా' సినిమా భారతదేశంలోనే కాకుండా విదేశాల్లోనూ కలెక్షన్ల వర్షం కురిపించింది. ఇందులో విక్కీ కౌశల్ మరాఠా యోధుడి పాత్రలో నటించి అభిమానుల మెప్పు పొందగా. శంభాజీ భార్యగా నేషనల్ క్రష్ రష్మిక మందన్నా పాత్రకు ప్రశంసలు దక్కాయి. అయితే ఈ చిత్రం ఛత్రపతి శివాజీ మహారాజ్ వారసుడు శంభాజీ మహారాజ్ జీవిత చరిత్రపై తెరకెక్కిస్తే రికార్డు వసూళ్లు వచ్చాయి. మరి అలాంటిది శివాజీ మహారాజ్ పైనే తెరకెక్కిస్తే? దాని హైప్ ఇంకెలా ఉంటుందో ఒక్కసారి ఆలోచించండి. అవును బాలీవుడ్ నుంచి మరో బయోపిక్ అనౌన్స్ అయ్యింది. 'రాజ శివాజీ' అనే ఈ చిత్రాన్ని ప్రముఖ హీరో రితేష్ దేశ్ ముఖ్ దర్శకత్వం వహిస్తుండడం తో పాటుగా శివాజీ మహారాజ్ పాత్ర కూడా తానే పోషించనున్నాడు. ఇక తనతో పాటుగా సంజయ్ దత్ ఇంకా అభిషేక్ బచ్చన్ తదితరులు కూడా నటిస్తున్నారు. అలాగే అజయ్ ? అతుల్ లు సంగీతం అందిస్తుండగా, వచ్చే ఏడాది మే 1 మహారాష్ట్ర దినోత్సవం సందర్భంగా ఈ మూవీ విడుదలకు ఎ÷-లాన్ చేయనున్నారట.దీనికి సంబంధించిన పోస్టర్ వైరల్ అవుతుంది.



## పాక్ నిఘా కార్యకర్తలతో సంభాషణ

- ఉగ్రవాదులతో లింక్ మాత్రం లేదు
- యూట్యూబర్ జ్యోతి కేసులో పోలీసుల విశ్లేషణ



**న్యూఢిల్లీ, మే22( వెలుతురు):**
యూట్యూబర్ జ్యోతి మల్హోత్రాకు ఉపశమనం లభిస్తోంది. పాకిస్తాన్ నిఘా కార్యకర్తలతో జ్యోతి సంప్రదింపులు జరిపిందని, అయితే, ఉగ్రవాదంతో ఆమెకు ఎటువంటి సంబంధాలు లేవని పోలీసులు తేల్చారు. జ్యోతి మల్హోత్రా పాకిస్తాన్ నిఘా కార్యకర్తలతో తెలిసి సంభాషించినప్పటికీ, ఆమెకు ఉగ్రవాద కార్యకలాపాలు లేదా గ్రూపులతో సంబంధం ఉందని ఎటువంటి ఆధారాలు లేవని పోలీసులు స్పష్టం చేశారు. అంతేకాకుండా, సాయుధ దళాల గురించి లేదా వారి ప్రణాళికల గురించి మల్హోత్రాకు ఎటువంటి అవగాహన లేదని హిసార్ పోలీసు సూపరింటెండెంట్ తెలిపారు. ఆమె కాంటాక్ట్‌లలో కొందరు పాకిస్తానీ నిఘా కార్యకర్తలని తెలిసినప్పటికీ, ఆమె వారితో టచ్‌లో ఉందని ఆయన అన్నారు. 'ఇప్పటివరకు, ఆమె ఏదైనా ఉగ్రవాద కార్యకలాపాలలో పాల్గొన్నట్లు లేదా ఏదైనా ఉగ్రవాద సంస్థతో ఆమె అనుబంధానికి సంబంధించిన ఆధారాలు మాకు దొరకలేదు. ఆమె ఏదైనా ఖఎక్షలను వివాహం చేసుకోవా లనుకుంటున్నట్లు లేదా మతం మార్చుకోవాలనుకుంటున్నట్లు చిత్రీకరించే ఏ పత్రాన్ని మేము కనుగొనలేదు' అని ఎస్పీ చెప్పారు. మల్హోత్రాకి చెందిన మూడు మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్, ఎలక్ట్రానిక్ గాడ్జెట్‌లు, వీటితోపాటు, మే 18న అరెస్టయిన వీసా ఏజెంట్ హర్కిరత్ సింగ్‌కు చెందిన రెండు మొబైల్ ఫోన్‌లను విశ్లేషణ కోసం ల్యాబ్స్‌కు పంపినట్లు ఎస్పీ వెల్లడించారు. 'జ్యోతి మల్హోత్రా ఐదురోజుల రిమాండ్‌లో ఆమెను కొన్ని కేంద్ర సంస్థలు విచారించాయి, కానీ ఆమె కస్టడీని మరే ఇతర ఏజెన్సీకి ఇవ్వలేదు. పబ్లిక్ డొమైన్‌లో వస్తున్నట్టు ఆమె 'డైరీ'లోని పేజీలు మా దగ్గర లేవు. తమ దగ్గర ఎటువంటి డైరీ లేదు,' అని ఎస్పీ స్పష్టం చేశారు. ఇలా ఉండగా, 33 ఏళ్ల ట్రావెల్ బ్లాగర్ అయిన జ్యోతి మల్హోత్రాను మే 16న పాకిస్తాన్ కార్యకర్తలతో సున్నితమైన సమాచారాన్ని పంచుకున్నారనే ఆరోపణలతో అరెస్టు చేశారు. ఆమెపై అధికారిక రహస్యాల చట్టం, 1923లోని సెక్షన్లు 3,5 ఇంకా భారతీయ న్యాయ సంహిత చట్టంలోని సెక్షన్ 152 కింద కేసు నమోదు చేశారు. రిమాండ్ కాలంలో ఆమెను, జాతీయ దర్యాప్తు సంస్థ ఇంటెలిజెన్స్ బ్యూరో అధికారులు ప్రశ్నించారు.

## పుష్కరాలకు వెళుతుండగా ప్రమాదం

- కారు ఆటో ఢీకొని ఇద్దరు మృతి

**కాళేశ్వరం, మే22( వెలుతురు):**
జయశంకర్ భూపాల్‌పల్లి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. సరస్వతి పుష్కరాలకు కాళేశ్వరం వెళ్తుండగా కాటారం టోల్‌గేట్ వద్ద జాతీయ రహదారిపై కారు, ఆటో ఢీకొన్నాయి. గురువారం జరిగిన ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న వారిలో ఇద్దరు మృతి చెందారు. ఈ ఘటనలో మరో ఆరుగురికి గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు. అయితే, గాయపడిన వారిలో వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ప్రమాదంలో మరణించిన వారిని చిట్యాల మండలంలోని నైన్‌పాక వాసులుగా గుర్తించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనున్నట్లు పోలీసులు చెప్పారు.

## చంద్రబాబు ప్రలోభాలకు లొంగిన విజయసాయి

- ఆయన ఇచ్చే ప్రకటనలకు విలువ ఉంటుందా
- లిక్కర్ వ్యవహారంలో చంద్రబాబు నిలువుదోపిడీ
- ఘాటు విమర్శలు చేసిన వైఎస్ జగన్




**అమరావతి,మే22(వెలుతురు):**
మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తాజాగా విజయసాయిరెడ్డిపై, అలాగే రాష్ట్రంలోని లిక్కర్ స్కాంలపై సంచలన వ్యాఖ్యలు చేశారు. తనతోపాటు నిన్నమొన్నటి వరకు ఉన్న విజయసాయిరెడ్డిపై వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఘాటు విమర్శలు చేశారు. సీఎం చంద్రబాబు ప్రలోభాలకు విజయసాయిరెడ్డి లొంగిపోయారని అయన అన్నారు. ఇంకా మూడేళ్లకు పైగా రాజ్యసభ పదవీ కాలం ఉన్నా.. విజయసాయిరెడ్డి కేవలం కూటమికి ప్రయోజనం కలిగించేందుకే రాజీనామా చేశారని జగన్ ఆరోపించారు. అలాంటి వ్యక్తి ఇచ్చే ప్రకటనలకు ఏమి విలువ ఉంటుంది? అంటూ జగన్ విమర్శించారు. ప్రైవేట్ మాఫియా, డిస్టిలరీ ఆర్డర్లు, లిక్కర్ అమ్మకాలపై చంద్రబాబు హయాంలో జరిగిన అక్రమాలను తెలిపారు. జగన్ మాట్లాడుతూ.. ఏ లిక్కర్ కంపెనీ డిస్టలరీ మేలు చేయాలో ప్రైవేట్ షాపుల పేరుతో వీళ్ళ ప్రైవేట్ సైన్యం ఇండెంట్ ప్లేస్ చేస్తారన్నారు. మా హయాంలో ఎప్పుడైనా ఇలా చూసారా? గత ప్రభుత్వంలో ఒక్క రూపాయి కూడా అదనంగా వసూలు చేశామా? అని ప్రశ్నించారు. అలాగే, ఎంపిక చేసిన డిస్టిలరీలకు ఇండెంట్ పెట్టి లంచాలు తీసుకుంటేనే పారదర్శకత కాదని చెప్పారు. తాము మాత్రం క్యూఆర్ కోడ్ స్కాన్ ద్వారా పారదర్శకంగా మద్యం అమ్మినట్లు గుర్తు చేశారు. జగన్ వెల్లడించిన విషయాల్లో, కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (అఅఎ) తాము అమలు చేస్తున్న మద్యం విధానంపై పూర్తి స్థాయిలో సుదీర్ఘ విచారణ జరిపి, ప్రభుత్వ విధానం సహేతుకమని తీర్పు ఇచ్చిందని తెలిపారు. 'జడ్జిమెంట్ కాపీ కూడా మా వద్ద ఉందని పేర్కొన్నారు. ఇది ఇలా ఉండగా.. అలాగే వాసుదేవరెడ్డిని బెదిరించి వాంగ్మూలం తీసుకున్నారు. ఆయన వాంగ్మూలం ఇచ్చాకే సెంట్రల్ సర్వీస్‌కు పంపించారు. మిథున్ రెడ్డికి లిక్కర్ కేసుతో ఏమి సంబంధం? ఆయన తండ్రి ఎక్సైజ్ శాఖ మంత్రి కూడా కాదని జగన్ వివరణ ఇచ్చారు. ధనుంజయ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, గోవిందప్పల అరెస్టులు రాజకీయ కక్షసాధింపు కోణంలో జరిగాయని అన్నారు. అలాగే పీఎస్ఆర్ ఆంజనేయులు, సునీల్, సంజయ్ వంటి ఐపీఎస్ అధికారులను తప్పుడు కేసుల్లో ఇరికిస్తున్నారు. 199 మంది పోలీసులకు పోస్టింగులు ఇవ్వకుండా వేధిస్తున్నారు అంటూ ప్రభుత్వయంత్రాంగం మీద మండిపడ్డారు. చంద్రబాబు హయాంలో లిక్కర్ షాపులకు లాటరీ పేరుతో రిగ్గింగ్ జరిగిందని జగన్ ఆరోపించారు. ఇక ప్రస్తుతం కొత్త బ్రాండ్లు తీసుకువచ్చారు. ఊరు పేరు లేని బ్రాండ్లు.. చీపెస్ట్ చిప్ లిక్కర్ పక్క రాష్ట్రాల్లో కంటే పదిరూపాయలు ఎక్కువ ధరకు అమ్ముతున్నారని.. గ్రామాల్లో ఎంఆర్పీ రేట్లకు మద్యం దొరకడం లేదని జగన్ మండిపడ్డారు. అలాగే, మద్యం వ్యాపారంలో తాము ఏ విధంగా పారదర్శకత పాటించామో వెల్లడించేందుకు సంబంధిత అన్ని డాక్యుమెంట్లు పబ్లిక్ డొమెయిన్‌లో పెడుతున్నాం అని తెలిపారు.

# మాస్టర్ మైండ్ ను ఎలా పట్టుకున్నారంటే

### సిక్కోలు నుంచి జాతీయ స్థాయి వరకు





**శ్రీకాకుళం, మే22( వెలుతురు):**
మావోయిస్టు అగ్రనేత నంబాల కేశవరావు చత్తీస్ గఢ్ లో జరిగిన ఎన్ కౌంటర్ లో మరణించారు. ఈ మేరకు కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ఎక్స్ ఖాతాలో ధృవీకరించారు. దీంతో మావోయిస్టులకు భారీగా ఎదురు దెబ్బ తగిలిన్లయింది. గత కొన్ని నెలలుగా మావోయిస్టుల ఏరివేత కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రారంభించింది. భద్రతాదళాలతో పాటు స్థానిక పోలీసులు సంయుక్తంగా కలిసి నిర్వహించిన అనేక ఎన్ కౌంటర్లలో గత మూడు నెలల్లోనే మూడు వందల మంది వరకూ మావోయిస్టులు హతమయ్యారు. అగ్రనేతలు అందరూ వరసగా మృతి చెందడంతో మావోయిస్టులు పరిస్థితి అగమ్యగోచరంగా తయారయింది. 2026 నాటికి మావోయిస్టులను సమూలంగా ఏరివేస్తామన్న కేంద్ర హెూం మంత్రి అమిత్ షా వ్యాఖ్యలు నిజమవుతున్నాయి. అందులో భాగంగానే ఛత్తీస్ గఢ్ ప్రాంతంలో మకాం వేసిన మావోయిస్టులపై గత కొన్ని నెలలుగా భద్రతాదళాలు విరుచుకుపడుతున్నాయి. మావోయిస్టులకు అన్ని రకాలుగా సాయం చేస్తున్న గిరిజనులను మచ్చిక చేసుకుని వారి ఆనుపానులను పసిగట్టి ఆ ప్రాంతంలోకి వెళ్లి మరీ ఎన్ కౌంటర్ చేసేస్తున్నారు. డ్రోన్లు, హెలికాప్టర్ల ద్వారా కూడా మావోయిస్టులను ఏరివేస్తున్నారు. గత మూడు నెలల్లో మావోయిస్టులు ఇంత పెద్ద సంఖ్యలో చనిపోవడం అంటే పక్కా ప్లాన్ తో ప్రభుత్వం ముందుగానే సమాచారం అందుకుని అదను చూసి మాటు వేసి వారిపై దాడులకు దిగడంతో మావోయిస్టుల ఎటూ తప్పించుకోలేకపోతున్నారు. వేసవి కాలం కావడంతో నీటి సమస్య, వ్యాధుల సమస్యతో పట్టణ ప్రాంతాలకు, సమీపంలోని గిరిజన ప్రాంతాలకు వచ్చే అవకాశముందని భావించిన భద్రతాదళాలు సమస్త సమాచారాన్ని సేకరించి వారిని అంతం చేసేందుకు ప్రణాళిక రూపొందించారు. ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో భద్రతాదళాలు ఈ ఆపరేషన్ కొనసాగిస్తూ మావోయిస్టులను ఏరిపారేస్తున్నారు.మావోయిస్టుల్లో మాస్టర్ మైండ్ గా పేరున్న నంబాల కేశవరావు కూడా ఈ ఎన్ కౌంటర్ లో మరణించడంతో మావోయిస్టులు దాదాపు అంతమయిందన్న అభిప్రాయంలో ప్రభుత్వం ఉంది. నంబాల శంకరరావు స్కెచ్ వేస్తే ఇక తిరుగుండదు. అనేక కేసుల్లో ఆయన సూత్రధారి. పాత్రధారి. నంబాల కేశవరావుపై కోటిన్నర రివార్డు కూడా ఉందంటే ఏ స్థాయి నేత అని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. 2010 సంవత్సరంలో బస్తర్ లో 76 మంది సీఆర్పీఎఫ్ జవాన్ల మృతిలోనూ నంబాల కేశవరావుదే కీలకపాత్ర. మావోయిస్టు అగ్రనేత గణపతి రాజీనామాతో 2018 పార్టీకి సుప్రీం కమాండర్ గా బాధ్యతలు చేపట్టిన నంబాల కేశవరావు పార్టీలో అంచెలంచెలంచెలుగా ఎదిగారు. గెరిల్లా వ్యూహాలు రచించడం, ఐఈడీలు పేల్చడంలో నంబాల కేశవరావు దిట్ట. వరంగల్ ఆర్ఈసీలో ఇంజినీరింగ్ చేసిన నంబాల కేశవరావు ఎంటెక్ చేస్తున్న సమయంలో నక్సలిజానికి ఆకర్షితుయ్యాడు. 1983 నుంచి ఆయన అదృశ్య జీవితం గడుపుతున్నాడు.ఇరవై మంది మావోల మృతి అనేక కేసుల్లో... 1955లో శ్రీకాకుళం జిల్లా జియ్యన్నపేటలో కేశవరావు జన్మించారు. 1970ల నుంచే నక్సలైట్ ఉద్యమంలో చురుగ్గా ఉన్న కేశవరావు 1980లో ఒకసారి అరెస్ట్ అయిన నంబాల కేశవరావు 1987లో బస్తర్ అడవుల్లో కేశవరావు ఎల్టీటీఈ నుంచి శిక్షణ పొందారు. అంబుష్ టాక్టిక్స్, జిలెటిన్ హ్యాండ్లింగ్‌లో కేశవరావుకు శిక్షణ ఇచ్చారు. 1992లో పీపుల్స్ వార్ సెంట్రల్ కమిటీ సభ్యుడిగా ఎన్నికైన కేశవరావు 2018లో మావోయిస్టు ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి ఎన్‌కౌంటర్ కావడం ఇదే తొలిసారి. ప్రస్తుతం మావోయిస్టు పార్టీ జనరల్ సెక్రటరీగా ఉన్నారు. వైసీపీ ఎమ్మెల్యేగా ఉన్న కిడారి సర్వేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే సోమును హతమార్చిన కేసులో కూడా నంబాల కేశవరావు స్కెచ్ వేశాడంటారు. చంద్రబాబు పై అలిపిరి లో దాడి కేసులోనూ ఆయన హస్తం ఉంది. నంబాల కేశవరావు మృతితో మావోయిస్టు ఉద్యమానికి భారీగా ఎదురుదెబ్బ తగిలింది.

**మోడీ ప్రశంస**

ఛత్తీస్ గఢ్ ఎన్ కౌంటర్ పై ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. మావోయిస్టులపై అతిపెద్ద విజయంగా ఆయన అన్నారు. దేశంలో శాంతి భద్రతలను పరిరక్షించడంలో భాగంగా ఆపరేషన్ మావోయిస్టు కార్యక్రమం చేపట్టినట్లు ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. మావోయిజం మూలాలను చెరిపేస్తున్నామన్నప్రధాని మోదీ శాంతి భద్రతల కోసం మావోయిస్టులను అంతంచేస్తామని చెప్పారు. శాంతి భద్రతలను పరిరక్షించడంలో... కాగా ఛత్తీస్ గఢ్ ఎన్ కౌంటర్ లో ఈరోజు ఇరవై ఏడు మంది మావోయిస్టులు మరణించడంపై ఆయన స్పందించారు. భద్రతాదళాల విజయం చూసి గర్వంగా ఉందన్న మోదీ, మావోయిజాన్ని తుదముట్టించేందుకు కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు. అడవుల్లో ఉంటూ అభివృద్ధికి అడ్డంపడుతూ గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధిని అడ్డుకుంటున్నారని మోదీ అన్నారు. మావోయిస్టుల అగ్రనేతలు కూడా మరణించడంతో మావోలకు ఇది ఎదురుదెబ్బగా మోదీ అభిప్రాయపడ్డారు. ఈమేరకు ఎక్స్ లో మోడీ పోస్టు చేశారు.

# వైసీపీ నుంచి మరో ఎంపీ జంప్



**విజయవాడ, మే22( వెలుతురు):**
వైసీపీకి కష్టాలు అన్నీ ఒక్క మారు చుట్టుముడుతున్నాయి. అవి చూస్తే సినిమా కష్టాలు కావు, పొలిటికల్ రీల్ కష్టాలు, తాము అధికారంలోకి వస్తే అందరికీ సినిమా చూపిస్తామని వైసీపీ అధినాయకత్వం అనుకోవచ్చు కానీ చేతిలో నాలుగేళ్ళ పాటు అధికారం ఉన్న టీడీపీ కూటమి ఈ చాన్స్ ఎందుకు వదులుకుంటుంది. తప్పకుండా వైసీపీకి సినిమా చూపించేస్తోంది. ఇదిలా ఉంటే ఈసారి మహానాడు జగన్ సొంత ఇలాకా కడపలో ఏర్పాటు చేస్తున్నారు మరి అక్కడ మహానాడు అంటే ఆ వ్యూహం ఆ లెక్కలూ వేరే లెవెల్ లో ఉండాలి కదా. పైగా వైసీపీ కూసాలు కదిలిపోవాలి కదా. అది ఎలా జరుగుతుంది అంటే పెద్ద ఎత్తున వైసీపీ నుంచి బిగ్ షాట్స్ ని టీడీపీలోకి తీసుకుని వచ్చినపుడే అంటున్నారు ఆ విధంగా భారీ స్కెచ్ గీసి మరీ వైసీపీని దెబ్బ కొట్టే పనిలో టీడీపీ అధినాయకత్వం ఉంది అని అంటున్నారు. దాంతో మహానాడులో ఎవరూ ఊహించని విధంగా పెద్ద నాయకులే సైకిలెక్కుతారు అని అంటున్నారు. ఆ విధంగా చేరే వారిలో రాజ్యసభకు చెందిన ఒక ఎంపీ కూడా ఉంటారని అంటున్నారు. మరి ఆయన ఎవరు అన్నదే ఇక్కడ చర్చగా ఉంది వైసీపీకి 2024లో అధికారం కోల్పోయేనాటికి 11 మంది ఎంపీలు రాజ్యసభలో ఉన్నారు. అందులో నలుగురు ఇప్పటికే పార్టీని వీడిపోయారు. ఇక మిగిలిన వారిలో వైవీ సుబ్బారెడ్డి, గొల్ల బాబూరావు, నిరజన్ రెడ్డి, మేడా రఘునాధరెడ్డి, ఆళ్ళ అయోధ్యా రామిరెడ్డి, పరిమళ్ నత్వనీ, పిల్లి సుభాష్ చంద్రబోస్ ఉన్నారు. ఇందులో పిల్లి సుభాష్ చంద్రబోస్, ఆళ్ళ అయోధ్య రామిరెడ్డి, పరిమళ్ నత్వానీ పదవీ కాలం వచ్చే ఏడాది జూన్ తో ముగుస్తోంది. సో వారు పార్టీ మారినా రాజ్యసభ ఎన్నికలు వచ్చినా ఆరు నెలల మించి కొత్త వారికి పదవి ఉండదు, సో వారి జోలికి ఎవరూ వెళ్ళరు, వారు కూడా ఈ సమయంలో రారు అని అంటున్నారు. అంటే మరో నలుగురు విషయంలోనే చర్చలు మళ్ళుతున్నాయి. ఆ నలుగురిలో వైవీ సుబ్బారెడ్డి జగన్ సొంత బాబాయ్,ఆయన్ని పక్కన పెడితే నిరంజన్ రెడ్డి జగన్ కి అత్యంత సన్నిహితుడు, సొంత లాయర్, ఇక ఆయనను కూడా కాదు అనుకుంటే ఇద్దరు పేర్ల మధ్యనే రాజకీయ చర్చ అంతా సాగుతోంది. ఆ ఇద్దరే గొల్ల బాబూరావు, మేడ మల్లికార్జున రెడ్డి. ఇందులో ఒకరు ఉత్తరాంధ్రా వాసి, విశాఖ జిల్లాకు చెందిన గొల్ల బాబూరావు, రెండవవారు కడప జిల్లాకు చెందిన మేడ రఘునాధరెడ్డి. 2030 ఏప్రిల్ 1 వరకూ ఉంది. అంటే కచ్చితంగా అయిదేళ్ళ పాటు పదవి ఉంది అన్న మాట. సో ఈ ఇద్దరి విషయంలోనే రాజకీయంగా అంతా చర్చిస్తున్నారు. గొల్ల బాబూరావు పేరు ఆ మధ్య వినిపించినా తనకు రాజకీయ జన్మ ఇచ్చిన వైఎస్సార్ కుటుంబాన్ని వీడేది లేదని చెప్పారు. మేడా మల్లికార్జున రెడ్డి కూడా గతంలోనే పార్టీని వీడను అని గట్టిగా చెప్పారు కానీ ఇది రాజకీయం కాబట్టి ఏమైనా జరగవచ్చు. అయితే వైసీపీ నుంచి బయటకు వస్తే తాము రాజీనామా చేసిన ఎంపీ సీటు తిరిగి తమకే ఇవ్వాలని ఒక కండిషన్ మీద మాత్రమే ఎవరు పదవి వదులుకున్నా చెబుతున్నారు అని అంటున్నారు. అంటే తాము పార్టీ మారుతాము కానీ ఎంపీ సీటు మళ్ళీ మాకే ఇవ్వాలని వారు కోరుతున్నారు.మరి ఆ షరతుని అటు టీడీపీ కానీ బీజేపీ కానీ అంగీకరిస్తే ఆయా పార్టీల తరఫున వీరు తిరిగి రాజ్యసభకు వెళ్ళే చాన్స్ ఉంది అంటున్నారు ఇప్పటికి అయితే టీడీపీ అధినాయకత్వం నుంచి ఒక హామీ తీసుకునే సదరు ఎంపీ వైసీపీని వీడడానికి సిద్ధంగా ఉన్నారని అంటున్నారు. సో మహానాడులో వైసీపీకి బిగ్ షాక్ ఇచ్చేలా రాజ్యసభ ఎంపీ ఒకరు సైకిలెక్కుతారని దీనిని సంబంధిచిన లాంచనాలు అన్నీ పూర్తి అయ్యాయని అంటున్నారు. సో ఎవరా ఎంపీ ఏమా కథ అంటే మహనాడు వరకూ ఆగాల్సిందే అంటున్నారు.

# కొణతాల, మండలి మౌనమేలా...

**విజయవాడ, మే22( వెలుతురు):**
జనసేన పార్టీకి ఆంధ్రప్రదేశ్ లో ఇరవై ఒక్క మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. ఇద్దరు ఎంపీలున్నారు. కానీ ఇందులో నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేశ్ మినహాయించిఎవరూ పెద్దగా యాక్టివ్ గా లేరు. కూటమి ప్రభుత్వంపై వస్తున్న విమర్శలకు గాని, విపక్షాలు చేస్తున్న ప్రచారంపై కానీ వీరు ఎవరూ స్పందించడం లేదు. మంగళగిరి లోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయానికి ఎమ్మెల్యేలు, ఎంపీలు వచ్చినప్పటికీ పవన్ కల్యాణ్ తో సమావేశమై వెళ్లిపోతున్నారు. అంతే తప్ప తమ నియోజకవర్గాల్లో జరిగిన అభివృద్ధి పనుల గురించి కూడా వారు వివరించలేని పరిస్థితుల్లో ఉన్నారు. ఏదైనా ఉంటే నాదెండ్లమనోహర్, కందుల దుర్గేశ్ మాత్రమే రెస్పాండ్ అవుతున్నారు.. ఎన్నికల ముందే తెలుస్తుందా? సీనియర్ నేతగా... పద్దెనిమిది మంది ఎమ్మెల్యేలు ఉన్నా లేనట్లే కనిపిస్తున్నారు. జనసేనకు చెందిన ఇరవై ఒక్క మంది ఎమ్మెల్యేలల్లో సీనియర్ నేతలు కూడా ఉన్నారు. మండలి బుద్ధప్రసాద్ అందులో ఒకరు. 2024 ఎన్నికలకు ముందు చివరి క్షణంలో పార్టీలో చేరి జనసేన టిక్కెట్ ను మండలి బుద్ధప్రసాద్ తెచ్చుకోగలిగారు. అవనిగడ్డ జనసేనలో కొంత అప్పట్లో వ్యతిరేకత వ్యక్తమయినా పెద్దమనిషి కావడం, వివాదాలకు దూరంగా ఉండే మండలి బుద్ధ ప్రసాద్ ను అభ్యర్థిగా ఎంపిక చేశారు. కాంగ్రెస్, టీడీపీ ప్రభుత్వ హయాంలో పనిచేయడమే కాకుండా రాజకీయంగా అనుభవమున్న నేతగా ఆయన గుర్తింపు పొందారు. మిగిలిన వారు కొత్తగా ఎంపికయినా మండలి బుద్ధ ప్రసాద్ లాంటి వాళ్లు మౌనంగా ఎందుకుంటున్నారన్నది జనసైనికులను వేధిస్తున్న ప్రశ్న. ఇక మరో సీనియర్ నేత అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ. ఈయన కూడా సీనియర్ నేత. మాజీ మంత్రిగా కాంగ్రెస్ లో పనిచేశారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డికి అత్యంత సన్నిహితుడిగా ఉన్న కొణతాల రామకృష్ణ తర్వాత వైసీపీలో చేరడం తర్వాత జగన్ తో విభేదాలు తలెత్తి బయటకు రావడం జరిగింది. దాదాపు కొన్నేళ్ల పాటు రాజకీయాలకు దూరంగా ఉన్న కొణతాల రామకృష్ణకు అన్ని సబ్జెక్టులపై అవగాహన ఉంది. 2024 ఎన్నికలకు ముందు ఆయన జనసేనలో చేరారు. ఆ టిక్కెట్ ను నాగబాబుకు అనుకున్నా చివరి నిమిషంలో పవన్ కల్యాణ్ కొణతాలకు కేటాయించారు. గెలిచినా కొణతాలకు సీనియర్ కోటాలో మాత్రం మంత్రి పదవి దక్కలేదు. అయితే ఇప్పుడు మండలి బుద్ధప్రసాద్, కొణతాల రామకృష్ణ ఇద్దరూ మౌనంగా ఉండటమే పార్టీలో చర్చనీయాంశమైంది. అసలు వీళ్లిద్దరికీ ఏమైందన్న అభిప్రాయం జనసైనికుల్లో కలుగుతుంది. సీనియర్ నేతలు, అనుభవమున్న లీడర్లు అయినా పవన్ కల్యాణ్ కు అన్ని విషయాల్లో చేదోడు, వాదోడుగా ఉండాల్సిన సమయంలో ఎందుకు దూరం పాటిస్తున్నారన్నది ఎవరికీ అర్థం కాకుండా ఉంది. రాష్ట్ర స్థాయి నేతలు వారి నియోజకవర్గాలకే పరిమితమయ్యారు. వారంతట వారే దూరమయ్యారా? లేక పవన్ కల్యాణ్ దూరం పెట్టారా? అన్న చర్చ కూడా పార్టీలో జరుగుతుంది. సబ్జెక్ట్ లపై కమాండ్ ఉన్న ఇద్దరు నేతలు కామ్ గా ఉండటం పార్టీకి మంచిది కాదని పలువురు జనసేన నాయకులే సూచిస్తున్నారు. మరి ఇందులో నిజానిజాలు ఏంటన్నది వారే చెప్పాల్సి ఉంది.



Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com